


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


## పారదర్శకంగా ఓటర్ల జాబిత సవరణ

- సీఈసీతో సమావేశంలో టీడీపీ నేతల వినతి
- కేంద్ర ఎన్నికల సంఘంతో సమావేశమైన నాయకులు
- పలు సూచనలు చేసిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

6

# కేంద్రం నుంచి మరింత సాయం

- ఏపీకి కేంద్ర సహకారాన్ని ఎప్పటికీ మరువలేం
- కేంద్ర సహకారంతో గాడిలో ఏపీ ఆర్థిక వ్యవస్థ
- బనకచర్ల ఉభయతారక బహుళార్థ ప్రాజెక్టు...
- కరవుపీడిత రాయలసీమకు ఆ ప్రాజెక్టు వరమే
- కేంద్ర హెూంమంత్రికి వివరించిన ఏపీ సీఎం
- అమిత్ షాతో సీఎం చంద్రబాబు సమావేశం
- రాష్ట్ర ప్రాజెక్టులు, నిధులపై ఇరువురు మధ్య చర్చ
- సీఎంను కలిసిన నీతి ఆయోగ్ సభ్యుడు సారస్వత్
- ఢిల్లీ మెట్రో రైల్ ఎండీతోనూ చంద్రబాబు భేటీ

2



## సీమకు జలసిరులు

- హంద్రీనీవా ఫేజ్-1 కాల్వల విస్తరణ పనులు పూర్తి
- 3,850 క్యూసెక్కులకు పెరిగిన కాలువ సామర్థ్యం
- వంద రోజుల్లో లక్ష్యాన్ని పూర్తిచేసిన కూటమి ప్రభుత్వం
- జీడిపల్లి రిజర్వాయర్ వరకూ నీళ్లు తరలింపు
- రోజువారీ టార్గెట్లు పెట్టి పనులు పూర్తి చేయించిన సీఎం
- నెలాఖరుకు కుప్పం, పుంగనూరు బ్రాంచ్ కెనాల్ వరకూ నీళ్లు
- హంద్రీనీవా సుజల స్రవంతి ఫేజ్ 1, 2 ప్రాజెక్టుకు రూ.3,890 కోట్లు
- తీరనున్న రాయలసీమ తాగు, సాగునీటి కష్టాలు
- మల్యాల పంపింగ్ స్టేషన్ వద్ద 17న నీటిని విడుదల చేయనున్న సీఎం

2



చదువుకున్న యువత

## రాజకీయాల్లోకి రావాలి

- చట్టాలు చేసేది... సంస్కరణలు తెచ్చేది రాజకీయ నేతలే...
- నేటి ప్రగతికి బీజం వేసిన ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడు పీవీ
- వాజ్‌పేయితో కలిసి పని చేయడం నా అదృష్టం
- మోదీ నాయకత్వంలో వికసిత్ భారత్ కల సాకారమవుతోంది
- మంచి పాలసీలు చేసే వారినే ప్రజలు ఎన్నుకోవాలి
- మాజీ ప్రధాని పీవీ స్మారక ఉపన్యాస సదస్సులో సీఎం చంద్రబాబు
- ఢిల్లీలో 'ద లైఫ్ అండ్ లెగసీ ఆఫ్ పీవీ నరసింహారావు' పేరిట సదస్సు

3

## చరిత్ర సృష్టించారు

- శుభాంశు శుక్లాకు మంత్రి లోకేష్ అభినందనలు

5

## ఏపీ వైపు చూడండి

- ఏరోస్పేస్ పరిశ్రమలకు మంత్రి లోకేష్ వినతి

5

## పెట్టుబడులు ఆకర్షించే తీరు ఇదీ!

- మంత్రి లోకేష్‌పై కర్ణాటక ఎంపీ తేజశ్వీ సూర్య ప్రశంసలు

5

## శుక్లాకు శుభ స్వాగతం!

*- భారత వ్యోమగామికి అభినందనలు తెలిపిన సీఎం*

అమరావతి (చైతన్యరథం): అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం నుంచి తిరిగి భూమికి చేరుకున్న భారతీయ వ్యోమగామి, ఆక్సియం-4 బృందానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వాగతం పలికారు. ఈమేరకు ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. 'ఆక్సియం-4 మిషన్‌తో మొదటి భారతీయ వ్యోమగామిగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి మీ చారిత్రాత్మక ప్రయాణం మానవ సామర్థ్యం, ఆవిష్కరణ మరియు ప్రపంచ సహకారానికి గర్వకారణం. మీ లక్ష్యం లెక్కలేనన్ని యువ మనస్సులను పెద్ద కలలు కనడానికి, నక్షత్రాలను చేరుకోవడానికి ప్రేరేపించింది. సురక్షితంగా భూమికి చేరుకున్న మీరు, మీ బృందం త్వరగా కోలుకోవాలని.. మీ భవిష్యత్ ప్రయత్నాలన్నింటిలోనూ విజయం సాధించాలని కోరుకుంటున్నా' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.



## సెప్టెంబర్ 1న నైపుణ్యం పోర్టల్ ప్రారంభం

- ఉపాధి కోసం విదేశాలకు వెళ్తున్న వారికి సహాయక మార్గదర్శకాలు
- నైపుణ్య విభాగంపై సమీక్షలో మంత్రి నారా లోకేష్ ఆదేశాలు

5

ఐటీ, ఎలక్ట్రానిక్స్, డేటా సెంటర్లు, జీసీసీల్లో..

## నాలుగేళ్లలో 10లక్షల ఉద్యోగాలు




- వేగవంతంగా కంపెనీల ఏర్పాటుకు చర్యలు
- త్వరలోనే రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్, రీజనల్ స్పోక్స్ సెంటర్లు
- మరింత సులభతరంగా మనమిత్ర సేవలు
- అధికారులతో సమీక్షలో మంత్రి నారా లోకేష్

5

ప్రాథమిక స్థాయిలోనే...

## విద్యార్థి అభ్యసన సామర్థ్యాల పెంపు



- ఉపాధ్యాయుల సహకారంతో పటిష్ఠంగా గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం
- అత్యున్నత ప్రమాణాలతో పారదర్శకంగా ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక
- ప్రతి హైస్కూల్‌కు ఇంటర్నెట్, కంప్యూటర్ ల్యాబ్
- పాఠశాల, ఇంటర్మీడియట్ విద్యపై సమీక్షలో మంత్రి నారా లోకేష్ ఆదేశం

4

చైతన్యరథం

# సీమకు జలసిరులు



- హంద్రీనీవా ఫేజ్-1 కాల్వల విస్తరణ పనులు పూర్తి
- 3,850 క్యూసెక్కులకు పెరిగిన కాలువ సామర్థ్యం
- వంద రోజుల్లో లక్ష్యాన్ని పూర్తిచేసిన కూటమి ప్రభుత్వం
- జీడిపల్లి రిజర్వాయర్ వరకూ నీళ్లు తరలింపు
- రోజువారీ టార్గెట్లు పెట్టి పనులు పూర్తి చేయించిన సీఎం
- నెలాఖరుకు కుప్పం, పుంగనూరు బ్రాంచ్ కెనాల్ వరకూ నీళ్లు
- హంద్రీనీవా సుజల స్రవంతి ఫేజ్ 1, 2 ప్రాజెక్టుకు రూ.3,890 కోట్లు
- తీరనున్న రాయలసీమ తాగు, సాగునీటి కష్టాలు
- మల్యాల పంపింగ్ స్టేషన్ వద్ద 17న నీటిని విడుదల చేయనున్న సీఎం

అమరావతి (చైతన్య రథం): కూటమి ప్రభుత్వం చొరవ, వేగవంతమైన నిర్ణయాలు రాయలసీమకు జలసిరులు తెచ్చాయి. హంద్రీనీవా ఫేజ్-1 కాల్వల విస్తరణ పనులు పూర్తి కావటంతో సీమ జిల్లాలు సస్యశ్యామలం కానున్నాయి.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈనెల 17న నంద్యాలజిల్లా నందికొట్కూరు మండలం మల్యాల పంపింగ్ స్టేషన్ వద్ద విస్తరణ పూర్తైన హంద్రీనీవా కాల్వకు నీటిని విడుదల చేయనున్నారు. ముందు ప్రకటించినట్టుగానే వంద రోజుల్లో ఈకాలువ విస్తరణ పనుల లక్ష్యాన్ని కూటమి ప్రభుత్వం పూర్తి చేసింది. రూ.696 కోట్లతో చేపట్టిన విస్తరణ పనులతో హంద్రీనీవా ఫేజ్-1 కాలువ ప్రవాహ సామర్థ్యం 3850 క్యూసెక్కులకు పెరిగింది. రాయలసీమకు తాగు, సాగునీరివ్వాలన్న సంకల్పంతో రోజువారీ టార్గెట్లు పెట్టి మరీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఫేజ్-1, ఫేజ్-2 కాలువ పనుల్ని పరుగులు పెట్టించారు. ప్రస్తుతం ఫేజ్-1 కాలువ విస్తరణ పనులతో అదనంగా 1600 క్యూసెక్కుల మేర నీటిని తరలించేందుకు అవకాశం కలిగింది. దీంతో జీడిపల్లి రిజర్వాయర్‌ను పూర్తి సామర్థ్యంతో నీటిని నింపేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. తద్వారా కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాల్లో ఆయకట్టుకు సాగునీరు, 33 లక్షల మంది ప్రజలకు దాహార్తిని తీర్చేలా కూటమి ప్రభుత్వం ఈ ప్రాజెక్టును శరవేగంగా పూర్తి చేసింది. మల్యాల నుంచి జీడిపల్లి వరకూ 216 కిలోమీటర్ల మేర హంద్రీనీవా కాలువ విస్తరణ పనులు పూర్తి కావటంతో జీడిపల్లి, కృష్ణగిరి, పత్తికొండ, గాజులదిన్నె సహా స్థానికంగా రాయలసీమ జిల్లాల్లోని చెరువులను కూడా నీటితో నింపనున్నారు. దీంతో సీమ జిల్లాల్లో భూగర్భజలాలు గణనీయంగా పెరిగేందుకు ఆస్కారం కలిగింది.

## 12ఏళ్ల తర్వాత మళ్లీ 40 టీఎంసీ

గతంలో హంద్రీనీవా ఫేజ్-1 కాలువ పూర్తి సామర్థ్యం 2,200 క్యూసెక్కులు మాత్రమే ఉండటంతో ఇప్పటి వరకూ 1-2 సార్లు మాత్రమే వరద సమయంలో 40 టీఎంసీ నీటిని వినియోగించుకున్న పరిస్థితి. ప్రస్తుతం కాలువల సామర్థ్యం 3,850 క్యూసెక్కులకు పెరగటంతో ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం మేరకు 40 టీఎంసీ వరద జలాలను ఈ ఏడాదిలో రాయలసీమ జిల్లాలకు వినియోగించుకునే అవకాశం కలగనుంది. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు శరవేగంగా హంద్రీనీవా కాలువ ఫేజ్-1 విస్తరణ పనుల్ని జలవనరుల శాఖ పూర్తి చేసింది. నెలకు దాదాపు 4.27 టీఎంసీ చొప్పున నాలుగు నెలల వరద కాలంలో అదనంగా 17.10 టీఎంసీ నీటిని తీసుకునేందుకు అవకాశం ఈ విస్తరణ పనుల ద్వారా కలిగింది. దీంతో హెచ్‌ఎన్‌ఎస్ఎస్ ప్రాజెక్టుకు కేటాయించిన 40 టీఎంసీ నీరు కర్నూలు, అనంతపురం, చిత్తూరు, కడప జిల్లాల తాగు, సాగునీటి కష్టాల్ని తీర్చనున్నాయి. హెచ్‌ఎన్‌ఎస్ఎస్ ఫేజ్-1 ద్వారా నంద్యాల జిల్లాలో 2906 ఎకరాలు, కర్నూలు జిల్లాలో 77,094 ఎకరాలు, అనంతపురం జిల్లాలో 1,18,000 ఎకరాల ఆయకట్టుకు నీరు అందనుంది. ఫేజ్-2 ప్రాజెక్టులో భాగంగా అనంతపురం జిల్లాలో మరో 2.27 లక్షల ఎకరాలు, కడప జిల్లాలో 37,500 ఎకరాలు, చిత్తూరు జిల్లాలో 1.4 లక్షల ఎకరాలమేర ఆయకట్టుకు నీరు అందనుంది. మొత్తంగా ఫేజ్-1, ఫేజ్-2 ద్వారా 6 లక్షల పైచిలుకు ఎకరాలకు సాగునీరు, 33 లక్షల మందికి తాగునీరు అందనుంది.

## కూటమి వచ్చాకే మళ్లీ హంద్రీనీవా పనులు

2014-19లో రూ.4,317 కోట్లకు పాలనానుమతులు ఇచ్చిన అప్పటి టీడీపీ ప్రభుత్వం హంద్రీనీవా కాలువల విస్తరణ పనుల్ని 47 శాత మేర పూర్తి చేసింది. 2019 నుంచి 24 వరకూ గత ప్రభుత్వం ఆ పనుల వైపు కన్నెత్తి కూడా చూడలేదు. మళ్లీ కూటమి ప్రభుత్వం వచ్చాక హంద్రీనీవా ఫేజ్-1 ప్రధాన కాలువ పనుల్లో కదలిక వచ్చింది. 2025 ఏప్రిల్‌లో మొదలైన విస్తరణ పనులు కేవలం వంద రోజుల్లో పూర్తి అయ్యాయి. తదుపరి ఫేజ్-2 పనుల్ని కూడా ఈ నెలాఖరుకు పూర్తి చేసి పుంగనూరు, కుప్పంలోని చివరి ఆయకట్టుకూ నీళ్లు ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. దీని కోసం మొత్తం రూ.3,890 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేస్తోంది.



# కేంద్రంనుంచి మరింత సాయం

- ఏపీకి కేంద్ర సహకారాన్ని ఎప్పటికీ మరువలేం
- కేంద్ర సహకారంతో గాడిలో ఏపీ ఆర్థిక వ్యవస్థ
- బనకచర్ల ఉభయతారక బహుళార్థ ప్రాజెక్టు...
- కరవుపీడిత రాయలసీమకు ఆ ప్రాజెక్టు వరమే
- కేంద్ర హోంమంత్రికి వివరించిన ఏపీ సీఎం
- అమిత్ షాతో సీఎం చంద్రబాబు సమావేశం
- రాష్ట్ర ప్రాజెక్టులు, నిధులపై ఇరువురు మధ్య చర్చ
- సీఎంను కలిసిన నీతి ఆయోగ్ సభ్యుడు సారస్వత్
- ఢిల్లీ మెట్రో రైల్ ఎండీతోనూ చంద్రబాబు భేటీ

న్యూఢిల్లీ (చైతన్య రథం):కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యా రు. రాష్ట్ర ప్రాజెక్టులు, నిధులపై ఇరువురు నేతలు చర్చించారు. ముందుగా మాజీ కేంద్ర మంత్రి టీడీపీ సీనియర్ నేత అశోక్ గజపతిరాజును గవర్నర్‌గా నియ మించడంపై హోంమంత్రికి,కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోదీకి సీఎం ధన్యవాదాలు తెలిపారు. అనంతరం రాష్ట్రానికి చెందిన పలు అంశాలపై అమిత్ షాతో ముఖ్యమంత్రి చర్చలు జరిపారు.రాష్ట్రంలో వివిధ ప్రాజెక్టులకు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థిక సాయం అందించే అంశాలపై సీఎం హోంమంత్రికి వివరించా రు. గత ఏడాదిగా క్లిష్టమైన పరిస్థితుల్లో రాష్ట్రానికి అండగా నిలిచినందుకు ధన్యవాదాలు తెలియచేసిన



ముఖ్యమంత్రి.. కేంద్ర సహకారంతో ధ్వంసమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నామని తెలియచేశారు. అయితే ఇప్పటికీ ఆర్థిక వనరులపరంగా తీవ్రమైన కొరతను ఎదుర్కొంటోన్న ఏపీకి కేంద్రంనుంచి మరింతగా సహకారం అందించే అంశాన్ని సీఎం ప్రత్యేకంగా ప్రస్తావించారు. విభజనవల్ల ఏపీ ఎదుర్కొన్న ఆర్థిక నష్టాన్ని పరిగణనలోకి తీసుకుని నిధుల కేటాయింపులు చేసేలా చూడాలని 16వ ఆర్థిక సంఘానికి నివేదించామని అమిత్ షాకు సీఎం చంద్రబాబు వివరించారు. అలాగే రాష్ట్రంలోని కరవు ప్రాంతాలకు నీటిని తరలించేందుకు కీలకమైన పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టు అంశాన్నీ సీఎం ప్రస్తావించారు. పోలవరం నుంచి కర్నూలు జిల్లా బనకచర్ల రెగ్యులేటర్ వరకూ 200 టీఎంసీ వరద జలాలు తరలించేలా ఈ లింక్ ప్రాజెక్టు ప్రతిపాదించినట్లు తెలిపారు. అనుసంధాన ప్రాజెక్టు పూర్తయితే కరవు పీడిత రాయలసీమ ప్రాంతానికి దక్కే ఫలితాలను అమిత్ షాకు సీఎం చంద్రబాబు వివరించారు. గోదావరి నదిలో ఎగువ, దిగువ రాష్ట్రాల నీటి అవసరాలు తీర్చిన తర్వాత కూడా 90నుంచి 120 రోజుల మిగులు జలాలు ఉంటాయని ముఖ్యమంత్రి తెలిపారు. నదీ ప్రవాహ మార్గంలో చివరి రాష్ట్రంగా గోదావరి మిగులు జలాలను పూర్తిగా వినియోగించుకునే హక్కు ఏపీకి ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు హోంమంత్రికి తెలిపారు. అంతకు ముందు ఢిల్లీలోని ముఖ్యమంత్రి నివాసంలో నీతి ఆయోగ్ సభ్యులు వికె సారస్వత్.. సీఎం చంద్రబాబుతో సమావేశమయ్యారు. రాష్ట్రంలో ఎరోస్పేస్, డిఫెన్స్ పరిశ్రమల ఏర్పాటుపై సారస్వత్‌తో ముఖ్యమంత్రి చర్చించారు. రాయలసీమ ప్రాంతంలో డిఫెన్స్ పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రణాళికలు చేస్తోందని, ఈ పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న అనుకూలతలు ఆ రంగంలో పరిశ్రమలు, పెట్టుబడులు సాధించేందుకు అనుసరించాల్సిన అంశాలపై ఇరువురూ చర్చించారు. అనంతరం ఢిల్లీ మెట్రో రైల్ ఎండి వికాస్ కూడా ముఖ్యమంత్రిని కలిశారు. విశాఖ, విజయవాడ నగరాల్లో మెట్రో నిర్మాణానికి సహకారంపై చర్చించారు.



# చదువుకున్న యువత రాజకీయాల్లోకి రావాలి

- చట్టాలు చేసేది... సంస్కరణలు తెచ్చేది రాజకీయ నేతలే...
- నేటి ప్రగతికి బీజం వేసిన ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడు పీవీ
- వాజ్‌పేయితో కలిసి పని చేయడం నా అదృష్టం
- మోదీ నాయకత్వంలో వికసిత్ భారత్ కల సాకారమవుతోంది
- మంచి పాలసీలు చేసే వారినే ప్రజలు ఎన్నుకోవాలి
- మాజీ ప్రధాని పీవీ స్మారక ఉపన్యాస సదస్సులో సీఎం చంద్రబాబు
- ఢిల్లీలో 'ద లైఫ్ అండ్ లెగసీ ఆఫ్ పీవీ నరసింహారావు' పేరిట సదస్సు





ఢిల్లీ (చైతన్య రథం): చదువుకున్న యువత రాజకీయాల్లోకి రావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ఢిల్లీలోని భారత ప్రధానుల మ్యూజియం, లైబ్రరీ ప్రాంగణంలో మాజీ ప్రధాని పీవీ నరసింహారావు స్మారకోపన్యాస సదస్సు జరిగింది. ద లైఫ్ అండ్ లెగసీ ఆఫ్ పీవీ నరసింహారావు పేరిట కేంద్ర సాంస్కృతిక శాఖ సదస్సు నిర్వహించింది. ఇప్పటి వరకు ఐదుగురు మాజీ ప్రధానులకు సంబంధించిన స్మారకోపన్యాస సదస్సులు నిర్వహించిన కేంద్ర సాంస్కృతిక శాఖ... ఆరో సదస్సుగా పీవీ నరసింహారావు స్మారకోపన్యాస సదస్సు నిర్వహించింది. కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. "రాజకీయాల్లోకి యువత రావాల్సిన అవసరం ఉంది. చదువుకున్న యువత రాజకీయాల విషయంలో విముఖత ప్రదర్శిస్తున్నారు. ఇది సరైనది కాదు. నేను యువకులైన మంచి రాజకీయ నేతల గురించి వెతుకుతున్నాను. యువత అంతా ఆల్ ఇండియా సర్వీసెస్.. బిజినెస్.. మంచి ఉద్యోగం.. మంచి కెరీర్ అంటున్నారు. కానీ మంచి ఉద్దేశ్యాలు... మంచి భావాలు కలిగిన యువత రాజకీయాల్లోకి రావాలి. అప్పుడే దేశానికి మంచి లీడర్షిప్ వస్తుంది. పబ్లిక్ పాలసీలు రూపొందించేది రాజకీయ నాయకులే. బ్యూరోక్రాట్లు కాదు. ప్రజలకు మంచి చేసేలా విధానాలు రూపకల్పన చేయాలంటే రాజకీయ నేతల వల్లనే సాధ్యం. ఈ విషయాన్ని యువతరం గుర్తుంచుకోవాలి. టీడీపీ దేశంలోనే యంగెస్ట్ పార్టీ. టీడీపీలో చాలామంది యువకులు, చదువుకున్న వారు ప్రజా ప్రతినిధులుగా ఉన్నారు" అని చంద్రబాబు చెప్పారు.

## పీవీ తెచ్చిన సంస్కరణలు దేశానికి మేలు మలుపు

"పీవీ గొప్ప రాజనీతిజ్ఞుడు, దూరదృష్టిగల నాయకుడు. పీవీ తెలుగు బిడ్డ అని చెప్పుకోవడానికి తెలుగు వాళ్లు చాలా గర్వపడతారు. పీవీ మన దేశ భవిష్యత్తును కీలక మలుపు తిప్పిన నాయకుడు. 17 భాషల్లో ప్రావీణ్యం కలిగిన పండితుడు. ఇప్పుడు హిందీ భాష ఎందుకు అనే చర్చను కొందరు తెరమీదకు తెస్తున్నారు. భారతదేశం ఎదుర్కొంటున్న సామాజిక, రాజకీయ, ఆర్థిక సమస్యలను అర్థం చేసుకున్న పీవీలాంటి నాయకులు చాలా తక్కువ మంది ఉన్నారు. 1991 వరకు భారతదేశం సోషలిస్టు మోడల్‌ను అనుసరించింది. "లైసెన్స్ రాజ్"గా పిలవబడే నియంత్రణలు వ్యాపారాల అభివృద్ధికి అడ్డుపడ్డాయి. విదేశీ పెట్టుబడులు చాలా తక్కువగా ఉండేవి. ఆర్థిక వృద్ధి రేటు సంవత్సరానికి 3-4శాతం మాత్రమే. 1991లో భారత్ తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంది. విదేశీ మారక ద్రవ్య నిల్వలు రికార్డుస్థాయిలో పడిపోయాయి. చమురు దిగుమతులకు ఇబ్బందులు కలిగేవి. దేశపు బంగారాన్ని తాకట్టు పెట్టాల్సిన పరిస్థితి. ఈ సంక్షోభాన్ని అవకాశంగా మలచిన నాయకుడు పీవీ. మెజారిటీ లేకున్నా.. తన రాజకీయ చతురతతో అన్ని పార్టీలను ఒప్పించి పీవీ సంస్కరణలను తెచ్చారు. లైసెన్స్ రాజ్ అరాచకాలకు పీవీ ముగింపు పలికారు. విదేశీ పెట్టుబడులకు బాటలు వేశారు. దిగుమతులపై సుంకాలు తగ్గించి, పన్ను విధానాలను సరళతరం చేసి, బహిరంగ మార్కెట్‌ను తెరిచారు. దీంతో భారతదేశం బలమైన ఆర్థిక వ్యవస్థగా ఎదిగింది. ఆర్థిక సంక్షోభం నుంచి దేశం గట్టెక్కింది. చక్కటి పాలసీలు తెచ్చి అమలు చేస్తే.. మంచి మార్పులు వస్తాయి. పీవీ ఆ పనిని సమర్థవంతంగా నిర్వహించారు. చైనాలో డెంగ్ జియాపింగ్ ఆర్థిక సంస్కరణలు తెచ్చారు. పీవీ భారతదేశంలో ఆర్థిక సంస్కరణలు చేపట్టారు. ఓవిధంగా చెప్పాలంటే పీవీని ఇండియా డెంగ్ జియా పింగ్ అని చెప్పొచ్చు" అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

## అటల్‌తో కలిశాం... అభివృద్ధి చేశాం...

"చాలామంది ప్రధానులతో కలిసి పని చేశాను. సంకీర్ణ ప్రభుత్వాలలో కీలక భాగస్వామిగా ఉన్నాను. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయా మౌలిక వసతుల అభివృద్ధికి, టెలికాం విప్లవానికి బలం ఇచ్చారు. వాజ్‌పేయితో పని చేయడం అదృష్టం. హైవేలు, ఐటి పార్కులు, ఎగుమతుల ప్రోత్సాహానికి చర్యలు తీసుకున్నారు. 1995లో నేను ఏపీలో రెండోతరం ఆర్థిక సంస్కరణలు తెచ్చాను. నేషనల్ హైవేల అభివృద్ధిపై నాటి ప్రధాని వాజ్‌పేయితో చర్చించాను. చాలా దారుణమైన పరిస్థితుల్లో అప్పట్లో రోడ్లు ఉండేవి. దీనికి ఓ విధానాన్ని రూపొందించాం. పైలెట్ ప్రాజెక్టుగా నెల్లూరు-చెన్నై నేషనల్ హైవే ప్రాజెక్టు చేపట్టాం. ఆ తర్వాత స్వర్ణ చతుర్భుజి ప్రాజెక్టు తెచ్చాం. అలాగే టెలీకమ్యూనికేషన్ల రంగంలోనూ విప్లవాత్మక మార్పులకు నాటి ప్రధాని వాజ్‌పేయా నేతృత్వంలో శ్రీకారం చుట్టాం" అని ముఖ్యమంత్రి గుర్తు చేశారు.

## రైట్ టైమ్.. రైట్ లీడర్..

"2014లో దేశానికి ఓ మలుపు వచ్చింది. ప్రధాని నరేంద్ర మోదీ డిజిటల్ ఇండియా, మేకిన్ ఇండియా, స్టార్టప్ ఇండియా ఆత్మనిర్భర్ భారత్‌వంటి కార్యక్రమాలను ప్రారంభించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం ధైర్యంగా, లక్ష్యంతో ముందుకు సాగుతోంది. 2028 నాటికి జర్మనీని దాటి భారతదేశం ఆర్థిక వ్యవస్థలో మూడో స్థానానికి చేరనుంది. ఆర్థిక స్థిరత్వం, జాతియతా భావం పెంపొందడం, అంతర్జాతీయంగా భారతదేశానికి గౌరవం దక్కడం వంటివి మోదీ నాయకత్వంలో సాధ్యమయ్యాయి. ప్రపంచ బ్యాంక్ లెక్కల ప్రకారం గత దశాబ్దంలో 17 కోట్ల మందికిపైగా ప్రజలు తీవ్రమైన పేదరికం నుండి బయటపడ్డారు ఆపరేషన్ సింధూర్ ద్వారా మోదీ టెర్రరిస్టులకు ధీటుగా సమాధానం చెప్పారు. ఇండియా సత్తా చాటారు. పబ్లిక్ పాలసీలు ప్రజల కోసం తేవాలి. నరేంద్ర మోదీ తెస్తున్న సంస్కరణలు ప్రజల కోసం. ప్రజల మధ్య అసమానతలు తగ్గించేలా ఉన్నాయి. రైట్ లీడర్.. రైట్ టైమ్.. రైట్ ప్లేసులో ఉన్నారు. మోదీ సారథ్యంలో వివిధ రంగాల్లో భారతదేశం ప్రపంచంలో అగ్రభాగాన నిలుస్తోంది. సంస్కరణలు తేవడం ద్వారా పీవీ దేశానికి దిశ చూపారు. వాజ్‌పేయా బలమైన పునాదులు వేశారు. మోదీ దేశానికి ఊపు ఇచ్చారు" అని చంద్రబాబు అన్నారు.

## మంచి చేసేవారినే ఎన్నుకోవాలి...

"ప్రజలు... యువత అన్ని కోణాల్లో ఆలోచించాలి. వారి ఆలోచన ఎప్పుడూ దేశాభివృద్ధి దిశగానే ఉండాలి. నేను చాలామంది నేతలను చూశాను. రాజకీయ నేతల్లో దూరదృష్టి కలవారు ఉన్నారు. సమర్థులు ఉన్నారు. విధ్వంసకారులూ ఉన్నారు. ఎవరిని నమ్మాలి. ఎవర్ని ఎన్నుకోవాలి. భారతదేశ అభివృద్ధి కోసం ఎవరికి సహకరించాలనే దానిపై అందరూ ఆలోచన చేయాలి. స్మార్ట్ వర్క్ చేయాలి. టెక్నాలజీ అందుబాటులోకి వచ్చింది. క్వాంటం మిషన్ కేంద్రం ప్రారంభించింది. సిలికాన్ వ్యాలీ అమెరికాకు ఉంది. మనకు క్వాంటం వ్యాలీ ఎందుకు ఉండకూడదనే ఉద్దేశ్యంతో క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేస్తున్నాం. సంపద సృష్టించాలి. దాన్ని పేదలకు పంచాలి. ప్రపంచంలో మన దేశానికి ప్రత్యేకత ఉంది. మన సంస్కృతి మన గొప్పదనాన్ని చాటుతుంది' అని ముఖ్యమంత్రి అన్నారు. కార్యక్రమంలో భారత ప్రధానుల మ్యూజియం, లైబ్రరీ కమిటీ ఛైర్మన్ సహా ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబును సన్మానించేందుకు పీవీ కుమారుడు, మనవడు వేదిక మీదకు రాగా.. తనకు కాదని.. మీకే సన్మానం చేయాలంటూ చంద్రబాబు వారికి శాలువాలు కప్పి సత్కరించారు.








చైతన్యరథం

# ప్రాథమిక స్థాయిలోనే... విద్యార్థి అభ్యసన సామర్థ్యాల పెంపు

- ఉపాధ్యాయుల సహకారంతో పటిష్టంగా గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం
- అత్యున్నత ప్రమాణాలతో పారదర్శకంగా ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక
- ప్రతి హైస్కూల్‌కు ఇంటర్నెట్, కంప్యూటర్ ల్యాబ్
- పాఠశాల, ఇంటర్మీడియట్ విద్యపై సమీక్షలో మంత్రి నారా లోకేష్ ఆదేశం



ఉండవల్లి (చైతన్యరథం): ఉపాధ్యాయుల సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థి అభ్యసన సామర్థ్యాల పెంపునకు గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్ (ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ) కార్యక్రమం చేపట్టాలని అధికారులను విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో పాఠశాల విద్య, సమగ్ర శిక్ష, ఇంటర్మీడియట్ విద్య ఉన్నతాధికారులతో మంగళ వారం మంత్రి సమీక్షించారు. స్కూల్ ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ ద్వారా ఇప్పటి వరకు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలపై అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అసెంబ్లీలో విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ప్రతిపాదించిన విధంగా గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమ వివరాలను తెలియ జేశారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. విద్యార్థి ప్రాథమిక స్థాయిలోనే గ్యారం టీడ్ ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాన్ని చేపట్టాలని ఆదేశించా రు. ఇటీవల విడుదల చేసిన పరాక్ సర్వేలో జిల్లా స్థాయి ర్యాంకులను, రాష్ట్రస్థాయి ర్యాంకులను మెరుగు పర్చేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. క్షేత్రస్థాయిలో ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అకడమిక్ ఫోరమ్‌లను బలోపేతం చేసి, ఉపాధ్యా యులను ప్రేరేపించడం ద్వారా అభ్యసన ఫలితాలు మెరుగుపర్చాలని సూచించారు.

## పారదర్శకంగా ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక

సెప్టెంబర్ 5న ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికను అత్యున్నత ప్రమాణాలతో పారదర్శకంగా చేపట్టాలి. ప్రతి హైస్కూల్‌కి ఇంటర్నెట్ సదుపాయం కల్పించడంతో పాటు కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా మంత్రి ఆదేశించారు. బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్‌ను పునర్ వ్యవస్థీకరించి నిపుణులను భాగస్వామ్యం చేయాలని, త్వరలోనే బోర్డ్ మీటింగ్ నిర్వహించాలని



ఆదేశించారు. అటల్ టింకరింగ్ ల్యాబ్స్ (ఏటీఎల్) ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సమర్థవంతంగా స్టెమ్ (రుజువీ) యాక్టివిటీస్ చేపట్టాలని ఆదేశించారు.

## హైస్కూల్ ప్లస్ వ్యవస్థ బలోపేతానికి చర్యలు

రాష్ట్రంలో హైస్కూల్ ప్లస్‌ల పనితీరుపై సమగ్రంగా చర్చించారు. హైస్కూల్ ప్లస్ వ్యవస్థ బలోపేతానికి చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ప్రవేశాలపై మంత్రి ఆరా తీశారు. అక్షర ఆంధ్ర(అఆ) కార్యక్రమాన్ని సమర్థంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలకు పంపిణీ చేయనున్న స్పోర్ట్స్ కిట్ ను మంత్రి పరిశీలించారు. విద్యార్థుల్లో పోటీతత్వం పెంపొందించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, పాఠశాల విద్య కమిషనర్ విజయరామరాజు, సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసరావు, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ కృతికా శుక్లా, తదితరులు పాల్గొన్నారు












## ఐటీ, ఎలక్ట్రానిక్స్, డేటా సెంటర్లు, జీసీసీల్లో..

# నాలుగేళ్లలో 10లక్షల ఉద్యోగాలు

- వేగవంతంగా కంపెనీల ఏర్పాటుకు చర్యలు
- త్వరలోనే రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్, రీజనల్ స్పోక్స్ సెంటర్లు
- మరింత సులభతరంగా మనమిత్ర సేవలు
- అధికారులతో సమీక్షలో మంత్రి నారా లోకేష్



అమరావతి (చైతన్యరథం): రాబోయే నాలుగేళ్లలో ఐటి, ఎలక్ట్రానిక్స్, డేటా సెంటర్లు, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్స్ (జీసీసీ) ద్వారా 10లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా అధికార యంత్రాంగం పనిచేయాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కోరారు. ఐటి, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీఎస్ శాఖల ఉన్నతాధికారులతో ఉండవల్లి నివాసంలో మంత్రి లోకేష్ మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.... రాష్ట్రంలో ఐటి, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలు, జీసీసీలు, డేటాసెంటర్ల ఏర్పాటుకు ఇప్పటి వరకు 95ప్రముఖ సంస్థలు లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయని, ఆ సంస్థలు త్వరితగతిన తమ యూనిట్లను ఏర్పాటు చేయడానికి అవసరమైన అనుమతులు, ఇతర సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ప్రతిష్టాత్మక సంస్థలైన టీసీఎస్, కాగ్నిజెంట్ సంస్థలకు విశాఖలో ఇప్పటికే భూకేటాయింపులు పూర్తిచేశామని అధికారులు తెలిపగా.. ఆ సంస్థలు సాధ్యమైనంత త్వరగా కార్యకలాపాలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ఇటీవల తమ బెంగళూరు పర్యటనలో జీసీసీల ఏర్పాటుకు ఎఎన్ఎస్ ఆర్, సత్వ సంస్థలు ఎంఓయులు కుదుర్చుకున్నాయని, ఈ రెండింటి ద్వారానే యువతకు 35వేల ఉద్యోగాలు రానున్నాయని మంత్రి చెప్పారు. ఎంఓయులు చేసుకున్న సంస్థలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ యూనిట్లు ఏర్పాటు చేసేలా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు. రాష్ట్రానికి వచ్చే చిన్న సంస్థల కోసం 26 జిల్లా కేంద్రాల్లో కో వర్కింగ్ స్పేస్ సిద్ధం చేయాలని సూచించారు.

### త్వరలోనే రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్

రాష్ట్రంలో నవీన ఆవిష్కరణలు, స్టార్టప్‌ల ప్రోత్సాహానికి తలపెట్టిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ను త్వరలోనే ప్రారంభించనున్నట్లు మంత్రి లోకేష్ తెలిపారు. దీంతోపాటే విశాఖ, రాజమహేంద్రవరం, విజయవాడ, తిరుపతి, అనంతపురంలో ప్రాంతీయ స్పోక్స్ కేంద్రాలను కూడా ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అమరావతి క్వాంటమ్ వ్యాలీకి సంబంధించి టీసీఎస్, ఎల్ అండ్ టి, ఐబీఎంల భాగస్వామ్యంతో కంపెనీ ఏర్పాటైందని, ఇందుకు అవసరమైన మౌలిక సదుపాయాలపై అధికారులు దృష్టిసారించాలని అన్నారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లులో 400 ఎకరాల్లో నిర్మించతలపెట్టిన డ్రోన్ సిటీని ఏడాదిలోగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని, ఇందుకు అవసరమైన ఎకో సిస్టమ్ కల్పించాలని అధికారులను ఆదేశించారు. బుడమేరు వరదల సమయంలో డ్రోన్ల సేవలు ఎంతగానో ఉపకరించాయని, వ్యవసాయం, పోలీసింగ్, వాతావరణం తదితర శాఖల్లో డ్రోన్ల వినియోగంపై నెలకో జిల్లాలో ఈవెంట్లు నిర్వహించి ప్రజలను చైతన్యపర్చాలని సూచించారు.

### మనమిత్ర సేవలు విస్తృతపర్చండి

పౌరసేవల్లో సరికొత్త అధ్యాయాన్ని సృష్టించిన మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ సేవలను మరింత విస్తృత ప్రచాలని అధికారులను మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. మొత్తం 702 సేవలకు 535 సేవలను ఇప్పటికే మనమిత్ర ద్వారా అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. విద్యార్థులు తమకు అవసరమైన సర్టిఫికెట్ల కోసం రెవిన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగే విధానానికి చెక్ పెట్టాలని, కులధృవీకరణ పత్రంతో సహా విద్యాసంబంధిత అన్నిరకాల సర్టిఫికెట్లు బ్లాక్ చైన్‌తో అనుసంధానం చేసి మనమిత్ర ద్వారా సులభతరంగా పత్రాలు అందించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. రాష్ట్రంలోని 45వేల ప్రభుత్వపాఠశాలల్లో ప్రతిస్కూలుకు ఇంటర్నెట్ కనెక్టివిటీ ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, రాజమండ్రి వంటి ఎయిర్ పోర్టుల్లో అంతరాయం లేని ఫోన్ కనెక్టివిటీ ఉండేలా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్, ఐటి అండ్ సి స్పెషల్ సెక్రటరీ సుందర్, ఎపిఐఐసి ఎండి అభిషిక్త్ కిషోర్, ఎకనమిక్ డెవలప్ మెంట్ బోర్డు సిఇఓ సాయికాంత్ వర్మ, ఆర్టీజిఎస్ సిఓ ప్రకార్ జైన్, ఎపిటిఎస్ ఎండి సూర్యతేజ, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ వైపు చూడండి

**- ఏరోస్పేస్ పరిశ్రమలకు మంత్రి లోకేష్ వినతి**

అమరావతి (చైతన్యరథం): ఏరోస్పేస్ పరిశ్రమలు ఏపీ వైపు చూడాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. అత్యుత్తమ ప్రోత్సాహకాలతో రాష్ట్రంలో ఆకర్షణీయమైన ఏరోస్పేస్ పాలసీ ప్రకటించాం. ఏరోస్పేస్ పరిశ్రమల కోసం బెంగళూరుకు దగ్గరలో 8 వేలకు పైగా ఎకరాల భూమి సిద్ధంగా ఉంది. త్వరలో ఏరోస్పేస్ పరిశ్రమ ప్రతినిధులను కలుస్తామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

## పెట్టుబడులు ఆకర్షించే తీరు ఇదీ!

**- మంత్రి లోకేష్‌పై కర్ణాటక ఎంపీ తేజశ్వీ సూర్య ప్రశంసలు**

అమరావతి(చైతన్యరథం):ఏరోస్పేస్ పరిశ్రమలను ఏపీకి ఆహ్వానిస్తూ రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ ఎక్స్‌లో పెట్టిన పోస్ట్‌పై కర్ణాటకకు చెందిన బీజేపీ ఎంపీ తేజశ్వీ సూర్య స్పందించారు. ఈ మేరకు ఆయన కూడా ఎక్స్‌లో పోస్ట్ చేశారు. వ్యాపారాన్ని ఆకర్షించే, పరిశ్రమలను స్వాగతించే, ఉద్యోగాలు సృష్టించే విధానం అంటే ఇలా ఉంటుందని ప్రశంసలు కురిపించారు. ఈ విషయంలో ఏపీ మంత్రి లోకేష్ బాటలో నడిచి కర్ణాటక ప్రభుత్వం తన మార్గాన్ని సరిదిద్దుకోవాలని ఆశిస్తున్నానన్నారు. ఏరోస్పేస్ పార్క్‌ను బెంగళూరులో స్థాపించడానికి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య రాజకీయ సంకల్పం చూపించాలన్నారు.

## సెప్టెంబర్ 1న నైపుణ్యం పోర్టల్ ప్రారంభం

- ఉపాధి కోసం విదేశాలకు వెళ్తున్న వారికి సహాయక మార్గదర్శకాలు
- నైపుణ్య విభాగంపై సమీక్షలో మంత్రి నారా లోకేష్ ఆదేశాలు



ఉండవల్లి (చైతన్యరథం): యువత, పరిశ్రమలను అనుసంధానించేలా కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న నైపుణ్యం పోర్టల్‌ను ఆగస్ట్ నాటికి పూర్తిచేసి సెప్టెంబర్ 1న ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో నైపుణ్యాభివృద్ధి శాఖ అధికారులతో మంత్రి మంగళవారం సమీక్షించారు. డిస్ట్రిక్ట్ ఎంప్లాయింట్ ఆఫీసర్‌ను డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ అండ్ స్కిల్ ఆఫీసర్‌గా మార్చి.. వారి ఆధ్వర్యంలో జాబ్ మేళాలు, నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గంలో 3 నెలలకు ఒకసారి జాబ్ మేళాలు నిర్వహిస్తున్న తీరును మంత్రికి అధికారులు వివరించారు.

నైపుణ్య శిక్షణ ద్వారా విదేశాల్లో మెరుగైన ఉపాధి అవకాశాలను ఓంక్యాప్ ద్వారా కల్పించాలని ఈ సందర్భంగా మంత్రి సూచించారు. అదేవిధంగా ఉపాధి కోసం విదేశాలకు వెళ్తున్న వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వారికి తగిన సహాయక మార్గదర్శకాలను రూపొందించాలని ఆదేశించారు. వారికి ఏమైనా ఇబ్బందులు తలెత్తితే హెల్ప్ లైన్ నెంబర్ 0863-2340678, లేదా వాట్సాప్ నెంబర్ 8500027678ను సంప్రదించాలని సూచించారు. ఇటీవల థాయ్‌ల్యాండ్‌లో ఉద్యోగాల పేరుతో ఏజెన్సీల చేతిలో మోసపోయిన వారిని ఓంక్యాప్, ఎన్ఆర్‌టి ద్వారా స్వదేశానికి రప్పించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో నైపుణ్యాభివృద్ధి, శిక్షణ విభాగం కార్యదర్శి కోన శశిధర్, ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ, సీఈవో జి.గణేష్ కుమార్, కాలేజి ఎడ్యుకేషన్ డైరెక్టర్ నారాయణ భరత్ గుప్తా, ఇంటర్నేషనల్ స్కిల్లింగ్ అండ్ మొబిలిటీ అడ్వైజర్ సీత శర్మ, ఏపీఎస్ఎస్‌డీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.రఘు, తదితరులు పాల్గొన్నారు.

## చరిత్ర సృష్టించారు

**- శుభాంశు శుక్లాకు మంత్రి లోకేష్ అభినందనలు**

అమరావతి (చైతన్యరథం): అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్) నుంచి క్షేమంగా తిరిగొచ్చిన భారత వ్యోమగామి శుభాంశు శుక్లాకు విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ అభినందనలు తెలిపారు.

ఐఎస్ఎస్‌కు శుభాంశుదశుక్లా చారిత్రాత్మక ప్రయాణం భారత అంతరిక్ష పరిశోధనల రంగంలో ఓ మైలురాయిగా నిలవటమే కాకుండా, అంతరిక్ష రంగంలో దిగ్గజ దేశాల సరసన మన ఉనికిని సగర్వంగా చాటిందన్నారు. ఈ క్షణం చరిత్రలో చాలా కాలం పాటు నిలిచిపోతుంది. మనం దీనికన్నా మెరుగైనది సాధిస్తాం. ఆంధ్రప్రదేశ్, చురుకైన అంతరిక్ష విధానంతో.. భారతదేశం అంతరిక్ష సూపర్ పవర్‌గా ఎదిగేందుకు తన వంతు కృషి చేస్తుందన్నారు.

# పారదర్శకంగా ఓటర్ల జాబితా సవరణ

- సీఈసీతో సమావేశంలో టీడీపీ నేతల వినతి
- కేంద్ర ఎన్నికల సంఘంతో సమావేశమైన నాయకులు
- సీఈసీపై పూర్తి నమ్మకం ఉందని స్పష్టీకరణ
- పలు సూచనలు చేసిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు




న్యూఢిల్లీ (చైతన్యరథం): సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్నికల విధానాల్లో సంస్కరణలు, ఓటరు జాబితా సవరణలపై రాజకీయ పార్టీల అభిప్రాయాలను తెలుసుకునేందుకు కేంద్ర ఎన్నికల సంఘం మంగళవారం ఢిల్లీలో నిర్వహించిన అఖిల పక్ష సమావేశానికి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ తరపున రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక శాసనసభ్యులు ప్రల్లా శ్రీనివాస రావు యాదవ్, టీడీపీ ఎంపీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాస రావు మాట్లాడుతూ, ఓటరు జాబితాల్లోని లోపాలను సరిచేయాలన్న ఎన్నికల సంఘం లక్ష్యాన్ని స్వాగతిస్తున్నామని, కేంద్ర ఎన్నికల సంఘంపై తమకు పూర్తి నమ్మకం ఉందని తెలిపారు. ఓటరు గుర్తింపులో ఆధార్‌ను ఏకైక ఆధారంగా పరిగణించకూడదని సూచించారు. 11 రకాల గుర్తింపు పత్రాలను అంగీకరించాలన్న ఎన్నికల సంఘం నిర్ణయాన్ని టీడీపీ స్వాగతించిందన్నారు. డూప్లికేట్ ఓటర్లను తొలగించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సహాయంతో ఆధునిక సాంకేతికతను వినియోగించాలని, ప్రతి ఓటరుకు ప్రత్యేక డోర్ నంబర్ కేటాయించడం ద్వారా డేటా చోరీని నిరోధించి, యూనిక్ ఓటర్ ఐడెంటిటీ సృష్టించవచ్చని ఆయన పేర్కొన్నారు. ఓటరు జాబితా పరిశీలనలో ఎన్నికల సంఘానికి ప్రత్యేక హక్కులు ఉన్నప్పటికీ, పౌరసత్వ నిర్ధారణ వారి అధికార పరిధిలో లేదని, 1995 సుప్రీంకోర్టు లాల్‌బాబు హుస్సేన్ కేసు తీర్పును ఆయన గుర్తు చేశారు. అభ్యంతరాలు లేవనెత్తిన వారే ఆధారాలు సమర్పించాలని, ఆధారాలు చూపలేకపోయినంత మాత్రాన ఓటర్ల హక్కును రద్దు చేయడం సరికాదని స్పష్టం చేశారు. బీహార్‌లో ఈ ప్రక్రియ కారణంగా గందరగోళం నెలకొందని, గ్రామీణ ప్రాంతాల్లో అక్షరాస్యత తక్కువగా ఉండటం, ఆధార్ ఉన్నా ఇతర పత్రాలు లేని వారు ఎక్కువగా ఉండటం వల్ల నిజమైన ఓటర్లు తొలగింపునకు గురయ్యే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. బీహార్‌లో సుమారు 3 కోట్ల మంది ఓటర్లను ఓటరు జాబితా నుంచి తొలగించడం ఆర్టికల్ 326కు విరుద్ధమని, గుర్తింపు పత్రాలు లేని వారు భారతీయులేనని నిర్ధారించే బాధ్యత ప్రభుత్వ సంస్థలదేనని ఆయన అన్నారు. ఓటర్లకు అన్యాయం జరగకుండా న్యాయపరమైన, పారదర్శకమైన విధానాలను అమలు చేయాలని ఎన్నికల సంఘాన్ని కోరారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితాలను అన్ని రాజకీయ పార్టీలకు అందజేయాలని, ఫీల్డ్ లెవెల్ అధికారుల నియామకంలో పారదర్శకతను నిర్వహించాలని సూచించారు. వాలంటీర్ వ్యవస్థలు, మొబైల్ వాహనాలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో పత్రాల సేకరణకు ప్రభుత్వం సహాయం అందించాలని కోరారు. వాట్సాప్ హెల్ప్‌లైన్లు, వార్డు స్థాయి సమస్యా పరిష్కార విధానాలు సమర్థవంతంగా పనిచేయాలని, పార్టీ బూత్ స్థాయి ప్రతినిధులను అన్ని దశల్లో భాగస్వామ్యం చేయాలని సూచించారు. ప్రతి పౌరుని ఓటు హక్కును కాపాడేందుకు సుప్రీంకోర్టు మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బూత్ లెవెల్ అధికారులకు (బీఎల్ఓ) ప్రస్తుతం అందిస్తున్న రూ.250 ప్రోత్సాహకాన్ని పెంచాలని, బూత్ లెవెల్ ఏజెంట్లు (బీఎల్ఏ), బీఎల్ఓలు సమన్వయంతో పనిచేస్తే పని మరింత వేగంగా, సమర్థవంతంగా జరుగుతుందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం తరుపున పల్లాతోపాటు టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎంపీలు దగ్గుమళ్ల ప్రసాదరావు, బైరెడ్డి శబరి, పార్టీ నేతలు ఎమ్మెల్యే కూన రవికుమార్, జ్యోత్స్న పాల్గొన్నారు.

# విద్యార్థుల విద్య, ఆరోగ్యం, భద్రతపై రాజీపడే ప్రసక్తే లేదు

- గురుకులాలు, వసతి గృహాల్లో మిగిలిన సీట్లు భర్తీ చేయాలి
- పరిశుభ్రత పారిశుద్ధ్యాన్ని పెంపొందించాలి
- టెన్త్ విద్యార్థులకు ముందుగానే స్టడీ మెటీరియల్ పంపిణీ
- పీఎం అజయ్ కింద నిర్మిస్తున్న నూతన హాస్టళ్ల నిర్మాణ పనులు వేగవంతం
- అధికారులతో సమీక్షలో మంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి




అమరావతి (చైతన్యరథం): విద్యార్థుల విద్య, ఆరోగ్యం, భద్రత అంశాల్లో కూటమి ప్రభుత్వం రాజీపడే ప్రసక్తే లేదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి స్పష్టం చేశారు. మంగళవారం అమరావతిలోని వెలగపూడి సచివాలయంలో సాంఘిక సంక్షేమ శాఖ అధికారులతో మంత్రి స్వామి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల్లో ప్రవేశాలు, ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్పులు, విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై చర్చించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ బాధితులకు పరిహారం, ప్రధాన మంత్రి ఆదర్శ గ్రామ్ యోజన, షెడ్యూల్డ్ క్యాస్ట్ కాంపోనెంట్, లిడ్‌క్యాప్ పైనా మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి డా. స్వామి మాట్లాడుతూ....గురుకులాలు, వసతి గృహాల్లో మిగిలిన సీట్లు భర్తీ చేయాలన్నారు. 10 వ తరగతి విద్యార్థులకు ముందుగానే స్టడీ మెటీరియల్ పంపిణీ చేయాలి. పీఎం అజయ్ కింద నిర్మిస్తున్న నూతన హాస్టళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి. గురుకులాలు, హాస్టళ్లలో మరమ్మతు పనులు త్వరితగతిన పూర్తి చేయాలి. పరిశుభ్రత, పారిశుద్ధ్యాన్ని పెంపొందించాలి. గ్రామ, వార్డు సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ తప్పని సరిగా ఆ గ్రామంలోని గురుకులం, సంక్షేమ వసతి గృహాన్ని తనిఖీ చేయాలి.

అనారోగ్యంతో మరణించిన విద్యార్థుల కుటుంబానికి సాంత్వన పథకంతో రూ. 3 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నాం. ఐఐటీ నీట్ ఎక్సలెన్సీ సెంటర్లు పదికి పెంచాం. విద్యార్థులకు కావల్సిన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, పేదల అభ్యున్నతే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న లెదర్ పార్కు పనుల తీరును మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సమీక్ష సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి ఎం.ఎం. నాయక్, డా. బి.ఆర్ అంబేద్కర్ గురుకులాల కార్యదర్శి వి. ప్రసన్న వెంకటేష్, సాంఘిక సంక్షేమ శాఖ డైరక్టర్ లావణ్య వేణి, తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్‌కు పెద్దిరెడ్డి బాధితుల బారులు

- 100 ఏళ్లుగా మా స్వాధీనంలో ఉన్న భూమిని కాజేశారు
- పెద్దిరెడ్డి భార్యపేరుతో అక్రమ రిజిస్ట్రేషన్
- అధికార్లకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని బాధితురాలి ఆవేదన
- అర్జీలు స్వీకరించిన మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, టీడీపీ బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చిరాంప్రసాద్



అమరావతి (చైతన్యరథం): వైసీపీ హయాంలో తమ భూమిని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచరులు అక్రమంగా స్వాధీనం చేసుకుని వేరే వారికి విక్రయించేశారని చిత్తూరు జిల్లా పుంగనూరు మండలం రాగనిపల్లి గ్రామానికి చెందిన తుంగా రమాదేవి.. మంగళవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. గత 100 సంవత్సరాలుగా ఆ భూమి తమ కుటుంబం స్వాధీనంలోనే ఉందని, పంటలు పండించుకుంటున్నామని తెలిపారు. తమ స్వాధీనంలో ఉన్న భూమిని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచరుడు శ్రీపాదరాజు అక్రమంగా అధికారులను మేనేజ్ చేసి తన పేరుమీదకు మార్పించుకుని, జే మోహన్ అనే వ్యక్తికి విక్రయించాడని తెలిపారు. పెద్దిరెడ్డి ముఖ్య అనుచరుల్లో ఒకడైన మోహన్ నుండి ఆ భూమిని పెద్దిరెడ్డి భార్య స్వర్ణలత ఆమె పేరుమీదకు మార్చుకుందని తెలిపారు. దీనిపై అధికార్లకు ఫిర్యాదు చేస్తే పెద్దిరెడ్డికి భయపడి ఎవరూ పట్టించుకోవడంలేదని.. దయచేసి తమ సమస్యను పరిష్కరించి తమకు న్యాయం చేయాలని అభ్యర్థించారు.

వివిధ సమస్యలపై వచ్చిన ప్రజల నుండి మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, టీడీపీ బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్ అర్జీలు స్వీకరించి వాటి పరిష్కారానికి కృషి చేశారు.

గుంటూరు రూరల్ మండలానికి చెందిన లావు వీరయ్య గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి అభ్యర్థిస్తూ..తన అల్లుడు సూర్యకుమార్ మైనింగ్ డిపార్ట్‌మెంట్ నుండి రోడ్డు మెటల్ క్వారీని లీజుకు తీసుకొని తన సొంత పట్టా భూమిలో గీతాంజలీ ఎంటర్ ప్రైజెస్ పేరుతో క్రషర్ ఏర్పాటు చేసుకోగా.. గత వైసీపీ ప్రభుత్వంలో బత్తుల శ్రీనివాసరావు అనే వైసీపీ ఎంపీటీసీ అప్పటి మైనింగ్ మినిస్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో తన అల్లుడి క్వారీ లీజును దౌర్జన్యంగా రద్దు చేసి వైసీపీ పార్టీ వాళ్లకు ఇప్పించారని ఫిర్యాదు చేశారు. అన్ని అనుమతులు తీసుకున్న లీజును ఉద్దేశపూర్వకంగా రద్దుచేసిన వారిపై చర్యలు తీసుకొని తన అల్లుడికి క్వారీ లీజును పునరుద్ధరించాలని అభ్యర్థించారు.

చిత్తూరు జిల్లా పుంగనూరు మండలానికి చెందిన తమ్మిరెడ్డిపల్లి కృష్ణమూర్తి అర్జీ ఇస్తూ.. తమకు మత్స్యశాఖ కేటాయించిన చెరువుల్లో ఎమ్.శ్రీరాములు అనే వ్యక్తి అక్రమంగా చేపలు పట్టడమే కాకుండా తమను బెదిరిస్తున్నాడని, అతనిపై చర్యలు తీసుకొని తమ సమస్యను పరిష్కరించాలని విన్నవించుకున్నాడు.

పల్నాడు జిల్లా మాచర్ల మండలం జమ్మలమడక గ్రామానికి చెందిన కురాకుల వెంకటేశ్వర్లు అర్జీ ఇచ్చి.. తమ కుమారుడు ఆఫ్రికా దేశం మాలిలోని కేయెస్ నగరంలో ఉన్న డైమండ్ సిమెంట్ ఫ్యాక్టరీలో గత 11 సంవత్సరాలుగా సర్వీస్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడని తెలిపారు. అయితే ఇటీవల అక్కడ తన కుమారుడిని ఉగ్రవాదులు కిడ్నాప్ చేశారని ఫ్యాక్టరీ వారు ఫోన్ చేసి సమాచారం ఇచ్చారని, దయచేసి తన కుమారుడిని ఉగ్రవాదుల నుండి విడిపించి స్వదేశానికి రప్పించేందుకు సహకరించాలని అభ్యర్థించారు.

నెల్లూరుకు చెందిన దేవరపల్లి సాయి అర్జీ ఇచ్చి..శ్రీధర్ రెడ్డి అనే వ్యక్తి తనకు ముందుగా స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేసి.. మళ్లీ కుట్రపూరితంగా తనకు తెలియకుండా రెండోసారి అదే స్థలాన్ని మరోకరికి విక్రయించారని.. అతనిపై చర్యలు తీసుకొని తన డబ్బులు తనకు ఇప్పించాలని అభ్యర్థించారు.

# నదుల అనుసంధాన ఆలోచనకు ఆద్యుడు కేఎల్ రావు

## ఆయన అడుగుజాడల్లోనే నడుస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు - జయంతి కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు




విజయవాడ (చైతన్యరథం): నదుల అనుసంధాన ప్రక్రియ ద్వారానే ఆధునిక భారతదేశ అభివృద్ధి సాధ్యమని 50 ఏళ్ల క్రితమే చెప్పిన గొప్ప దార్శనికుడు, ప్రఖ్యాత ఇంజనీర్ కేఎల్ రావు అని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు కొనియాడారు. డాక్టర్ కేఎల్ రావు 124వ జయంతి సందర్భంగా విజయవాడ దుర్గా ఘాట్ లోని ఇరిగేషన్ మోడల్ గెస్ట్‌హౌస్ దగ్గర ఉన్న ఆయన విగ్రహానికి మంత్రి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ దేశ ఇరిగేషన్ రంగానికి కేఎల్ రావు చేసిన సేవలు అమూల్యం, అజరామరం అని ప్రశంసించారు. శ్రీశైలం, నాగార్జునసాగర్, హిరాకుడ్ వంటి అనేక బహుళార్థక సాధక ప్రాజెక్టుల రూపకల్పనలో కేఎల్ రావు పోషించిన పాత్ర అత్యంత ప్రధానమైనది, ప్రముఖమైనది అని గుర్తు చేశారు. నీరు ఉంటేనే నివాసాలు సాధ్యమని, నీరుంటేనే పంటలు పండి సిరిసంపదలు సిద్ధిస్తాయని నమ్మిన గొప్ప దేశభక్తుడు కేఎల్ రావు అని మంత్రి పేర్కొన్నారు. ఆనకట్టలు అంటే ఆధునిక దేవాలయాలని, ఆర్థిక అభివృద్ధికి సాధనాలనే నానుడి ఆయన కాలంలోనే వచ్చిందన్నారు. ఆయన ముందుచూపు, స్ఫూర్తినే మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందిపుచ్చుకున్నారని మంత్రి నిమ్మల అన్నారు.

**2027 డిసెంబర్‌కు పోలవరం పూర్తి**

పోలవరం ప్రాజెక్టు 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేసి అటు ఉత్తరాంధ్రకు ఇటు రాయలసీమకు నిరందించాలనే కృత నిశ్చయంతో కూటమి ప్రభుత్వం ఉందని చెప్పారు. 2014-19 మధ్య తెదేపా హయాంలో పోలవరం ప్రాజెక్టు 72 శాతం పూర్తి చేస్తే 2019లో వచ్చిన వైకాపా ప్రభుత్వం రెండు శాతం పనులు కూడా చేయకుండా గాలికి వదిలేసిందని నిమ్మల విమర్శించారు. అలాగే ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నదుల అనుసంధానంలో భాగంగా పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా 1300 కోట్ల రూపాయలు వెచ్చించి గోదారమ్మను కృష్ణమ్మతో కలిపిన ఘనత చంద్రబాబు నాయుడుదేనని నిమ్మల అభివర్ణించారు. నదుల అనుసంధాన ప్రక్రియకు బీజం వేసింది ఆనాడు కేఎల్ రావు అయితే దానిని ఆచరించి అమలు చేసి చూపిన ఘనత చంద్రబాబు నాయుడిదే అనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. రూ.1300 కోట్ల ఖర్చుతో రూ.50 వేల కోట్ల సంపదను ఆనాటి మన టీడీపీ ప్రభుత్వం అందించిందని నిమ్మల స్పష్టం చేశారు. గోదావరి నది ద్వారా ఏటా సముద్రంలో పోతున్న 3000 టీఎంసీల నీటిని ఒడిసి పట్టి అందులో 200 టీఎంసీల నీటిని రాయలసీమకు పంపడం ద్వారా ఆ ప్రాంతం కూడా సస్యశ్యామలం అవుతుందని, రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు నీటిని ఇవ్వగలుగుతామని రామానాయుడు స్పష్టం చేశారు. ఇరిగేషన్ రంగం అంటే అన్నదాతలకు సేవ చేసే రంగమని, అలాంటి రంగంలో మనమందరం పనిచేయటం ఎంతో గర్వకారణమని మంత్రి చెప్పారు. రాయలసీమ, కోస్తా, ఉత్తరాంధ్ర ప్రాంతాల్లో నీటి వనరులకు, ప్రాజెక్టులకు, ఎత్తిపోతల పథకాలకు నాటి తెలుగుదేశం ప్రభుత్వం ఏమేం చేసింది, ఎంతెంత వ్యయం చేసింది, వాటి వల్ల చూరిన ప్రయోజనం ఏమిటి, తదితర అంశాలను మంత్రి గణాంకాలతో సహా వివరించారు. అలాగే 2019-14 మధ్యకాలంలో విధ్వంసకర జగన్ ప్రభుత్వం ఏ విధంగా నాశనం చేసింది, ప్రజలు ఎంత నష్టపోయారు అనే అంశాలను కూడా మంత్రి సుస్పష్టంగా వివరించారు. కృష్ణా, గోదావరి అనుసంధానం ద్వారా 13 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరించవచ్చని చెప్పారు. పులిచింతలలో నీటి నిల్వలు గురించి కూటమి ప్రభుత్వం వచ్చాక ఏం చర్యలు తీసుకుంది, ఈరోజుకి కూడా 20 టీఎంసీల నీటిని నిల్వ ఉందంటే.. సమర్థ నీటి నిర్వహణ అంటే ఎలా ఉంటుందో నిమ్మల వివరించారు. సమర్థ నాయకుడు చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో ప్రధాని మోదీ ఆశీస్సులతో నీటిపారుదల ప్రాజెక్టులు అన్నిటినీ అనతి కాలంలోనే పూర్తి చేసుకోగలుగుతామని నిమ్మల చెప్పారు. ఇలాంటి తరుణంలో ఇరిగేషన్ శాఖ అధికారులు, ఇంజనీర్లు అందరూ చిత్తశుద్ధితో శక్తి వంచన లేని కృషి చేస్తేనే మన ప్రభుత్వ ఆశయం నెరవేరుతుంది.. తద్వారా దివంగత దార్శనికుడు కేఎల్ రావుకు మనం సమర్పించే నిజమైన నివాళి అవుతుందని మంత్రి రామానాయుడు పేర్కొన్నారు.

అనంతరం జరిగిన కార్యక్రమంలో పలువురు సీనియర్ ఇంజనీర్లను మంత్రి నిమ్మల రామానాయుడు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు, కృష్ణా తూర్పు డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవబోయిన వెంకటేశ్వర రావు, ఈఎన్సీ అడ్మిన్ శ్యాం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ మహిళను అడ్డం పెట్టుకుని నీచ రాజకీయాలు

- **పేర్ని నానిపై మండలి చీఫ్‌విప్ పంచుమర్తి అనురాధ మండిపాటు**
- **కులాల మధ్య చిచ్చుకు వైసీపీ నేతల కుట్ర**
- **శాంతిభద్రతలు దెబ్బతీయాలనే పన్నాగం విఫలం**
- **బీసీల గురించి మాట్లాడే అర్హత లేదు**

అమరావతి (చైతన్యరథం): బీసీ మహిళను అడ్డం పెట్టుకుని నీచ రాజకీయంతో కులాల మధ్య చిచ్చు పెట్టి రాష్ట్రంలో శాంతిభద్రతలు దెబ్బతీయాలనే వైసీపీ నేత పేర్ని నాని ప్రయత్నం విఫలమైందని శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ స్పష్టం చేశారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేఖరుల సమావేశంలో పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ...రోజురోజుకు ఉనికి కోల్పోతున్న వైసీపీని గంజాయి నీళ్లు పోసి బతికించుకునేందుకు పేర్ని నాని కుట్రలు చేస్తున్నాడని దుయ్యబట్టారు. 164 సీట్లతో కూటమి ప్రభుత్వం బంపర్ మెజార్టీతో గెలిచి చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యారు. విజన్ 2047లో భాగంగా అమరావతి సంపద సృష్టించే రాజధానిగా పరుగులు తీస్తోంది. రాష్ట్రానికి జీవనాడి పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. 20 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా నారా లోకేష్ ఇండస్ట్రియల్ రంగంలో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు.

రాష్ట్రానికి 10 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయి. సంక్షేమ కార్యక్రమాలు బ్రహ్మాండంగా అమలవుతున్నాయి. రాష్ట్రంలోని పేద ప్రజలకు, బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయి. గంజాయిని రూపు మాపారు. లా అండ్ ఆర్డర్ బ్రహ్మాండంగా అమలవుతోంది. ఎక్కడా కూడా ఇబ్బంది లేదు. ఇలాంటి పరిస్థితిలో వైసీపీ ఎక్కడ భూస్థాపితం అయిపోతుందో అనే భయంతో, కనుమరుగయ్యే పార్టీకి మళ్ళీ ఏదో విధంగా ఊపిరి పోయాలనే దురుద్దేశంతో పేర్ని నాని పన్నిన పన్నాగంలో భాగంగా కృష్ణా జిల్లాని ఎంచుకున్నాడు. పామర్రు, పెడన, గుడివాడ అన్ని చోట్ల రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతున్నాడు. చేయాలనుకున్నది చీకట్లో చేసేసి, తెల్లారి ఏమీ తెలియనట్లుగా వెళ్లి పరామర్శించాలంటాడు. ఇష్టం వచ్చినట్టుగా వైసీపీ కార్యకర్తల్ని రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతున్నాడు. అవినీతిలో దిట్టయిన పేర్నినాని వందల ఎకరాలు కబ్జా చేశాడు. హైవేలు సైతం వదిలి పెట్టకుండా ఎకరాలు ఎకరాలు మింగేశాడు. విజయనగరంలో కూడా వేల ఎకరాలు కబ్జా చేశాడు. చేపల చెరువులు, పార్కులను కూడా వదిలిపెట్టకుండా తన ఖాతాలో వేసుకున్నాడు. చివరికి రేషన్ బియ్యంలో కూడా కుంభకోణం చేశాడు.

అవినీతిలో ఇతనితో పాటు ఇతని భార్యని కూడా ఇరికించిన పేర్ని నాని.. మహిళల ఆత్మగౌరవం గురించి మాట్లాడుతున్నాడు. బీసీ మహిళని రాజకీయంలోకి లాక్కొచ్చి రచ్చరచ్చ చేశాడు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించి చేసి లబ్ది పొందాలని చూశాడు. రాష్ట్రంలో జరిగే అభివృద్ధి, సంక్షేమాన్ని మరుగుపరచటానికి ఊళ్ళు పట్టుకు తిరుగుతూ ఏదో విధంగా విధ్వంసం సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారు. ప్రజల్ని రెచ్చగొట్టి భయభ్రాంతులు చేసే ప్రయత్నం చేశారు. ఇందులో భాగమైన ఒక వీడియో కూడా బయటపడింది. గౌడ కులానికి సంబంధించిన మహిళని.. మంత్రి లోకేష్ అల్లరి చేయమన్నారంటూ రాష్ట్రం మొత్తం మనం ప్రచారం చేయాలి అని చెబుతూ ఆ వీడియోలో పేర్ని నాని అడ్డంగా దొరికిపోయాడని పంచుమర్తి విమర్శించారు.

**బీసీల గురించి మాట్లాడే అర్హత లేదు**

బీసీల గురించి మాట్లాడే హక్కు వైసీపీకి లేదు. ఆనాడు జగన్ ప్రభుత్వ హయాంలో అమర్నాథ్ గౌడ్ అనే బీసీ బాలుడిని ఏ రకంగా పెట్రోల్ పోసి తగలబెట్టారన్న విషయం బీసీలకు, ముఖ్యంగా గౌడ కులస్తులకు తెలుసు. తన అక్కని ఏడిపించొద్దు అని చెప్పిన అమర్నాథ్ గౌడ్ తెల్లవారు జామున ట్యూషన్‌కి



వెళ్తుంటే నోట్లో గుడ్డలు కుక్కి ఆ పిల్లోడి మీద పెట్రోల్ పోసి కాల్చేసి వైసీపీ వారు చంపేశారు. ఆ కుటుంబానికి కూటమి ప్రభుత్వం ఉద్యోగం ఇచ్చి ఆదుకుంది. గౌడ కులస్తురాలైన గౌతు లచ్చన్న మనమరాలు గౌతు శిరీషపై అక్రమ కేసులు బనాయించి వేధించటమే కాకుండా అక్రమ సంబంధాలు కూడా అంటగట్టి వైసీపీ నేతలు నైతికంగా ఎంతగా అవమానించారో రాష్ట్ర ప్రజలకి, గౌడ కులస్తులందరికీ తెలుసు. వైసీపీ హయాంలో 300 మందికి పైగా ఇతర బీసీ కులస్తుల్ని హత్య చేశారు. బీసీలెవరైనా ఎదురిస్తే నాలుక తెగ్గోస్తామని బహిరంగంగా మాట్లాడారు. స్థానిక సంస్థల్లో బీసీలు నాయకులుగా ఎదగకూడదనేది వైసీపీ నేతల దుష్ట ఆలోచన. స్థానిక సంస్థల్లో బీసీలకు గతంలో చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన 34% రిజర్వేషన్లని ఈ దురుద్దేశంతోనే వైసీపీ ప్రభుత్వం తగ్గించేసింది. తద్వారా 16,800 మంది బీసీ నాయకులను పదవులకు దూరం చేసింది. బీసీలను ఎదగకుండా చేసిన వైసీపీ నేతలకు నేడు బీసీల గురించి మాట్లాడే అర్హత ఎక్కడ ఉంది? ఏ రాజారెడ్డి రాజ్యాంగంలో ఉందో చెప్పాలి. బీసీల పార్టీ అంటేనే తెలుగుదేశం పార్టీ. తెలుగుదేశం పార్టీ పేటెంట్ రైట్ బీసీలకే దక్కింది. నేడు బీసీ మహిళల గురించి మాట్లాడి ఇష్టం వచ్చినట్లు రాజకీయం చేద్దామనుకుంటే ఊరుకునేది లేదని పంచుమర్తి స్పష్టం చేశారు.

**చిల్లర రాజకీయాలు మానుకోవాలి**

మహిళల ఆత్మాభిమానం గురించి మాట్లాడే అర్హత పేర్ని నానికి లేదు. పేర్ని నాని తన ఇంట్లో మహిళల ఆత్మాభిమానాన్ని కాపాడలేకపోతే తెలుగుదేశం పార్టీ, చంద్రబాబు నాయుడు కాపాడారు. కొడాలి నానికి రాజకీయ భిక్ష పెట్టింది తెలుగుదేశం పార్టీ, నారా చంద్రబాబు నాయుడే. నేడు అనవసరంగా నోరు పారేసుకుంటున్నారు. కొడాలి నాని మంత్రిగా పనిచేసిన కాలంలో గుడివాడని క్యాసినో, పేకాటలకు అడ్డాగా మార్చేశాడు. గుడివాడకు చెడ్డపేరు తెచ్చారు. అందుకే చిత్తుగా ఓడిపోయి తను చేసిన అరాచకాలకి ఎక్కడ అరెస్ట్ అవుతానో అనే భయంతో గుండె జబ్బు అని చెప్పుకుంటూ ఊళ్ళు పట్టుకొని తిరుగుతున్నాడు. అతను లేని లోటును భర్తీ చేసేందుకు పేర్ని నాని బయలుదేరాడు.

30 రోజుల్లో కొడాలి నాని తిరిగి వస్తాడు అంటూ పిచ్చిమాటలు మాట్లాడుతున్నాడు. నేడు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో గుడివాడ బ్రహ్మాండంగా అభివృద్ధి చెందుతోంది. గుడివాడ మెయిన్ రోడ్డ దగ్గర నుంచి పార్కుల వరకు చక్కగా తీర్చిదిద్దుతున్నారు. సురక్షిత మంచి తాగునీటి సదుపాయం కల్పిస్తున్నారు. బస్ స్టాండ్ సైతం అభివృద్ధి చెందింది. అవసరమైన చోట సొంత నిధులతో వెనిగండ్ల రాము అక్కడ అభివృద్ధి చేస్తున్నారు.

ఇవన్నీ ప్రజల దృష్టికి వెళ్లకూడదనే దురుద్దేశంతో గుడివాడని మరో కడప చేసేందుకు విఫల యత్నం చేశారు. కడపకు కూడా నీళ్ళ ఇచ్చింది చంద్రబాబు నాయుడే అనే విషయం వైసీపీ నేతలు తెలుసుకోవాలి. జగన్ సొంత నియోజకవర్గం పులివెందులలో చీనీ తోటలకు కూడా చంద్రబాబు నీరందించారు. ఇవన్నీ మరిచి పేర్ని నాని ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడు. పేదల నోటిదగ్గర బియ్యాన్ని సైతం దోచుకున్న నీచుడు పేర్ని నాని. ఇకనైనా చిల్లర రాజకీయాలు మానుకోవాలని పంచుమర్తి అనురాధ హెచ్చరించారు.

చైతన్యరథం

# మా సహనాన్ని చేతకానితనం అనుకోవద్దు

మచిలీపట్నం (చైతన్యరథం): అచ్చోసిన ఆంబోతుల్లా వైసీపీ నేతలు బరితెగించి మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదని, పేర్ని నాని ముందు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు. మచిలీపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. పేర్ని నాని వ్యాఖ్యలపై మంత్రి రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వారసత్వంగా వచ్చిన వ్యాపారాలను అవినీతి సంపాదన అని చెప్పడానికి వైసీపీ నేత పేర్ని నానికి సిగ్గుండాలన్నారు. తల్లిని, తండ్రిని రోడ్డున పడేశాడు. కొడుకుతో గంజాయి వ్యాపారం చేయించి నియోజకవర్గంలో యువత జీవితాలను బుగ్గి చేసిన నీచుడు పేర్ని నాని అన్నారు. కొడుకుని అందలం ఎక్కించాలని అక్రమ సంపాదనను కుమ్మరించినా.. ప్రజలు ఈడ్చి తన్నారు. అయినా సిగ్గులేకుండా పోయిందన్నారు.

### కుటుంబాల మధ్య చిచ్చుకు యత్నం

మా తాత ముత్తాతల నుండి ఉన్న ఆస్తుల్ని చూపించి..తాను అవినీతి సొమ్ము కూడబెట్టుకున్నానని చెప్పడంపై మండిపడ్డారు. ఐదారు దశాబ్దాల క్రితమే వందలాది మందికి మా నాన్న ఉపాధి కల్పించారు. ఎంతో మందికి ఉపాధి కల్పించిన చరిత్ర మా కుటుంబానిది. ఇసుకలో దోపిడీ చేశానని చెబుతున్న పేర్ని నాని.. రామాలయంలో ప్రమాణం చేయడానికి సిద్ధమా? మా నాన్న రాసిన వీలునామా ప్రకారం ఆస్తులు పంచుకున్నాం. దానిపై కూడా రాద్ధాంతం సృష్టించి కుటుంబాల మధ్య గొడవలు సృష్టించేందుకు ప్రయత్నించడం సిగ్గుచేటు. లంకిశెట్టి భూములకు 2016లో రిజిస్ట్రేషన్ చేయించి రూపాయికి మూడు రూపాయలు కట్టించింది మీరు కాదా? ఇళ్లు కట్టుకోవాలనుకున్నవారికి పర్మిషన్లు ఇవ్వడానికి కూడా డబ్బులు డిమాండ్ చేసిన పేర్ని నాని కూడా మాట్లాడడం హాస్యాస్పదమని మంత్రి రవీంద్ర మండిపడ్డారు.

మచిలీపట్నంలో రెడీ మిక్స్ ప్లాంట్స్ లేకపోవడంతో మేఘా నుండి కాంక్రీట్ తెప్పించుకుంటే కాంక్రీట్ తిన్నానని అనడానికి సిగ్గుండాలి. రాజారత్నపురం ప్రాంతంలో మా నాన్న, తాత భూములు సేకరించి అక్కడ రైస్ మిల్లు ఏర్పాటు చేశారు. చెరువుల కారణంగా ఇబ్బంది ఎదురైతే వాటిని ఐస్ ఫ్యాక్టరీగా మార్చారు. వాటిని మా అన్న, ఆయన కుమారులు నడుపుతున్నారు. దాన్ని కూడా రాద్ధాంతం చేయాలని ప్రయత్నించడం పేర్ని నాని నీచ మనస్తత్వానికి నిదర్శనం. కుటుంబాల మధ్య

- ఐదేళ్లు అరాచకాలకు పాల్పడి.. ఇప్పుడు కులాల మధ్య కుంపట్లకు ప్లాన్
- రప్పా రప్పా నరకటం, చీకట్లో నరికి తెల్లారాక పరామర్శించడం సైకోల తత్వం
- నాపై ఆరోపణలు నిరూపించకపోతే చట్ట ప్రకారం చర్యలు
- కుటుంబాల మధ్య చిచ్చు పెట్టాలనుకుంటే తాట తీస్తాం
- బీసీ కార్డుతో రాష్ట్రంలో అల్లర్లకు కుట్రలు
- అడ్డగోలుగా మాట్లాడితే.. ఊరుకునేది లేదు
- పేర్ని నానికి మంత్రి కొల్లు రవీంద్ర ఘాటు హెచ్చరిక



చిచ్చు పెట్టడమే లక్ష్యంగా పిచ్చి పిచ్చి వ్యాఖ్యలు చేస్తే నాలుక చీరేస్తా. నా కుటుంబం గురించి గానీ, కుటుంబ సభ్యుల గురించి గానీ తేడాగా మాట్లాడితే క్షమించేది లేదు. మచిలీపట్నంలో చిన్న పరిశ్రమ పెట్టుకుని పది మందికి ఉపాధి కల్పించేందుకు ప్రయత్నిస్తున్న నా కొడుకు గురించి తేడాగా మాట్లాడతావా? నీ కొడుకులా నా కొడుకు గంజాయి వ్యాపారం చేయడం లేదు. మర్యాదగా మాట్లాడినపుడు మర్యాదగా వ్యవహరిస్తాం.. తేడాగా మాట్లాడితే నాలుక చీరేస్తాం. నేను సంపాదించే ప్రతి రూపాయికి, ఖర్చు చేసే ప్రతి పైసాకు లెక్క ఉంది. అవినీతి చేస్తున్నామని మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదని మంత్రి రవీంద్ర హెచ్చరించారు.

### బీసీ మహిళ పేరుతో రాజకీయం

వైసీపీ ప్రభుత్వంలో సివిల్ సప్లైస్ మినిస్టర్‌గా ఉన్న కొడాలి నానిని అడ్డం పెట్టుకుని, రవాణా శాఖ మంత్రిగా ఉన్న పేర్ని నాని రేషన్ వాహనాల కొనుగోలులో కమీషన్లు దండుకోవడం వాస్తవం కాదా? రేషన్ బియ్యం బొక్కేయడం వాస్తవం కాదా. వైసీపీ ఐదేళ్ల అరాచకాలను చూసిన ప్రజలు గెలిపించడం కష్టమని తెలిసి.. కొడుకుని నిలబెట్టాడు. భార్య పేరుతో గోదాము కట్టించి.. 8000 బస్తాల బియ్యం దారి పట్టించి దొరికిపోవడంతో డబ్బు చెల్లిస్తానన్నాడు. దొంగ పట్టాల పంపిణీతో ప్రజల్ని నిండా ముంచాడు. ఇప్పుడు కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తే తాట తీస్తాం. బియ్యం కేసులో గోడ దూకి పారిపోయిన నీవు కూడా చంద్రబాబు గురించి మాట్లాడేవాడివేనా? గుడివాడ వెళ్తే ప్రజలు తంతారనే భయంతో ఇంట్లో దాక్కుని కులం, మతం, ప్రాంతం పేరుతో కుట్రలకు ప్లాన్ చేశాడు. ఇప్పుడు బీసీ మహిళ పేరుతో రాజకీయం చేస్తున్న పేర్ని నాని.. గతంలో ఇదే మహిళకు పదవి రాకుండా.. దుట్టా రామచంద్రరావు కుమార్తెను జెడ్పీ ఛైర్మన్ చేయడానికి ప్రయత్నించడం వాస్తవం కాదా? మీపై నమ్మకం లేక మీ పార్టీ నేతలు గుడ్లవల్లేరు నుండి ఉప్పాల హారికను గెలిపించి ఛైర్మన్ చేయడం నిజం కాదా అని మంత్రి రవీంద్ర ప్రశ్నించారు.

### అది మా సంస్కారం..

మీ అరాచక పాలన కారణంగా మిమ్మల్ని ప్రజలు 151 సీట్ల నుండి 11 సీట్లకు పరిమితం చేశారు. ఇలాగే వ్యవహరిస్తే సున్నా చేయడం తథ్యం. మహిళ గురించి అడ్డగోలుగా మాట్లాడడమే కాకుండా.. సమర్థించినందుకు ఆమె నాకు మూటలు పంపిస్తోందనడానికి సిగ్గు పడాలి. రాష్ట్రంలో ఉండే ప్రతి ఆడబిడ్డను తల్లిగా, చెల్లిగా భావించే సంస్కృతి మాది. ఆడబిడ్డల గురించి అడ్డగోలుగా మాట్లాడితే తోలు వలిచేస్తాం. ప్రజలకు జవాబుదారీగా, ప్రజాస్వామ్యబద్ధంగా నడుచుకుంటున్నాం కాబట్టే మీరు రోడ్లపై తిరుగుతున్నారు. మాకు చేతకాక కాదు.. చేవ చచ్చి కాదు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించి ప్రజాస్వామ్యబద్ధంగా నడచుకుంటున్నాం. గతంలో అక్రమ కేసు పెట్టినా, ఇంటిపైకి పోలీసుల్ని పంపించినా మౌనంగా ఉన్నామంటే అది కేవలం మా సంస్కారం. నీ అరాచకం కారణంగా మా మావయ్యను కోల్పోయాం. మీ దుర్మార్గాలు, అక్రమ కేసుల కారణంగా మానసికంగా కుంగిపోయి మాకు దూరమయ్యారు. చిన్నప్పటి నుండి కష్టబడి పైకి వచ్చిన వ్యక్తిని ఎన్ని రకాలుగా దూషించావో మరిచిపోయావా? మీరు అడ్డగోలుగా వాగుతూ పోతే చూస్తూ ఊరుకోబోమని తిరబడటానికి ఎంతో సమయం పట్టదని మంత్రి రవీంద్ర స్పష్టం చేశారు.

### బీసీ ద్రోహులు మీరే..

ఐదేళ్లు రాష్ట్రాన్ని దోచుకుని సంపాదించిన ఆస్తుల వివరాలు బయటపెట్టమంటావా? అవినీతికి పాల్పడిన వారిని ఎవరూ ప్రోత్సహించబోరు అని గుర్తుంచుకో. మాట్లాడిన ప్రతి మాటకు, చేసిన ప్రతి పనికీ ప్రతిచర్య ఉంటుంది. అసెంబ్లీలో చంద్రబాబును అవమానించినందుకు ఒకడికి రంగు వెలిసింది. మరొకడికి గుండెపోటు వచ్చింది. ఇక పేర్ని నాని గోచితో తిరగాల్సిందే. మీలా మేము వ్యవహరించినట్లైతే.. తొలి రోజునే నిన్ను జైల్లో పెట్టేసేవాళ్లం. బియ్యం దొంగతనం, నకిలీ పట్టాల కేసులపై చట్టబద్ధంగా విచారణ జరుగుతోందే తప్ప.. ఎక్కడా మేం అడ్డగోలుగా వ్యవహరించలేదు. పోతేపల్లిలో గౌడ సోదరులను కొట్టినపుడు బీసీ కార్డు ఏమైంది? సుల్తానగరంలో అక్రమ కేసులు పెట్టింది బీసీలపై కాదా? నీలాంటి బీసీ ద్రోహులు బీసీల గురించి మాట్లాడుతుంటే ప్రజలు నవ్వుకుంటున్నారు. జగన్ రెడ్డి బాబాయిని గొడ్డలి వేటు వేసి.. వేటేసినోడిని వెనకేసుకు తిరుగుతున్నాడు. వారిని ఆదర్శంగా తీసుకుని వైసీపీ నేతలు కూడా రాత్రి గొడ్డలితో వేసేసి తెల్లారే సరికి పరామర్శలకు ప్లాన్ చేస్తున్నారు. మీ నాయకుడు పల్నాడులో సింగయ్య అనే దళితుడిని కారుతో తొక్కించి చంపారు. రప్పా రప్పా ప్రజల్ని నరుకుతాం అన్నవాడిని సైకో అంటే తప్పేంటి? రాత్రి చంపేసి తెల్లవారాక పరామర్శించాలన్న వాడిని సైకో అంటే తప్పేంటి? పేర్ని నానీ.. వయసు ముఖ్యం కాదు అందుకు తగ్గట్లుగా వ్యవహరించడం ముఖ్యమని తెలుసుకో. అడ్డగోలుగా వ్యవహరించి అరెస్టయి సానుభూతి పొందేందుకు పేర్ని నాని ప్రయత్నిస్తున్నాడని మంత్రి రవీంద్ర దుయ్యబట్టారు.

### *రాష్ట్రం నుంచి తరిమికొట్టాలి*

దేశంలో ఇంత విచ్చలవిడితనం ఏ రాజకీయ పార్టీలో కూడా లేదు. మా పార్టీ నాయకుల్ని మేము అదుపు చేస్తున్నాం కాబట్టే వైసీపీ నాయకులు విర్రవీగుతున్నారు. జగన్ రెడ్డి సైకో కాబట్టే.. తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి చేసినోడికి, చంద్రబాబు ఇంటిపై దాడి చేసినోడికి, పల్నాడులో దాడి చేసిన వారికి పదవులు కట్టబెట్టారు. కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గురించి తప్పుగా మాట్లాడిన వారిని అదుపు చేయాల్సింది పోయి.. సమర్థించబట్టే వైసీపీ నేతలు పేట్రేగిపోతున్నారు. ఇలాంటి అరాచక శక్తుల్ని రాష్ట్రం నుండి తరిమి కొట్టాలి. అరాచకాన్ని, దాడుల్ని, హత్యల్ని ప్రోత్సహించడమంటే.. మన భవిష్యత్ తరాలను నాశనం చేసుకోవడమేనని మంత్రి కొల్లు రవీంద్ర హితవు పలికారు.

## అద్దంకి నియోజకవర్గంలో..

# హైస్కూల్ విద్యార్థులందరికీ ఉచితంగా సైకిళ్లు

- ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాపౌట్లను తగ్గించేందుకే
- చదువుతోనే మంచి పౌరులు తయారవుతారు
- విద్య నుంచి రాజకీయాలను వేరు చేయాలి
- ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్

అద్దంకి (చైతన్యరథం): అద్దంకి నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులందరికీ సైకిళ్లను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ వెల్లడించారు. బాపట్ల జిల్లా సంతమాగులూరు మండలం, వెల్లలచెరువులో మంగళవారం జరిగిన సుపరిపాలనలో తొలిఅడుగు – ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూ.30 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్‌లను మంత్రి ప్రారంభించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ఏడాదిగా కూటమి ప్రభుత్వ తీసుకొచ్చిన పథకాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల అమలు తీరును లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వ తప్పిదాలతో రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా... మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలు అమలు చేస్తున్న విధానాన్ని ప్రజలకు వివరించారు.

ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం అనంతరం వెల్లలచెరువు జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు దాతల సహాయంతో 137 సైకిళ్లను మంత్రి



గొట్టిపాటి పంపిణీ చేశారు. అనంతరం మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ... విద్యార్థులను హైస్కూల్ విద్య వైపు ప్రోత్సహించడంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాపౌట్లను తగ్గించే ఉద్దేశంతోనే విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులందరికీ ఉచితంగా సైకిళ్లను అందిస్తామని స్పష్టం చేశారు. తన స్నేహితులతో పాటు పలు కంపెనీలు, అసిస్ట్ వంటి స్వచ్ఛంద సంస్థలు కూడా విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేయడంలో ఆర్థిక సహాయం చేస్తున్నారని, వారికి ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గంలోని చిరు వ్యాపారులకు తోపుడు బళ్లు అందించామన్నారు.

### విద్యావ్యవస్థలో మంత్రి లోకేష్ సంస్కరణలు

నేటి విద్యార్థులు మంచిగా చదువుకుంటేనే రేపు రాష్ట్రానికి ఉత్తమ పౌరులుగా తయారవుతారని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. చదువుకునే వయసులో చదువుకోవాలని, రాజకీయాలు చేసేప్పుడు రాజకీయాలు చేయాలని చెప్పారు. విద్య నుంచి రాజకీయాలను వేరు చేయాలనేదే మంత్రి లోకేష్ ఉద్దేశమన్నారు. ఏపీలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో మంత్రి లోకేష్ విద్యా వ్యవస్థలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని స్పష్టం చేశారు. విద్యార్థులకు ఇప్పటికే నాణ్యమైన యూనిఫాం, బూట్లు, బ్యాగ్ తో పాటు పుస్తకాలు కూడా అందించామని తెలిపారు. కూటమి ప్రభుత్వానికి రంగుల పిచ్చి లేదని మంత్రి ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు.


### పొగాకు కొనుగోలు కేంద్రం ప్రారంభం

బాపట్ల జిల్లా కొరిశపాడు మండలం తమ్మవరంలో నూతన నల్లబర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం నాడు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ప్రారంభించారు. రైతులు ఎవరూ అధైర్యపడవద్దన్నారు. ప్రభుత్వం తరపు నుంచి రైతులు పండించిన చివరి ఆకు వరకు కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. క్వాలిటీ పేరుతో రిజక్షన్‌కు గురైన లోగ్రేడ్ పొగాకు కూడా మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తామని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు.

# గురుకుల విద్యార్థులతో కలివిడిగా మెలగండి

**- ఉపాధ్యాయులకు మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి సూచన**

అమరావతి (చైతన్యరథం): కొత్తగా చేరిన గురుకుల విద్యార్థులతో ఉపాధ్యాయులు కలివిడిగా మెలుగుతూ వారిలో బెరుకును పోగొట్టాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి సూచించారు. మంత్రి డా.స్వామి మంగళవారం నాడు రాష్ట్రంలోని డా.బీఆర్ అంబేద్కర్ గురుకుల విద్యార్థులతో వెలగపూడి సచివాలయం నుంచి నేరుగా జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులతో మంత్రి ముచ్చటించారు. పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, టీచర్ల బోధనా తీరు వంటి అంశాలపై విద్యార్థులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీసీవోలు, ప్రిన్సిపాళ్ళతో మంత్రి మాట్లాడుతూ....ఈ ఏడాది కొత్తగా చేరిన విద్యార్థుల్లో భయం పోగొట్టి పాఠశాలలో ఆహ్లాదకర వాతావరణం నెలకొల్పేలా చర్యలు చేపట్టాలన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థులతో పర్సనల్‌గా ఇంటర్యాక్ట్ అయ్యి వారి సమస్యలు తెలుసుకోవాలన్నారు. విద్యార్థుల్లో ఆత్మనూన్యత, ఒంటరితనం వంటివి పోగొట్టాలన్నారు. ఈ సమావేశంలో గురుకులాల కార్యదర్శి వి.ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ....విద్యార్థుల్లో భయం పోగొట్టేందుకు అన్ని పాఠశాలల్లో రోజుకు ఒక గంట ఆట,పాట కార్యక్రమం నిర్వహిస్తామని మంత్రికి తెలిపారు. విద్యార్థులతో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది ఫ్రెండ్లీగా వ్యవహరించాలని ప్రసన్న వెంకటేష్ సూచించారు. ఈ సమావేశంలో మంగళగిరి ఎయిమ్స్ సైకాలజిస్ట్ డా. విజయచచంద్రారెడ్డి, సంజీవరావు, తదితర అధికారులు పాల్గొన్నారు.



# మైనారిటీల పురోభివృద్ధికి విస్తృత చర్యలు



**- వారి సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి**
**- రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ వెల్లడి**
**- కేంద్ర పథకాల సమర్థ వినియోగం, హజ్ - 2026, వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ, ఉపాధి రుణాలపై అధికారులతో సమీక్ష**

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలోని మైనారిటీ వర్గాల పురోభివృద్ధికి ప్రణాళికా బద్ధంగా కూటమి ప్రభుత్వం విస్తృత చర్యలు చేపట్టి ముందుకు సాగుతున్నట్లు రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. మంగళవారం వెలగపూడి సచివాలయంలోని మూడవ బ్లాక్ లో మైనారిటీ మంత్రిత్వ శాఖ పేషీ కార్యాలయంలో శాఖ కార్యదర్శి సిహెచ్ శ్రీధర్, వివిధ విభాగాల ఉన్నతాధికారులతో మంత్రి ఫరూక్ సమీక్ష చేశారు. మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల పురోగతి, వివిధ భవనాల నిర్మాణ పనుల పూర్తికి నిధుల వినియోగం, ప్రధాన మంత్రి విరాసత్ క సంవర్ధన్ ( పీఎం వికాస్ ), ప్రధానమంత్రి జన్ వికాస్ కార్యక్రమం ( పీఎంజేవీకే ), జాతీయ మైనారిటీల అభివృద్ధి ఆర్థిక సంస్థ ( ఎన్ఎండిఎఫ్‌సి ) పథకాల ద్వారా రాష్ట్రానికి వచ్చే నిధుల వినియోగం, హజ్ -2026 యాత్రకు తీసుకొనే ముందస్తు చర్యల ప్రణాళిక, వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ, పురోభివృద్ధికి చర్యలు, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి రుణాల పంపిణీ, తదితర అంశాలపై మైనారిటీ సంక్షేమ శాఖ విభాగాలు ఏ విధంగా ముందుకు సాగుతున్నాయన్న విషయాలపై మంత్రి ఫరూక్ సుదీర్ఘంగా సమీక్ష చేశారు. మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండి యాకుబ్ భాష, వక్ఫ్ బోర్డు సీఈవో మహమ్మద్ అలీ, క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ మేనేజర్‌లు, తదితరులు తమ విభాగాల పరిధిలో అమలవుతున్న, తీసుకుంటున్న చర్యలను మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ హజ్ యాత్రకు రాష్ట్రం నుండి వెళ్లిన 1618 మంది యాత్రికులకు కూటమి ప్రభుత్వం నేతృత్వంలో అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. హజ్ యాత్రలో సౌకర్యాల కల్పన, పర్యవేక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఇన్‌స్పెక్టర్లను పంపి, హైదరాబాద్, బెంగళూరు ఎంబార్కేషన్ సెంటర్ల ద్వారా వెళ్లిన యాత్రికులందరూ విజయవంతంగా యాత్ర ముగించుకునేలా నిరంతరం పర్యవేక్షించిందని తెలిపారు. హజ్ – 2026 కు అవసరమైన అన్ని ముందస్తు చర్యలకు వెంటనే శ్రీకారం చుట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు. రాష్ట్రంలోని మైనారిటీల సంక్షేమానికి సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నందున, అందుకు అనుగుణంగా మైనారిటీ అనుబంధ సంక్షేమ విభాగాలన్నీ పనిచేయాలని ఆదేశించారు. కేంద్ర మైనారిటీ పథకాలను కూడా సమర్థవంతంగా వినియోగించుకునేందుకు సమన్వయంతో ముందుకు సాగాలని పేర్కొన్నారు. మైనార్టీల ఆర్థిక ఉన్నతి కోసం, స్వయం ఉపాధి కల్పన కోసం..నైపుణ్య అభివృద్ధి శిక్షణతో పాటు, సరళీకృతమైన విధానాలతో బ్యాంకుల ద్వారా రుణాలను అందించేలా చూడాలని, రాయితీకి సంబంధించిన అంశాలపై అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఫరూక్ ఆదేశించారు. వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందన్నారు. ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవడంతోపాటు, ఉన్న ఆస్తులను సమర్థంగా వినియోగించుకుని ఆదాయం పెంచేలా చూడాలని మైనారిటీ సంక్షేమ, అనుబంధ విభాగాల అధికారులకు మంత్రి ఫరూక్ దిశా నిర్దేశం చేశారు.

# పర్యాటక రంగ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ

- **సచివాలయంలో అధికారులతో మంత్రి కందుల దుర్గేష్ సమీక్ష**
- **అమరావతిలో పర్యాటక భవన్ ఏర్పాటు అంశంపై చర్చ**

అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర పర్యాటక రంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకొని, విస్తృత ప్రచారం కల్పించి మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని అధికారులకు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ సూచించారు. మంగళవారం వెలగపూడి సెక్రటేరియట్ రెండవ బ్లాక్‌లోని తన పేషీలో రాష్ట్ర పర్యాటక శాఖ అధికారులతో మంత్రి కందుల దుర్గేష్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రస్తుత పర్యాటక ప్రాజెక్టుల స్థితిగతులు, కొత్త ప్రాజెక్టులకు డీపీఆర్‌ల తయారీ, క్యారవాన్, హోమ్ స్టే పాలసీ విధివిధానాలు, ఇతర రాష్ట్రాల్లో ప్రచారం, కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా వచ్చే నిధులు, రీజినల్ సమ్మిట్‌లు, శాఖాపరమైన సమావేశాలు, ఇటీవల కుదుర్చుకున్న ఎంవో యూలు, క్షేత్రస్థాయి పర్యటనల షెడ్యూల్ తదితర అంశాలపై అధికారులతో మంత్రి దుర్గేష్ చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ ఏపీలో రూ.25 వేల కోట్ల పర్యాటక పెట్టుబడులు, 50వేల గదుల ఏర్పాటు లక్ష్యంగా పనిచేయాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర పర్యాటక రంగానికి విస్తృత ప్రచారం కల్పించటంలో భాగంగా హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, కోల్‌కతా, ముంబయిల్లో రోడ్ షోలు నిర్వహించాలని ఆదేశించారు. అదే విధంగా రాష్ట్రవ్యాప్తంగా 22 దేవాలయాల్లో టెంట్ సిటీలతో పాటు ఇగ్లూ తరహా ఇళ్ల విషయం ఆలోచించాలన్నారు.

విశాఖపట్నంలోని రుషికొండ బ్లూఫ్లాగ్ బీచ్ సుందరీకరణ అంశంపై చర్చించారు. పర్యాటకుల సంఖ్య క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రమాణాలకు అనుగుణంగా పర్యాటకుల భద్రత, బీచ్ పరిశుభ్రత విషయంలో తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. లేపాక్షి, లంబసింగి పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి సంబంధించిన సరైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను మంత్రి దుర్గేష్ ఆదేశించారు. దీంతో పాటు మరో 4,5 ప్రాజెక్టులకు డీపీఆర్ లు సిద్ధం చేస్తే శాస్కి, స్వదేశీ దర్శన్, ప్రసాద్, సీబీడీడీ, తదితర కేంద్ర పథకాల ద్వారా కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయించేందుకు అవకాశం ఉందన్నారు.

ఈ ఏడాది సెప్టెంబర్ 27న ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని సూర్యలంక బీచ్‌లో పెద్ద ఎత్తున నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. అఖండ గోదావరి ప్రాజెక్టులో భాగంగా పురాతన హేవలాక్ వంతెనపై పర్యాటకుల భద్రతకు సంబంధించి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇటీవలే అఖండ గోదావరి శంకుస్థాపన వేడుకలు ఘనంగా నిర్వహించామని కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ మెచ్చుకున్నట్లు మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు మంజూరు అయిన గండికోట, సూర్యలంక బీచ్‌లను స్వయంగా సందర్శిస్తానన్నారు.

రాష్ట్ర రాజధాని అమరావతిలో నిర్మించతలపెట్టిన అత్యాధునిక పర్యాటక భవన్‌కు కేంద్రం సుముఖంగా ఉందంటూ ఈ అంశంపై చర్చించారు. సీఎం చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో పాటు, కేంద్ర ప్రభుత్వం కూడా రాష్ట్ర పర్యాటక రంగానికి అవసరమైన సాయం కల్పించేందుకు సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. పర్యాటకాభివృద్ధి విషయంలో ఇరిగేషన్, ఎండోమెంట్, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌లతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.

# వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డికి హైకోర్టులో చుక్కెదురు

**- ముందస్తు బెయిల్ పిటిషన్ కొట్టివేత**




అమరావతి: మద్యం కేసులో వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం మంగళవారం కొట్టివేసింది. ఈ కేసులో మిథున్‌రెడ్డి ఏ4 నిందితుడిగా ఉన్నారు.

రాష్ట్రంలో మద్యం ఆర్డర్లు, సరఫరా వ్యవస్థ గతంలో ఆన్‌లైన్ పద్ధతి ద్వారా పారదర్శకంగా ఉండేదని, వైసీపీ ప్రభుత్వ హయాంలో దానిని మాన్యువల్ విధానంలోకి తీసుకురావడంలో ఆ పార్టీ ఎంపీ మిథున్‌రెడ్డి (ఏ4) కీలక పాత్ర పోషించారని సీఐడీ/ సిట్ తరపున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా హైకోర్టులో గత గురువారం వాదనలు వినిపించారు. తద్వారా లావాదేవీలను తన నియంత్రణలోకి తీసుకున్నారన్నారు. ముడుపులు అందిన కంపెనీలకే మద్యం సరఫరా అనుమతులిచ్చారని తెలిపారు. మద్యం కుంభకోణం ద్వారా ఖజానాకు రూ.3,500 కోట్ల నష్టం జరిగిందన్నారు. ఆ సొమ్మును మళ్లించడంలో మిథున్‌రెడ్డి పాత్ర కీలకమని చెప్పారు. ఈ కుంభకోణానికి వ్యూహరచన, అమలులో మిథున్‌రెడ్డి 'మాస్టర్ మైండ్' అంటూ సాక్షులు వాంగ్మూలం ఇచ్చారని, అందుకు ఆధారాలు లభించాయని తెలిపారు. ఎంపీ పదవిని దుర్వినియోగం చేశారని.. దర్యాప్తునకు సహకరించడం లేదని వివరించారు. మిథున్‌రెడ్డికి నేర చరిత్ర ఉందని, ఆయనపై 8 కేసులు నమోదయ్యాయని చెప్పారు. ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కొట్టేయాలని కోరారు. మిథున్‌రెడ్డి తరపున సీనియర్ న్యాయవాది టి. నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపించారు. ప్రభుత్వం తీసుకొచ్చిన మద్యం విధానంతో పిటిషనరుకు సంబంధం లేదని వాదించారు. షరతులతో ముందస్తు బెయిలివ్వాలని కోరారు. ఇటీవల వాదనలు ముగించిన హైకోర్టు తీర్పును రిజర్వు చేసింది. ఈ నేపథ్యంలో మిథున్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కొట్టివేస్తూ మంగళవారం తీర్పు వెలువరించింది. మద్యం కుంభకోణం విచారణ కీలక దశలో ఉన్నందున ఇప్పుడు ముందస్తు బెయిల్ ఇవ్వడం సాధ్యం కాదని స్పష్టం చేసింది.

# మహిళా ఎమ్మెల్యేపై ఆ వ్యాఖ్యలేమిటి?

**- ప్రసన్నపై హైకోర్టు ఆగ్రహం**

అమరావతి (చైతన్యరథం): ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై అసభ్య వ్యాఖ్యలు చేసిన వైసీపీ మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. మహిళా ఎమ్మెల్యేపై అలాంటి వ్యాఖ్యలు చేస్తారా అని మండిపడింది. అసభ్యకర వ్యాఖ్యల కేసులో ప్రసన్నకుమారెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టు మంగళవారం విచారణ జరిపింది. ప్రసన్న చేసిన వ్యాఖ్యలను ఉపేక్షించలేమని పేర్కొంది. మహిళా ఎమ్మెల్యేపై ఆ వ్యాఖ్యలు ఏమిటని నిలదీసింది. మహిళా ఎమ్మెల్యేకు మాజీ ఎమ్మెల్యే ఇచ్చే గౌరవం ఇదేనా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. అలాంటి వ్యాఖ్యలు చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని మండిపడిన హైకోర్ట్.. అనుచిత వ్యాఖ్యలు చేయకుండా నియంత్రణలో ఉండాలని స్పష్టం చేసింది. తదుపరి విచారణను హైకోర్టు బుధవారానికి వాయిదా వేసింది.

## గవర్నర్ అశోక్‌గజపతిరాజుకు అభినందనలు



విజయనగరం (చైతన్యరథం): గోవా గవర్నర్‌గా నియమితులైన పూసపాటి అశోక్ గజపతిరాజుని మంగళవారం విజయనగరంలో టీడీపీ నాయకులు అభినందనలు తెలిపారు. తన స్వగృహంలో మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, ఎమ్మెల్యేలు లోకం నాగమాధవి, విజయ్ చంద్ర, నడుకుడిటి ఈశ్వరరావు, నిమ్మక జయకృష్ణ, తూర్పు కాపు కార్పొరేషన్ రాష్ట్ర చైర్ పర్సన్ పాలవలస యశస్విని, బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజేష్ వర్మ, ఇతర ప్రముఖులు పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## సీఎంను కలిసిన ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు



విజయనగరం (చైతన్యరథం): దేశ రాజకీయాల్లో విలువలున్న రాజకీయ నాయకుడిగా పూసపాటి అశోక్ గజపతిరాజు గుర్తింపు పొందారు. ఆయన గోవా గవర్నర్గా నియమితులైన నేపథ్యంలో విజయనగరం జిల్లా నేతలైన ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, మంత్రి కొండపల్లి శ్రీనివాసులు మంగళవారం ఢిల్లీలో మర్యాదపూర్వకంగా సీఎంను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న కార్యక్రమాల గురించి ఎంపీ కలిశెట్టి.. చంద్రబాబుకు వివరించారు.

## ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌కు ప్రైవేటు ఆసుపత్రుల సహకారం అవసరం : మంత్రి సత్యకుమార్



విశాఖపట్నం (చైతన్యరథం): రాష్ట్ర ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలను అందించి ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడంలో ప్రైవేటు ఆసుపత్రుల సహకారం కూడా అవసరమని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. గీతం డీమ్డ్ వర్సిటీకి అనుబంధంగా ఉన్న గీతం ఆసుపత్రిలోని అత్యాధునిక సౌకర్యాలతో నెలకొల్పిన 40 పడకల ఎమర్జెన్సీ విభాగం, ఆపరేషన్ థియేటర్‌ను మంగళవారం గీతం అధ్యక్షుడు, ఎంపీ శ్రీభరత్, సీపీ డాక్టర్ శంఖబ్రత బాగ్చీతో కలిసి మంత్రి ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ.. పేద ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలను అందించడానికి మానవతా దృక్పథంతో గీతం ఆసుపత్రి విభాగాల్ని అభివృద్ధి చేసినట్లు చెప్పారు. ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ.. సామాన్యప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడమే లక్ష్యంగా గీతం ఆసుపత్రి ద్వారా కృషి చేస్తున్నామన్నారు. గీతం ఉపాధ్యక్షుడు ఆచార్య ఎం. గంగాధరరావు, వీసీ ఆచార్య ఎరోల్ డిసౌజా, రిజిస్ట్రార్ ఆచార్య డి. గుణశేఖరన్, ప్రొ-వీసీ డాక్టర్ బి. గీతాంజలి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వి.వి. నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## గోవా గవర్నర్ గా నియమితులైన అశోక్ గజపతిరాజుకు ఎమ్మెల్యే విజయ్ చంద్ర శుభాకాంక్షలు



పార్వతీపురం (చైతన్యరథం): గోవా గవర్నర్‌గా నియమితులైన మాజీ కేంద్రమంత్రి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పూసపాటి అశోక్ గజపతి రాజుకు ఎమ్మెల్యే బోనెల విజయ్‌చంద్ర శుభాకాంక్షలు తెలియజేశారు. మంగళవారం ఉదయం విజయనగరంలోని అశోక్ బంగళాలో అశోక్ గజపతిరాజును కలిసి పూల బొకే అందజేసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ చంద్ర మాట్లాడుతూ... ఉత్తరాంధ్ర రాజకీయ దురంధరుడు, అజాతశత్రువు, ఎలాంటి ఆరోపణలు లేని అశోక్ గజపతి రాజుకు గోవా గవర్నర్‌గా నియమితులవ్వడం ఉత్తరాంధ్ర ప్రజల అదృష్టమని పేర్కొన్నారు. నిజాయితీకి నిలువుటద్దం, అభివృద్ధికి మారుపేరుగా నిలిచే అశోక్ గజపతిరాజుకి స్థాయికి తగ్గ పదవి లభించిందని ఈ పదవిలో ఆయన గొప్పగా రాణించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు వెల్లడించారు.

# ప్రజాపాలనతో ఇంటింటా సంతోషం



వేమూరులో కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు



ఆదోనిలో సుపరిపాలనలో తొలి అడుగు టీడీపీ శ్రేణుల ఇంటింటి ప్రచారం



ఆలూరులో ఎమ్మెల్సీ బీటీ నాయుడు ప్రచారం



నెట్టేకల్‌లో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు



శ్రీశైలం నియోజకవర్గంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బుడ్డా



కొవ్వూరు నియోజకవర్గంలో ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తున్న ముప్పటి



అనపర్తిలో యువనాయకుడు ఇంటింటి ప్రచారం చేపడుతున్న మనోజ్ రెడ్డి



రొంపిచర్ల మండలం నల్లగార్లపాడు లో పర్యటించిన ఎమ్మెల్యే అరవిందబాబు



గుంటూరులో కరపత్రాలు పంపిణీ చేస్తున్న మంత్రి ఫారూక్, ఎమ్మెల్యే నసీర్



రంపచోడవరంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి



నందికొట్కూరులో పర్యటిస్తున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు



మంత్రాలయంలో టీడీపీ ఇన్‌ఛార్జ్ రాఘవేంద్రరెడ్డి పర్యటన



డోన్ నియోజకవర్గంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి



ఆళ్లగడ్డలో తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియా



శింగనమలలో ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తున్న బండారు శ్రావణీశ్రీ



మార్కాపురంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



అనకాపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న బుద్ధ నాగజగదీశ్వరరావు



సర్వేపల్లిలో ఇంటింటి ప్రచారం చేపడుతున్న తసోమిరెడ్డి కుటుంబ సభ్యులు

జోన్ - 2
(కాకినాడ, అమలాపురం, నర్సాపురం, రాజమహేంద్రవరం, ఏలూరు)
చైతన్యరథం

## ప్రజలకు మేలు చేసే ప్రభుత్వం మాది : మంత్రి వాసంశెట్టి సుభాష్



కె.గంగవరం (చైతన్యరథం): రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మంగళవారం కె. గంగవరం మండలంలోని మసకపల్లి, భట్లపాలిక గ్రామాల్లో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఏడాదిలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ అభివృద్ధిని వివరిస్తూ.. ప్రజా సమస్యలు తెలుసుకుంటూ డోర్ టు డోర్ తిరిగారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ... రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ద్వారానే మెరుగైన పాలన సాధ్యమని, ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలంలోనే పేద ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తూ అభివృద్ధి పథంలో రాష్ట్ర ప్రభుత్వం పయనిస్తుందని సీఎం చంద్రబాబు అనునిత్యం ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్నారని మంత్రి సుభాష్ పేర్కొన్నారు. మసకపల్లి, భట్లపాలిక గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి ప్రజా సమస్యలను, ఏడాది పాలనపై ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ దీర్ఘకాలిక ప్రణాళికలతో అనుభవజ్ఞుడైన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు ముందుకు తీసుకెళుతున్నారని, ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అమలు చేస్తామని, నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు.

## ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు ప్రతీ నియోజకవర్గంలో 50 నుండి 100 ఎకరాల భూమిని గుర్తించండి

●ఏటా 15 శాతం వృద్ధిరేటు లక్ష్యంతో జిల్లా, నియోజకవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్‌లను రూపొందించండి

●జిల్లా స్థూల ఉత్పత్తిని రెట్టింపు చేసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలి

●విజన్ యాక్షన్ ప్లాన్ సమీక్షా సమావేశంలో రాష్ట్ర పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యే చింతమనేని




ఏలూరు (చైతన్యరథం): జిల్లాలో ప్రతీ నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేసేందుకు 50 నుండి 100 ఎకరాల భూమిని వెంటనే గుర్తించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మరియు ఏలూరు జిల్లా ఇంఛార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశపు హాలులో మంగళవారం జిల్లా, నియోజకవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్‌లపై అధికారులతో మంత్రి సమీక్షించారు. జిల్లా కలెక్టర్ సెల్వి, ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్, బడేటి రాధాకృష్ణయ్య (చంటి), సొంగా రోషన్ కుమార్, మద్దిపాటి వెంకటరాజు, ఎస్పీ కె. పి.ఎస్. కిషోర్, జేసి పి. ధాత్రిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయాల మేరకు స్వర్ణాంధ్రప్రదేశ్2047 లక్ష్యాలకు అనుగుణంగా జిల్లా, నియోజకవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్‌లను ఏటా 15 వృద్ధిరేటు లక్ష్యంతో జిల్లాలో పటిష్టంగా అమలు చేసేందుకు నియోజకవర్గ ప్రత్యేక అధికారులు పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, వచ్చే సమావేశం నాటికి విజన్ యాక్షన్ ప్లాన్ తుది ప్రణాళికను స్వల్పకాలిక, దీర్ఘకాలిక లక్ష్యాలతో సిద్ధంచేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. జిల్లాలో పారిశ్రామికాభివృద్ధిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా అమలు చేస్తున్న నూతన పారిశ్రామిక విధానం ద్వారా పరిశ్రమల స్థాపనకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతి, ప్రధాన నగరం విజయవాడ ఏలూరు నగరానికి దగ్గరలో ఉండడం, జాతీయ రహదారి, రవాణా సౌకర్యాలు మెరుగ్గా ఉండడంతో పారిశ్రామికవేత్తలు జిల్లాలో పరిశ్రమల స్థాపనకు మొగ్గు చూపుతున్నారని, జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు అనువైన మంచి వాతావరణాన్ని కల్పించి, పరిశ్రమల స్థాపనకు అవసరమైన భూములను గుర్తించడంతోపాటు, ప్రాథమిక మౌలిక సదుపాయాలు కల్పించినట్లయితే పారిశ్రామికవేత్తలు పరిశ్రమలు స్థాపించేందుకు ముందుకువస్తారన్నారు. పరిశ్రమల స్థాపనతో స్థానిక ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపడతాయని, జిల్లా స్థూల ఉత్పత్తి మరింత పెరుగుతుందన్నారు. శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ కొల్లేరు ప్రాంతంలో ప్రస్తుతం ఉన్న రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరైనా అటవీ శాఖ వారు అభ్యంతరాల కారణంగా చేపట్టలేకపోతున్నారన్నారు. దెందులూరు నియోజకవర్గంలో పరిశ్రమల ఏర్పాటుకు ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు.

## కూటమి పాలనతో ఇంటింటా సంతోషం : ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

● రాజమహేంద్రవరంలో 37,41,42 డివిజన్లలో సుపరిపాలనలో తొలిఅడుగు



రాజమహేంద్రవరం (చైతన్యరథం): రాష్ట్రంలో వైకాపా విధ్వంస పాలనపోయి ప్రజాపాలన రావడంతో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. జగన్మోహన్‌రెడ్డి విధ్వంసపాలన సాగించడంతో ప్రజలు విలవిల్లాడిపోయి 11 సీట్లకు పరిమితం చేశారన్నారు. అయినా జగన్ బుద్ధి మారలేదని ఎద్దేవా చేశారు. నిత్యం ప్రజల గురించి ఆలోచించే ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు కష్టపడుతున్నారన్నారు. స్థానిక 37,41,42 డివిజన్లలో 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్... టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, నాయకులు దొండపాటి సత్యంబాబు, క్లస్టర్ ఇన్‌ఛార్జులు కాశి నవీన్ కుమార్, మజ్జి రాంబాబు, బుడ్డిగ రాధా, ఉప్పులూరి జానకి రామయ్య, కంటిపూడి శ్రీనివాస్, మొకమాటి సత్యనారాయణ, బుడ్డిగ రవి తదితరులతో కలిసి డివిజన్ ఇన్‌ఛార్జులు ఉర్లంకల లోకేష్, మళ్ల వెంకటరాజు, నందివాడ దినేష్ తదితరుల పర్యవేక్షణలో ఇంటింటికీ వెళ్లి సుపరిపాలనలో తొలిఅడుగు కరపత్రాలను అందచేసి స్థానికంగా నెలకొన్న సమస్యలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సత్వరం పరిష్కారం చేయాలని కార్పొరేషన్ అధికారులు, సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. పింఛన్లు, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు తదితర పథకాలపై ఆరా తీశారు. ఏడాదిలో ఏపీ ప్రభుత్వం సాధించిన విజయాలు.. రాబోయే కాలంలో చేయాల్సిన కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకుని మై టీడీపీ యాప్‌లో ఫోటో అప్‌లోడ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ జగన్ లాంటి వ్యక్తి ముఖ్యమంత్రికి అనర్హుడన్నారు. గత ఐదేళ్ల తాడేపల్లిప్యాలెస్‌లో కూర్చొని అప్పుడప్పుడు బయటకు వచ్చినా పరదాలు కట్టించిన ఘనుడు అని విమర్శించారు. ఒకరు మరణిస్తే వారి పరామర్శకు వచ్చి మరో ముగ్గురి ప్రాణాలు తీసిన వ్యక్తి అని ధ్వజమెత్తారు. తన కారు టైరు కింద నలిగి వ్యక్తి ప్రాణాలు పోయినా తనకు తెలియదని తప్పించుకున్న వ్యక్తి జగన్ అని విమర్శించారు.

## అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమం అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

●హుకుంపేట గ్రామంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గోరంట్ల



రాజమహేంద్రవరం (చైతన్యరథం): అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమం అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, చంద్రన్న పాలనలో రాష్ట్రం మెరుగైన పరిపాలన వైపు అడుగులు వేస్తుందని, రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. మంగళవారం రూరల్ మండలం హుకుంపేట గ్రామం నందు యువ నాయకులు రాష్ట్ర హెల్త్ వింగ్ ప్రధాన కార్యదర్శి గోరంట్ల రవిరామ్ కిరణ్ మరియు స్థానిక నాయకులతో కలిసి సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, రాష్ట్రం అభివృద్ధి వైపు దూసుకెళుతుందని తెలియజేస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. అలాగే స్థానిక సమస్యలను వింటూ, సత్వర పరిష్కారం చేస్తూ వివరాలను టెలిగ్రామ్ బాట్ నందు అప్లోడ్ చేశారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ... సంవత్సర కాలంగా అభివృద్ధి వైపు ఆంధ్రప్రదేశ్ దూసుకు వెళుతుందని, గత ప్రభుత్వం చేసిన నిర్వాకం వల్ల జరిగిన నష్టాలు అన్నిటిని భర్తీ చేసుకుంటూ, ఆర్థిక లోటుపాట్లను సరిచేసుకుంటూ, ఇచ్చిన వాగ్దానాలన్నీ అమలు చేసుకుంటూ కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందని అన్నారు. గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి ధ్యేయంగా ప్రణాళికతో వెళుతున్నామని, వాటిలో భాగంగా గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా ప్రజల అభీష్టం మేరకు రోడ్లు మరియు డ్రైనేజీలు నిర్మిస్తున్నామని తెలిపారు. కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళుతున్నామని ప్రజలు సానుకూలంగా స్పందిస్తున్నారని, చెప్పినవన్నీ అమలు చేస్తున్నందుకు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

## చీపురుపల్లిలో ఎమ్మెల్యే కిమిడి ప్రచారం

చీపురుపల్లి (చైతన్యరథం): అన్ని వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు అన్నారు. గుర్ల మండలం రాగోలు గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొని ఇంటింటి ప్రచారం చేశారు. వర్షాన్ని కూడా లెక్కచేయకుండా గొడుగులు వేసుకొని ఇంటింటికీ వెళ్లిన ఎమ్మెల్యే.. ప్రభుత్వ పథకాలపై వివరించారు. గ్రామంలో రూ.15 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుతోందని, అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.

## పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

●గుడివాడ 8,9 వార్డుల్లో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి ప్రచారం



గుడివాడ (చైతన్యరథం): పేదవర్గాల సంక్షేమం, రాష్ట్ర అభ్యున్నతే కూటమి ప్రభుత్వ లక్ష్యమని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. ప్రజలకు సుపరిపాలన అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. గుడివాడ పట్టణంలోని 8,9 వార్డుల్లో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి ప్రచారాన్ని ఎమ్మెల్యే రాము మంగళవారం ఉదయం నిర్వహించారు. పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను ఆత్మీయంగా పలకరించిన ఎమ్మెల్యే రాము... ఏడాది కూటమి పాలనలో అందించిన సంక్షేమం, చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా ప్రజలు తెలిపిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానంటూ ఎమ్మెల్యే రాము భరోసా ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ... ప్రతి ఇంటికి సంక్షేమాన్ని తీసుకెలన్నదే చంద్రబాబు సంకల్పమన్నారు. రాష్ట్రం మెరుగైన పాలన వైపు ముందడుగు వేస్తోందన్నారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని, వాటిని పరిష్కరించడానికి ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే రాము తెలిపారు. చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజల భవిష్యత్తును తీర్చిదిద్దే క్రమంలో విప్లవాత్మ కమైన మార్పులు తీసుకొస్తామన్నారు. దేశానికి తలమానికంగా నిలిచేలా సుపరిపాలన అందించటమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే రాము పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనతో కూటమి ప్రభుత్వంలో ప్రతిఒక్కరికీ మేలు : చీఫ్ విప్ జీవీ

●వినుకొండలో సుపరిపాలన కార్యక్రమం.... పాల్గొన్న ఎమ్మెల్యే ఆంజనేయులు



వినుకొండ (చైతన్యరథం): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన రోజు నుంచి ప్రజా పాలనతో ప్రతిఒక్కరికీ మేలు జరుగుతోందని, ఇంటింటికీ రాజకీయాలు, పార్టీలకు అతీతంగా పథకాలు అందుతున్నాయని స్పష్టం చేశారు చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. గత వైకాపా ప్రభుత్వం కనీస సౌకర్యాలు, పథకాలు అందించడంలో విఫలమైన చోటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీయే పాలన అద్భుతాలను ఆవిష్కరిస్తోందన్నారు. వినుకొండ పట్టణంలోని 27 వార్డు స్వీపర్ కాలనీలో సుపరిపాలనలో తొలిఅడుగు - ఇంటింటికీ తెలుగుదేశం ప్రచారం కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి ప్రజలతో ముచ్చటించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సుపరిపాలన లక్ష్యాలు, వాటి అమలు తీరు గురించి వివరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పేదల ఆర్థిక భద్రత కోసం చేపట్టిన సూపర్ సిక్స్ పథకాలు అన్ని వర్గాలకు లబ్ధి చేకూరుస్తున్నాయని పేర్కొన్నారు. 3 ఉచిత గ్యాస్ సిలిండర్లతోపాటు, ఆగస్ట్ 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభమవుతుందని ప్రకటించారు. పింఛన్ల పెంపు, కొత్త పింఛన్ల మంజూరుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వినుకొండకు సంబంధించి ప్రత్యేకంగా శాశ్వత మంచినీటి పథకం కోసం రూ.210 కోట్ల నిధులు మంజూరు చేయించినట్లు వెల్లడించారు. మంత్రి నారాయణ సహకారంతో మూడు చెరువులను అనుసంధానించి పెద్ద చెరువుగా మారుస్తామని, 3 నెలల్లో టెండర్లు పిలిచి పనులు ప్రారంభించి 2.5 సంవత్సరాల్లో పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. ప్రతి ఇంటికీ ఉచిత కుళాయి ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఇదే సందర్భంగా జగన్ నేతృత్వంలోని గత వైకాపాపై తీవ్ర విమర్శలు చేశారు. "కొట్టండి, చంపండి" వంటి వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, ఇవి సమాజాన్ని వెనక్కి తీసుకెళ్లే అజ్ఞాన సంస్కృతి అని అభిప్రాయపడ్డారు. ప్రజల సంక్షేమం కోరి, బాధ్యతాయుతమైన మాటలు చెప్పాల్సిన నాయకులు, రెచ్చగొట్టే భాష ఉపయోగించడం బాధాకరమన్నారు. వారి మాటలు, చేతలకు తగినట్లే గత వైకాపా ప్రభుత్వంలో గంజాయి బ్యాచ్‌లు, అరాచక పాలన పెచ్చుబిగిందని విమర్శించారు. అందుకే చీకట్లో నుంచి వెలుగుకు దారితీసే చంద్రబాబు ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదిస్తున్నారన్నారు జీవీ. ప్రతి అర్హుడికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోంది" అని చెప్పారు. వచ్చే మూడు నెలల్లో కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు, ఇళ్ల స్థలాల పంపిణీ వేగవంతం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఈ నెల 18న కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాబ్ మేళా

● పోస్టర్ ఆవిష్కరించిన ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్



విజయవాడ (చైతన్యరథం): కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఈ నెల 18వ తేదీ నిర్వహించనున్న జాబ్ మేళాకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) తెలిపారు. ఈ జాబ్ మేళాకు సంబంధించిన సమగ్ర సమాచార పోస్టర్లను విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మంగళవారం గురునాన్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ... విజయవాడ, మొగల్రాజపురంలోని పి.బి. సిద్ధార్థ కాలేజీ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ ప్రాంగణంలో ఈ నెల 18వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జాబ్ మేళా జరుగుతుందని తెలిపారు. జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకునేలా వివిధ మార్గాల ద్వారా సమాచారాన్ని చేరవేస్తున్నట్లు వెల్లడించారు. యువతకు సుస్థిర ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాబ్ మేళాకు హాజరయ్యే అభ్యర్థులు ముందుగా ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్ లింకు http://naipunyam.ap.gov.in/user-registrationలో నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. ఎస్ఎస్‌సీ, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, ఏదైనా డిగ్రీ, బీటెక్, పీజీ పూర్తిచేసిన అర్హత ఉన్నవారికి వివిధ కంపెనీలు ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ వివరించారు.

# 50 ఏళ్ల క్రితమే నదుల అనుసంధానానికి కె.ఎల్‌రావు నాంది

●కెఎల్ రావు స్ఫూర్తిని సిఎం చంద్రబాబునాయుడు కొనసాగిస్తున్నారు

●ప్రఖ్యాత ఇంజనీర్ కె.ఎల్.రావు తెలుగువారు కావడం గర్వకారణం : మాజీ మంత్రి దేవినేని ఉమ



విజయవాడ (చైతన్యరథం): ప్రఖ్యాత ఇంజనీర్ డాక్టర్ కె.ఎల్. రావు 124వ జయంతి కార్యక్రమం ఎన్టీఆర్ జిల్లా గొల్లపూడి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు స్థానిక నేతలతో కలిసి కే యల్ రావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 50 ఏళ్ల క్రితమే నదుల అనుసంధానానికి కె.ఎల్ రావు నాంది పలికారని అన్నారు. కెఎల్ రావు స్ఫూర్తిని ప్రధాని నరేంద్ర మోడీ, సిఎం చంద్రబాబు నాయుడు కొనసాగిస్తున్నారని తెలియజేశారు. ప్రఖ్యాత ఇంజనీర్ కె.ఎల్.రావు తెలుగువారు కావడం గర్వకారణం అని దేవినేని ఉమా ప్రశంసించారు. డాక్టర్ కే.ఎల్.రావు భారతదేశ జలవిద్యుచ్ఛక్తి, నీటిపారుదల రంగాల్లో చేసిన కృషిని కొనియాడారు. డాక్టర్ కే.ఎల్.రావు నాగార్జునసాగర్, దిగువ భవానీ, మాలంపుయ, కోసి, హీరాకుడ్, చంబల్, ఫరక్కా, శ్రీశైలం, తుంగభద్ర వంటి అనేక జలవిద్యుచ్ఛక్తి, నీటిపారుదల ప్రాజెక్టుల రూపకల్పనలో కీలక పాత్ర పోషించారు. ప్రపంచంలోనే అతిపెద్ద మట్టితో నిర్మితమైన నాగార్జునసాగర్ ఆనకట్ట ఆయన రూపొందించిన గొప్ప సాంకేతిక నైపుణ్యానికి నిదర్శనమని దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. 1972లో గంగా-కావేరి అనుసంధానాన్ని ప్రతిపాదించిన ఘనత కూడా ఆయనకే దక్కుతుందని గుర్తు చేశారు. 1962 నుండి 1977 వరకు విజయవాడ లోక్‌సభ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మూడు పర్యాయాలు ఎన్నికైన కే.ఎల్.రావు, నెహ్రూ, లాల్ బహదూర్ శాస్త్రి, ఇందిరా గాంధీ మంత్రివర్గాల్లో పది సంవత్సరాల పాటు కేంద్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖా మంత్రిగా సేవలందించారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారకరామారావు గారు కేఎల్ రావు గారి గురించి మాట్లాడిన మాటలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఆయన స్మృత్యర్థం పులిచింతల ప్రాజెక్టుకు కే.ఎల్.రావు ప్రాజెక్టు అని నామకరణం చేయడం ఆంధ్రప్రదేశ్‌లో ఒక ఇంజనీర్ పేరును ప్రాజెక్టుకు పెట్టడం ఇదే ప్రథమమని ఆయన పేర్కొన్నారు.

# ప్రగతి పథంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గం

● 2.21 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి, మేయర్ కోవెలమూడి రవీంద్ర



గుంటూరు (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధి చెందుతూ ప్రగతి పథంలో దూసుకెళ్తున్నదని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. మంగళవారం గుంటూరు 37వ డివిజన్ చంద్రమౌళినగర్‌లో రూ.2.21 కోట్ల వ్యయంతో నిర్మించనున్న సిసి డ్రైన్లు, కల్వర్టుకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి, మేయర్ కోవెలమూడి రవీంద్రలు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ.. గుంటూరు 37వ డివిజన్ కొరిటెపాడు, చంద్రమౌళినగర్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయటం జరిగిందని, కొన్ని రోజుల క్రితం రోడ్లు పూర్తి చేశామని, అలాగే నేడు సిసి డ్రైన్లు, కల్వర్ట్ నిర్మాణాలకు శంకుస్థాపన చేసి, నెల రోజుల లోపు పూర్తి చేసి ప్రజలకి అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. గడిచిన ఐదేళ్ల వైసీపీ పాలనలో ఎక్కడ కూడా అభివృద్ధి అనే మాట వినిపించలేదని, కక్ష రాజకీయాలు, దాడులకు పాల్పడ్డారని మండిపడ్డారు. టీడీపీ కార్పొరేటర్లు గెలిచిన చోట్ల కక్షపూరితంగా వ్యవహరించి, నేడు 11 సీట్లకు పరిమితం అయినా వైసీపీ నాయకులు సిగ్గులేకుండా ప్రవర్తిస్తున్నారని అన్నారు. గుంటూరుకు చెందిన ఓ వైసీపీ నాయకుడు "జగన్ అధికారంలోకి వస్తే మా గన్నులు, లాఠీలు బలంగా పనిచేస్తాయని" ఎస్పీ ఆఫీస్ ఎదుట వ్యాఖ్యలు చేయటం చూస్తుంటే, వారి మానసిక స్థితి ఎలా ఉందో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. బెదిరించి రాజకీయం చేయడం వైసీపీకి అలవాటుగా మారిందని, జగన్ రెడ్డి అండ్ కో ఇలాంటి పిచ్చిపిచ్చి చేష్టలు మానుకోకపోతే ప్రజాక్షేత్రంలో కూడా తిరిగే పరిస్థితి ఉండదని ఎమ్మెల్యే గళ్ళా మాధవి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముత్తినేని రాజేష్, ఆర్.వి నారాయణ, మొవ్వ వేణు, పొనకాల వెంకట మహాలక్ష్మి, మానం రవీంద్ర, లంకా మాధవి, మోపర్తి అవినాష్, గుర్రం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# అర్చకుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి

● హర్షం వ్యక్తం చేసిన ఏపీ అర్చక జేఏసీ



విజయవాడ (చైతన్యరథం): ఎన్నికల హామీల్లో భాగంగా రాష్ట్రంలోని అర్చకుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేయడం పట్ల ఏపీ అర్చక జేఏసీ నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ దేవాదాయశాఖ పరిధిలోని దేవాలయాల్లో పనిచేస్తున్న అర్చకులకు కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలన్నింటిని సక్రమంగా అందిస్తున్నాయని అర్చక జేఏసీ రాష్ట్ర నాయకులు జంధ్యాల వెంకట రామలింగేశ్వర శాస్త్రి ఎం. ఏ.శేషాచార్యులు వెల్లడించారు. మంగళవారం దేవాదాయ శాఖ కార్యాలయం గొల్లపూడిలో కమిషనర్ రామచంద్రమోహన్‌ని కలిసి అర్చకుల దీర్ఘకాలిక సమస్యలపై చర్చించారు. ఆలయాల్లో పనిచేస్తున్న అర్చకులకు బయోమెట్రిక్ విషయంలో నెలకొన్న గందరగోళాన్ని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా... బయోమెట్రిక్ మినహాయింపు విషయంలో సడలింపు ఉత్తర్వులు ఇవ్వడాన్ని నేతలు స్వాగతించారు. వేతన అర్చకులకు ట్రెజరీ శాలరీ అమలుకు దేవదాయ శాఖమంత్రి ఆనం రామనారాయణరెడ్డి ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేస్తానని కమిషనర్ హామీ ఇవ్వడం ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. గత ప్రభుత్వంలో అర్చకుల సంక్షేమ పథకాలు అమలుకు నోచుకోని వాటిని కూడా నేడు పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు కమిషనర్ తెలిపారని, ఈ చర్యతో రాష్ట్రంలోని వేలాది మంది అర్చకుల ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం అర్చకులకు కనీస వేతనం రూ.15,000లకు పెంచడం జరిగిందని, ధూప,దీప, నైవేద్యం పథకానికి రూ.10,000, వేద పండితుల నిరుద్యోగ భృతికి రూ.3,000 అమలు చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అర్చక జేఏసీ నాయకులు కె.కిరణ్ కుమార్, కొత్తలంక మురళీకృష్ణ, నారాయణం వేణుగోపాల్,పి. జగన్మోహన్, గొట్టిపాళ్ల కృష్ణమాచార్యులు, ఆమంచి రవికుమార్, నందివెలుగు శేషగిరిరావు, బృందావనం గోపీచంద్, యనమదల ఆంజనేయులు, దీవి రఘురాం, చెంగోళం శేషాచార్యులు, వి.రమణా చార్యులు, సిహెచ్.మల్లికార్జున శర్మ, డి.వాసుదేవా చార్యులు,వేదాంతం కిరణ్,దీవి దశరథరామ్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కోవూరు ప్రతిష్టను దిగజార్చిన ప్రసన్న



## ధ్వజమెత్తిన చేజర్ల వెంకటేశ్వరరెడ్డి

కోవూరు, (చైతన్యరథం): పుచ్చలపల్లి సుందరయ్య,నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి, బెజవాడ పాపిరెడ్డి,జక్కా వెంకయ్య లాంటి వారు తమ వాక్చాతుర్యంతో రాష్ట్రంలో కోవూరు ప్రతిష్టను పెంచితే,ప్రసన్న కుమార్ రెడ్డి గారు తన నోటి దురుసు తో కోవూరు ప్రతిష్ఠ ను దిగజార్చారని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి ధ్వజమెత్తారు. కోవూరులోని తన కార్యాలయం ఏర్పాటు చేసిన పత్రికా విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ కోవూరు శాసనసభ్యురాలుగా గత ఏడాదిగా ప్రశాంతి రెడ్డి, పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో కోవూరు నియోజకవర్గాన్ని అన్నివిధాలుగా అభివృధి చేశారన్నారు. ఆమెకు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక ప్రసన్నకుమార్ రెడ్డి ఆమెపై వ్యక్తిగత విమర్శలకు దిగారన్నారు. జగన్ మోహన్‌రెడ్డి సతీమణి భారతి పై పోస్ట్ పెట్టినందుకు సొంత పార్టీ కార్యకర్త =నే అరెస్టు చేయించి, రాష్ట్రంలో ఏ మహిళను అవమానించినా సహించేది లేదని చెప్పిన ఘనత చంద్రబాబుదని అన్నారు. జగన్ మోహన్ రెడ్డికి మహిళలుపై ఏమాత్రం గౌరవం ఉన్నా,ప్రశాంతి రెడ్డి గారి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ప్రసన్న కుమార్ రెడ్డి నీ పార్టీ నుండి సస్పెండ్ చేసి తన చితుశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపిపి గిద్దలూరు ఉమ, తెలుగుదేశం పార్టీ నాయకులు కలికి సత్యనారాయణ రెడ్డి,వెలగపూడి శ్రీనివాసులు, ఇంటూరు విజయ్ వీరంశెట్టి మధు, ఇందుపూరు మురళీకృష్ణ రెడ్డి, వెలగపూడి శ్రీనివాసులు,,%ం%౧ మహ్మద్, కుక్కంటి గోపాల్,మరుబోయిన వెంకటేశ్వర్లు,దువ్వూరు రంగారెడ్డి, గోగ్రిపాటి నరసింహ, సజ్జ అశోక్,సప్పరం వెంకటేశ్వర్లు, ఉక్కెం మల్లికార్జున,గుంజి శ్రీహరి, ఖలీల్, పడవల శ్రీనివాసులు, కాకి భగవాన్, వాహీద్, అజిగంటి రమణయ్య, పూల రాంబాబు, ఉప్పర్తి వేమయ్య, తాళ్ళపాక లక్ష్మయ్య తిరువాయిపాటి వేణుగోపాల్, రియాజ్, పూల యశ్వంత్, సాలపక్షి వినయ్, నాటకారని సాయి, అరిశెట్టి అనిల్ కుమార్ ,బండారు మణికంఠ పాల్గొన్నారు.



# శ్రీవారి ఆలయాల్లో ఆణివార ఆస్థానం

తిరుపతి, (చైతన్యరథం): గోవిందరాజస్వామి, కోదండరామాలయాల్లో (బుధవారం, ఆణివార ఆస్థానం నిర్వహించనున్నారు. ఆణిమాసం చివరి రోజున నిర్వహించే కొలువు కావడంతో దీనికి ఆ పేరు వచ్చింది. గోవిందరాజస్వామి ఆలయంలో బంగారువాకిలి వద్ద శ్రీదేవి, భూదేవి సమేత గోవిందుడిని వేదిక పైకి తీసుకువచ్చిన తర్వాత ఆస్థానం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా పుండరీకవల్లి అమ్మవారి ఆలయం నుంచి నూతన వస్త్రాలను విమాన ప్రదక్షిణగా స్వామివారికి సమర్పిస్తారు. కోదండరామాలయంలో గరుడాళ్వార్ అభిముఖంగా సీతాలక్ష్మణ సమేత రాములవారిని తీసుకువచ్చి ప్రత్యేక ఆస్థానం నిర్వహిస్తారు. అనంతరం నూతన వస్త్రాలను మూలవరులకు, ఉత్సవ వరులకు అలంకరిస్తారు.

తిరుమల శ్రీవారి ఆలయంలో ఈ నెల 17వ తేదీన ఆణివార ఆస్థానం జరగనుంది. ఏటా సౌరమానం ప్రకారం దక్షిణాయన పుణ్యకాలంలో కర్కాటక సంక్రాంతి నాడు ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తారు. అయితే సౌరమానాన్ని అనుసరించే తమిళుల కాలమానం ప్రకారం ఆణిమాసం చివరి రోజున నిర్వహించే కొలువు కావడంతో ఆణివార ఆస్థానం అని పేరు వచ్చింది. పూర్వం మహంతులు దేవస్థాన పరిపాలనను స్వీకరించిన రోజైన ఈ ఆణివార ఆస్థానం పర్వదినం నాటి నుంచి టీటీడీ వారి ఆదాయ వ్యయాలు, నిల్వలు తదితర వార్షిక లెక్కలు ప్రారంభమయ్యేవి. టీటీడీ బోర్డు ఏర్పడిన తర్వాత వార్షిక బడ్జెట్‌ను మార్చి – ఏప్రిల్ నెలలకు మార్చారు. కాగా.. 17వ తేదీ సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి పుష్పపల్లకిలో కొలువు దీరి మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిస్తారు. ఆణివార ఆస్థానం సందర్భంగా 17న కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారణ సేవలను టీటీడీ రద్దు చేసింది.

## చేజర్ల మండలంలో ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ

చేజెర్ల, (చైతన్యరథ,): సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాల మేరకు కిమ్స్ డైరెక్టర్ తాళ్ళూరి గిరినాయుడు సూచనలతో ఉదయం యర్రబల్లి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ఏడాది కాలం కూటమి ప్రభుత్వ పనితీరు వివరించి ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేజర్ల మండల టీడీపీ అధ్యక్షులు షేక్ సిరాజుద్దీన్, క్లస్టర్ కో-కన్వీనర్ నోటి వెంకట రమణారెడ్డి,భారత్ మహాసేన నాయకులు జువ్విగుంట బాబు,చేజర్ల మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దాసరి ప్రసాద్ బాబు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ముదిగుబ్బలో సుపరిపాలనలో తొలిఅడుగు

## పాల్గొన్న ఎమ్మెల్యే పరిటాల సునీత రూ.5.29 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ఆత్మకూరు, (చైతన్యరథం): గ్రామంలో పొలాలకు వెళ్లే దారులను మూసేస్తున్నారని తగిన న్యాయం చేయాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతకు ఆత్మకూరు మండలం మదిగుబ్బ గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆమె మదిగుబ్బ గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. స్థానిక నాయకులు, గ్రామస్తులు ఎమ్మెల్యేకి ముందుగా ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమె ఇంటింటికి వెళ్తూ ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ఏడాది కాలంలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. పథకాల విషయంలో గ్రామస్తులంతా సంతోషాన్ని వ్యక్తం చేశారు. గ్రామంలో పాఠశాలకు ప్రహరీ గోడ లేదని స్థానిక నాయకులు మల్లికార్జున రెడ్డి తదితరులు ఎమ్మెల్యే సునీత సృష్టికి తీసుకొచ్చారు. వెంటనే దీనికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే గ్రామంలో కొత్తగా పంచాయతీ నిధులతో వేసిన బోరును ఆమె ప్రారంభించారు. గత ఐదేళ్లలో వైసీపీ నాయకులు గ్రామంలో పొలాలకు వెళ్లే దారులను ఆక్రమించారని... తాము ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఎమ్మెల్యే సునీత వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఆమె రెవెన్యూ అధికారులతో మాట్లాడి సర్వే చేయించి పొలాలకు దారులు ఉండేలా చూడాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో రీ సర్వే పేరుతో గ్రామాల్లో లేని సమస్యలు సృష్టించారన్నారు. దీనివలన రైతులు నేటికీ ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా చొరవ తీసుకుంటోందన్నారు. సంక్షేమ పథకాల విషయంలో అన్నిచోట్ల తమకు మంచి స్పందన వస్తోందని.. గత ఐదేళ్లలో జరగని అభివృద్ధి ఏడాది కాలంలోనే చేసి చూపిస్తున్నామన్నారు. సూపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో కేవలం సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు వివరించడమే కాకుండా.. ప్రజా సమస్యల పరిష్కరించే దిశగా కూడా పనిచేస్తున్నామని చెప్పారు.



### రూ.5.29 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

రాప్తాడు నియోజకవర్గంలో పలువురికి ఎమ్మెల్యే పరిటాల సునీత సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. అనంతపురంలోని క్యాంపు కార్యాలయంలో 5మందికి, ఆత్మకూరు మండలం మదిగుబ్బ పర్యటనలో మరో ముగ్గరికి మొత్తం 5 లక్షల 59 వేల రూపాయల చెక్కులు అందజేశారు. వివిధ అనారోగ్య కారణాలతో ఆరోగ్య శ్రీ వర్తించక ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొందిన వారికి ఈ సాయం అందింది. ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు పరిటాల సునీతతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# అభివృద్ధి పనులకు మోకాలడ్డుతున్న మేయర్

## ధజమెత్తిన అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం, (చైతన్యరథం): నగరంలో తాము ఏ అభివృద్ధి పని చేయాలన్నా నగర మేయర్ వసీం అడ్డుకుంటున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆరోపించారు. 47వ డివిజన్ రంగస్వామి నగర్ లో ఆయన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ప్రజలతో మమేకమయ్యారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నడిమి వంక ప్రాంతాన్ని పరిశీలించి అక్కడ నిర్మించాల్సిన ప్రొటెక్షన్ వాల్స్, బ్రిడ్జిల గురించి చర్చించారు. అలాగే అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ సౌకర్యాలు, సరుకులు సక్రమంగా అందిస్తున్నారా లేదా అని పిల్లలు, వారి తల్లిదండ్రులతో మాట్లాడారు. పింఛన్ దారులతో మాట్లాడి ఇంటి వద్దకే పింఛన్ వస్తోందా లేదా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ అక్టోబర్ -2 నాటికి డంపింగ్ యార్డ్ ను పూర్తిగా తరలిస్తామని పునరుద్ఘాటించారు. నడిమి వంక, మరువ వంక ప్రొడక్షన్ వాల్స్, బ్రిడ్జి నిర్మాణాలు చేపడతామన్నారు. నేను ఎక్కడ అభివృద్ధి చేశానన్నది మేయర్ పదేపదే ప్రశ్నిస్తున్నారని అయితే ఎక్కడెక్కడ ఎంత మొత్తంలో ఖర్చు చేసి అభివృద్ధి చేశామన్నది పాంప్లెట్ పేపర్ వేసి వివరించామన్నారు. అయినా మేయర్ కు అర్థమైనట్టు లేదన్నారు. మున్సిపాలిటీలో ఏ అభివృద్ధి పనులకు ప్రపోజల్ పెట్టినా అడ్డుకుంటున్నారన్నారు. 45 మంది కార్పొరేటర్లు ఉన్నారని.. కౌన్సిల్ తీర్మానం చేయాలంటూ దాటవేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి ఆటంకాలను దాటుకుంటూ 118 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్లు చెప్పారు. రానున్న నాలుగేళ్లలో అనంతపురం నగరం వైపు రాష్ట్రం మొత్తం చూసేలా అభివృద్ధి చేస్తానని స్పష్టం చేశారు. మరోవైపు జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని వినాశనం చేసి పది లక్షల కోట్లు అప్పు పెట్టి పోయారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ పూర్తిస్థాయిలో కష్టపడుతూ రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టారన్నారు. వారిద్దరిపై ప్రజలతో పాటు పెట్టుబడిదారులకు కూడా నమ్మకం ఏర్పడిందన్నారు. అందుకే రాష్ట్రంలో ఏడాది కాలంలోనే 9.50 లక్షలు కోట్ల రూపాయల పెట్టుబడులు, 8.50లక్షలు ఉద్యోగాలు వచ్చాయన్నారు. అనంతపురం జిల్లాకు కూడా పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తున్నాయని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 47వ డివిజన్ నాయకులు, టిడిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దలవాయి వెంకటనారాయణ, దలవాయి రమాదేవి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి తలారి ఆదినారాయణ, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పి ఎల్ ఎన్ మూర్తి, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు డిష్ నాగరాజు, క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాస్, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, తెలుగుమహిళా రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు తొండపునాటి రమేష్, దత్తాత్రేయ ఆలయ కమిటీ చైర్మన్, మాజీ కార్పొరేటర్లు బల్లా పల్లవి, సరళ, మల్లెల దుర్గేష్, టిడిపి నాయకుడు రాయల్ మధు, బెస్త సాధికార సమితి రాష్ట్ర నాయకుడు చేపల హరి, వాల్మీకి సాధికార సమితి రాష్ట్ర నాయకుడు మణి రవి, టిడిపి నాయకులు నెట్టెం బాలకృష్ణ, దలవాయి రమాదేవి, దాడి మల్లికార్జున, వడ్డే భవాని, వడ్డే వెంకటేష్, టైలర్ శీన, ఈడిగ నాగభూషణం, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# జవాన్ మురళి కుటుంబానికి మంత్రి లోకేష్ భరోసా

**ఛత్తీస్ ఘడ్ లో మరణించిన జవాన్ మురళీకి పరిటాల సునీత ఘన నివాళి, శివపురం గ్రామంలోని ఇంటికి వెళ్లి కుటుంబాన్ని ఓదార్చిన సునీత, 50వేల ఆర్థిక సాయం, ఇంటి పట్టా, ఇళ్లు, సోదరికి ఉద్యోగం ఇస్తామని హామీ, జవాన్ కుటుంబాన్ని ఆదుకుంటామన్న మంత్రి నారా లోకేష్**



రాప్తాడు, (చైతన్యరథం): ఛత్తీస్‌ఘడ్‌లోని రాయ్‌పూర్‌లో మరణించిన జవాన్ కంచుకుంట మురళీకి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఘనంగా నివాళులర్పించారు. కనగానపల్లి మండలం శివపురం గ్రామానికి చెందిన సీఆర్పీఎఫ్ జవాన్ కంచుకుంట మురళీ ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం రాయ్‌పూర్‌లోని 65వ బెటాలియన్‌లో విధులు నిర్వహిస్తుండే వారు. ఆర్థిక సమస్యల కారణంగా సోమవారం తుపాకీతో కాల్చుకొని మరణించాడు. మురళీ భౌతికకాయం స్వగ్రామానికి చేరుకోగానే ఎమ్మెల్యే సునీత అక్కడికి చేరుకున్నారు. శివపురం గ్రామంలో జవాన్ మురళి భౌతికకాయాన్ని సీఆర్పీఎఫ్ అధికారులతో కలసి సందర్శించారు. జాతీయ జెండాను భౌతిక కాయంపై ఉంచి గౌరవ వందనం సమర్పించారు. కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న భార్య ఇతర కుటుంబసభ్యులను ఎమ్మెల్యే సునీత ఓదార్చారు. ధైర్యంగా ఉండాలని అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. తక్షణమే 50వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడంతో పాటు జవాన్ సోదరికి ఉద్యోగ అవకాశం కల్పిస్తామని చెప్పారు. ఇంటి పట్టా, ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం నుంచి కుటుంబ సభ్యులకు వర్తించే పరిహారాన్ని కూడా త్వరలో అందజేస్తామన్నారు. చిన్న వయసులోనే ఇలా జవాన్ మరణించడం చాలా బాధ కల్గించిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత అన్నారు. ఆ కుటుంబానికి భగవంతుడు ధైర్యాన్ని ఇవ్వాలని కోరుకున్నారు. ఈ విషయాన్ని మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి జవాన్ కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. జవాన్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



## ఆళ్లగడ్డలో టీడీపీ తొలిఅడుగు

### ఇంటింటికీ వెళ్లిన ఎమ్మెల్యే అఖిలప్రియ

ఆళ్లగడ్డ, (చైతన్యరథం): సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆళ్లగడ్డ పట్టణంలోని బుడగ జంగాల కాలనీలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఇంటింటినీ సందర్శించారు. ప్రజలతో మాట్లాడారు. ప్రభుత్వ పథకాలను వివరించారు. అందుతున్నాయా అని ఆరా తీశారు.

## మడకశిర మండలంలో ఇంటింటికీ టీడీపీ

### పాల్గొన్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు

మడకశిర, చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబుపిలుపుమేరకు సుపరిపాలన-తొలిఅడుగు కార్యక్రమాన్ని మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. మడకశిర మండలంలోని కోనప్పపాళ్యం, కోడిపల్లి గ్రామాల్లో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామితో కలిసి ఎమ్మెల్యే ఇంటింటి ప్రచారం నిర్వహించి, కరపత్రాలు పంపిణీ చేశారు. కూటమి పాలనలో అమలుచేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై ఎమ్మెల్యే ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్రకార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, టీడీపీ జిల్లా అధ్యక్షులు అంజనప్ప, మండల కన్వీనర్లు, క్లస్టర్, బూత్ ఇన్చార్జులు, మాజీ జెడ్పీటీసీ, మాజీ ఎంపీటీసీలు, పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించారు.



పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు అమలు చేస్తున్న సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటకీ వెళ్లి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మండల నాయకులు పల్లెపాడు రామిరెడ్డి, జ్ఞానేష్ ,సొసైటీ చైర్మన్ నాడినేని అయ్యన్న, వక్రని వెంకటేష్, నాడిగేనేని తాయన్న, హొలుగుందా కోసిగయ్య, చింతలగేని నర్సిరెడ్డి, వారం గోపాల్, హనుమేష్, బీమయ్య, నర్సప్ప సొట్టయ్య ఆయన వెంట ఉన్నారు.

## ప్రజలకు ఇచ్చిన మాట నెరవేరుస్తున్నాం

### పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర

ఆమడగూరు, (చైతన్యరథం): పుట్టపర్తి నియోజకవర్గం ఆమడగూరు మండలం చినగానిపల్లి పంచాయతీలో కూటమి ప్రభుత్వం సుపరిపాలనలో కొన్ని అడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఇంటింటికి కార్యక్రమం చేపట్టారు.



మండలంలోని చినగానిపల్లి పంచాయతీలో రామనాథ పురం ,బాబాజీ కొత్తపల్లి ,మారుతి పురం ఈడిగవారిపల్లి ఆకులోల్లపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేశారు. అనారోగ్యానికి గురైన నీరుగుట్టి నాగరాజు కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. జిల్లా వైద్యాధికారి పైరజ్ బేగంతో ఎమ్మెల్యే ఫోన్ ద్వారా మాట్లాడారు. ఎమ్మెల్యే వెంట స్థానిక కూటమి పార్టీల నాయకులు మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, టిడిపి యువ నాయకుడు శ్యాంబాబు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కృష్ణమూర్తి టీడీపీ నాయకులు వెంకటరెడ్డి, కృష్ణారెడ్డి, రాజారెడ్డి, రమణారెడ్డి ,నంజప్ప ,నాగేందర్ రెడి, రామకృష్ణ భాస్కర్ ,ఆకులపల్లి బూత్ కమిటీ ఇన్చార్జ్ రమేష్ డీలర్ శంకర్, రాజగోపాల్, గంగాధం, రమణ ఆంజనేయులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



### నందికొట్కూరులో...

నందికొట్కూరు, (చైతన్యరథం): నియోజకవర్గం జూపాడుబంగ్లా మండలం 80 బన్నూరు గ్రామంలో టీడీపీ నేతలు పరమేశ్వర్ రెడ్డి, అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి పథకాలను వివరించారు. కార్యక్రమంలో: రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, గుంద్రెడ్డి మోహన్ రెడ్డి, రమణారెడ్డి, గోపాల్ రెడ్డి, జంగాల పెద్దన్న, రవి కుమారు, రవికాంత్, నాగరత్నం, మహిళ నాయకురాలు ప్రసన్న, శాలు భాష, రామ్మోహన్ రెడ్డి, దేవసహాయం, రసూల్, శంకర్ గౌడ్, గొల్ల శేఖర్, మహమ్మద్ భాషా, ఉస్మాన్, మహబూబ్ బాషా, శేఖర్ గౌడ్, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

### మంత్రాలయంలో..

మంత్రాలయం, చైతన్యరథం): నియోజకవర్గం కోసిగి మండలం తుంబిగనూరు గ్రామం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో మంత్రాలయం తెదేపా ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి






## రేపు సీఎం చంద్రబాబు రాక

### ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు, ప్రజాప్రతినిధులు

నందికొట్కూరు, (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, నందికొట్కూరు నియోజకవర్గ పరిధిలోని మల్యాల హెచ్ఎన్ఎస్సెస్ ఎత్తి పోతల పథకం వద్ద జలహారతి కార్యక్రమానికి వస్తున్న సందర్భంగా మల్యాల పంప్ హౌస్ దగ్గర ఏర్పాట్లను నంద్యాల పార్లమెంట్ ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, కలెక్టర్ రాజకుమారి గనియా పరిశీలించారు. అనంతరం అల్లూరు గ్రామంలో హెలిప్యాడ్ వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మల్యాల ఎత్తిపోతల పథకం నుంచి పంపుల ద్వారా కృష్ణా జలాలను హంద్రీనీవాకు విడుదల చేయనున్నారని తెలిపారు.



వెలుగోడు పట్టణం కొమ్ము పాలెంలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న శ్రీశైలం ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి



## నెట్టేకల్‌లోసుపరిపాలనలో తొలి అడుగు

### పాల్గొన్న ఏపీ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ సుబ్బారెడ్డి

ఆదోని, (చైతన్యరథం): మండలం నెట్టేకల్ గ్రామంలో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే ఆదోని టీడీపీ ఇన్చార్జి మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు, టీడీపీ సీనియర్ నాయకులు ఉమాపతినాయుడు, ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం భాగంగా ఏపీ సీడ్ కార్పొరేషన్ చైర్మన్, నియోజవర్గ పరిశీలకుడు ధర్మవరం సుబ్బారెడ్డి పాల్గొన్నారు, స్థానిక ప్రజలను కలిసి కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన సంవత్సర కాలంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, రంగస్వామి నాయుడు, గుడిసె కృష్ణమ్మ, రామస్వామి, ఉమ్మి సలీం, నీలకంఠప్ప, తిమ్మప్ప, లక్ష్మీనారాయణ, అల్తాఫ్, అయ్యన్న, మల్లికార్జున, సాధికా బేగం, రంగన్న, వెంకటరెడ్డి, షణ్ముఖ, ఈరన్న, నాగరాజు, మహేష్, వీరారెడ్డి, రవీంద్ర సింగ్, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి వెంకటేష్ చౌదరి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



మంత్రి ఫారూక్, నసీంతో కలిసి సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొన్న తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, జోన్ 3 మీడియా కోఆర్డినేటర్ చిట్టిబాబు

# భారత్ చైనా ఉద్రిక్తతల నడుమ ఉత్కంఠ భేటీ



**- జీ జిన్‌పింగ్‌తో జైశంకర్ సమావేశం**

**- గల్వాన్ ఘటన తరువాత ఇదే తొలిసారి**

భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో భేటీ అయ్యారు. మంగళవారం బీజింగ్‌లో వీరి సమావేశం జరిగింది. ఈ విషయాన్ని ఎక్స్ వేదికగా జైశంకర్ వెల్లడించారు. 2020లో గల్వాన్ ఘటనతో ఇరుదేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు తలెత్తిన తర్వాత భారత విదేశాంగశాఖ మంత్రి చైనాలో పర్యటించడం ఇదే తొలిసారి. టియాంజిన్ వేదికగా షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) కౌన్సిల్ సమావేశం జరగనుంది. బీజింగ్‌లో రెండు రోజుల పర్యటనలో భాగంగా జైశంకర్ సోమవారం చైనా వెళ్లారు. షాంఘై సహకార సంస్థ (ఎస్సీవో) కౌన్సిల్ సమావేశంలో పాల్గొనేందుకు వచ్చిన మిగతా విదేశాంగ మంత్రులతో కలిసి చైనా అధ్యక్షుడిని కలిసినట్లు మంత్రి వెల్లడించారు. భారత్–చైనా ద్వైపాక్షిక సంబంధాల్లో ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలపై మాట్లాడుకున్నట్లు చెప్పారు. దలైలామా వారసత్వంపై ఇటీవల చెలరేగిన వివాదం, భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతలు, ఇరుదేశాల మధ్య విమానాల పునరుద్ధరణ తదితర అంశాలపై చర్చించే అవకాశం ఉందని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. రక్షణమంత్రి రాజ్నాథ్ సింగ్ కూడా ఇటీవల చైనాలో పర్యటించిన సంగతి తెలిసిందే. జూన్‌లో చైనాలోని క్వింగ్దావోలో షాంఘై సహకార సంస్థ సభ్యదేశాల రక్షణ మంత్రిత్వస్థాయి సదస్సుకు ఆయన హాజరయ్యారు.

# సోషల్ మీడియా పోస్ట్‌లపై సుప్రీం కోర్టు ఆగ్రహం

**- నియంత్రణ అవసరమని స్పష్టీకరణ**



సోషల్ మీడియాలో కొందరు యూట్యూబర్లు, స్టాండప్ కమెడియన్లు, కళాకారులు ఇష్టానుసారం అభ్యంతరకర పోస్టులు చేస్తున్నారని సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. అలాంటి పోస్టుల కట్టడికి తప్పనిసరిగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొంది. సోషల్ మీడియాలో ఏం చేసినా.. ఏం చెప్పినా చెల్లిపోతుందనే ధోరణి పలువురిలో కనిపిస్తోందని ఆందోళన వ్యక్తం చేసింది. ఇటువంటి ఘటనలు తరచుగా చోటుచేసుకుంటున్నాయని మండిపడింది. ప్రధాని నరేంద్రమోదీ, ఆరెస్సెస్‌పై వేసిన కార్టూన్ అభ్యంతరకరంగా ఉండటంతో తనపై నమోదైన కేసులో అరెస్టు నుంచి రక్షణ కల్పించాలని కార్టూనిస్టు హేమంత్ మాలవీయ వేసిన పిటిషన్‌పై విచారణ సమయంలో సర్వోన్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది.

భావ ప్రకటనా స్వేచ్ఛను దుర్వినియోగం చేయవద్దని హెచ్చరిస్తూ.. కార్టూనిస్టు హేమంత్ మాలవీయకు అరెస్టు నుంచి సుప్రీం కోర్టు రక్షణ కల్పించింది. అయితే ఇదే విధంగా సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన పోస్టులను షేర్ చేస్తే.. చట్టంప్రకారం అతడిపై చర్యలు తీసుకునే అధికారం రాష్ట్రానికి ఉందని జస్టిస్ సుధాంశు ధులియా, జస్టిస్ అరవింద్ కుమార్లతో కూడిన ధర్మాసనం హెచ్చరించింది.

ప్రధాని నరేంద్రమోదీ, ఆరెస్సెస్‌పై వేసిన కార్టూన్ అభ్యంతరకరంగా ఉండటంతో కార్టూనిస్టు హేమంత్ మాలవీయపై న్యాయవాది, ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్త వినయ్ జోషి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదయ్యింది. మాలవీయ సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన విషయాలను అప్లోడ్ చేయడం ద్వారా హిందువుల మతపరమైన మనోభావాలను దెబ్బతీశారని జోషి ఆరోపించారు. ఈ కేసులో అరెస్టు నుంచి రక్షణ కల్పించాలని కోరుతూ.. హేమంత్ మాలవీయ మధ్యప్రదేశ్ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ వేయగా.. న్యాయస్థానం దానిని తోసిపుచ్చడంతో ఆయన సుప్రీంను ఆశ్రయించారు.

# నిమిష ప్రియకు ఊరట..

**మరణశిక్ష వాయిదా - భారత ప్రభుత్వ చొరవ ఫలించింది - బ్లడ్ మనీ చర్చలు సానుకూల దిశలో**





యెమెన్‌లో దోషిగా తేలిన అనంతరం మరణశిక్ష విధించబడిన కేరళకు చెందిన నర్సు నిమిష ప్రియకు తాత్కాలిక ఊరట లభించింది. జూలై 16న అమలుకావాల్సిన ఆమె మరణశిక్షను, భారత ప్రభుత్వ హస్తక్షేపంతో యెమెన్ అధికారులు తాత్కాలికంగా వాయిదా వేశారు. ఈ విషయాన్ని భారత విదేశాంగ శాఖ వర్గాలు ధృవీకరించాయి.

భారత ప్రభుత్వం మొదటి నుండి ఈ కేసును సున్నితంగా తీసుకొని, నిమిష ప్రియకు న్యాయం జరిగేలా కృషి చేస్తోందని అధికార వర్గాలు తెలిపాయి. "బాధిత కుటుంబం మరియు నిమిష కుటుంబం పరస్పర అంగీకారంతో పరిష్కారం సాధించేలా మేము మదీనా జైలు అధికారులు, ప్రాసిక్యూటర్ ఆఫీసుతో నిరంతర చర్చలు జరిపాము. ఈ చర్చల ఫలితంగా యెమెన్ అధికారులు మరణశిక్షను వాయిదా వేయడానికి అంగీకరించారని విదేశాంగ వర్గాలు వెల్లడించాయి.

**బ్లడ్ మనీతో జీవితం దక్కే అవకాశాలు**

ఈ కేసులో ప్రధానంగా బ్లడ్ మనీ (క్షమాధనం) చర్చలు కీలకంగా మారాయి. బాధితుడు తలాల్ అదిబ్ మెహదీ కుటుంబాన్ని ఒప్పించి, నిమిష ప్రియకు క్షమాభిక్ష ఇప్పాలంటూ మత గురువు కాంతాపురం ఏపీ అబూబకర్ ముస్లియార్ సమర్థంగా మద్దతు ఇచ్చారు. సమాచారం ప్రకారం, బాధిత కుటుంబానికి ఒక మిలియన్ డాలర్లు (రూ.8.6 కోట్లు) చెల్లించేందుకు నిమిష కుటుంబం సిద్ధమై ఉంది. వారు అంగీకరిస్తే, నిమిష ప్రియ మరణశిక్ష నుంచి విడుదలయ్యే అవకాశం ఉంది.

**కేసు నేపథ్యం - ఒక ఆత్మరక్షణ యత్నం దురదృష్టంగా మారింది**

నిమిష ప్రియ 2008లో యెమెన్ వెళ్లి నర్సుగా ఉద్యోగం ప్రారంభించింది. 2011లో కేరళకు వచ్చి థామస్ అనే వ్యక్తిని వివాహం చేసుకుని, తరువాత యెమెన్ తిరిగి వెళ్లింది. వ్యాపార నిబంధనల ప్రకారం, స్థానిక భాగస్వామితో కలిసి అల్‌అమాన్ మెడికల్ కౌన్సిల్ అనే క్లినిక్ ప్రారంభించింది. ఆ భాగస్వామి తలాల్ అదిబ్ మెహదీ.

తరువాత మెహదీ నుంచి వేధింపులు ఎదురయ్యాయన్న ఆరోపణలతో, నిమిష ప్రియ 2016లో అతనిపై ఫిర్యాదు చేసింది. కానీ స్థానిక పోలీసులు స్పందించకపోవడంతో, 2017లో అతడికి మత్తు మందు ఇచ్చి తన పాస్‌పోర్టు తిరిగి పొందాలనుకుంది. అయితే మత్తు మందు మోతాదుఅధికమవడంతో మెహదీ మృతిచెందాడు. ఆ తర్వాత ప్రియ మృతదేహాన్ని వాటర్ ట్యాంకులో దాచింది. యెమెన్ నుంచి సౌదీ అరేబియాకు పారిపోతున్న సమయంలో సరిహద్దులో ఆమె అరెస్టయింది.

ప్రస్తుతం నిమిష ప్రియ యెమెన్ జైలులో ఉన్నారు. భారత ప్రభుత్వం మరణశిక్షను పూర్తిగా రద్దు చేయించేందుకు కృషి చేస్తోంది. బ్లడ్ మనీ చర్చలు విజయవంతమైతే, ఆమె జీవితాన్ని కాపాడే అవకాశం మెరుగవుతుంది. విదేశాంగ శాఖ, మతగురువులు, నిమిష కుటుంబం – అందరూ కలిసి ఈ విషయంలో మానవీయ దృక్పథంతో ముందుకు వెళ్తున్నారు.

# బెంబేలెత్తిస్తున్న బాంబు బెదిరింపులు

**మొన్న కేరళ సీఎం విజయన్ నివాసానికి**

**తాజాగా బాంబే స్టాక్ ఎక్స్చేంజ్, ఢిల్లీ యూనివర్సిటీ సంస్థలకు**

బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు వచ్చిన బాంబు బెదిరింపు మెయిల్ కలకలం సృష్టించింది. భవనంలో నాలుగు ఆర్డీఎక్స్ ఐఈడీ బాంబులు అమర్చినట్లు గుర్తుతెలియని వ్యక్తులు మెయిల్ పంపడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. మంగళవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో బాంబు పేలుళ్లు సంభవిస్తాయని "కామ్రేడ్ పినరయి విజయన్" పేరుతో ఉన్న మెయిల్ ఐడీ నుంచి ఈ బెదిరింపు సందేశం వచ్చిందని పోలీసులు పేర్కొన్నారు. ఘటనా స్థలానికి చేరుకున్న బాంబు స్క్వాడ్ బృందాలు భద్రతా బలగాలు గాలింపు చర్యలు చేపట్టాయి. ఇప్పటి వరకు ఎటువంటి అనుమానాస్పద వస్తువులు గుర్తించలేదని.. నకిలీ బాంబు బెదిరింపు అయి ఉండవచ్చని అధికారులు పేర్కొన్నారు. మెయిల్ పంపిన గుర్తుతెలియని వ్యక్తులపై కేసు నమోదు చేసి.. దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

***ఢిల్లీలోని కళాశాలలకూ బెదిరింపులు..***

దేశ రాజధానిలోని ఢిల్లీ యూనివర్సిటీకి చెందిన సెయింట్ స్టీఫెన్స్ కళాశాలలకు సెయింట్ థామస్ స్కూలుకు బాంబు బెదిరింపు మెయిల్స్ వచ్చినట్లు అగ్నిమాపక అధికారులు వెల్లడించారు. ముందు జాగ్రత్త చర్యగా విద్యార్థులను ఖాళీ చేయించి.. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలు గాలింపు చేపడుతున్నట్లు తెలిపారు. ఇటీవల కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ అధికారిక నివాసానికి సైతం బాంబు బెదిరింపు వచ్చిన విషయం తెలిసిందే. దేశవ్యాప్తంగా పలు అధికారుల నివాసాలు, ఆస్పత్రులు, కళాశాలలకు వస్తున్న నకిలీ బాంబు బెదిరింపులపై దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

## ఉత్తరాఖండ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

**- లోయలో పడ్డ జీపు.. ఎనిమిది మంది మృతి**

**- సహాయక చర్యలు ముమ్మరం**

ఉత్తరాఖండ్‌లోని పిథోరగఢ్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మువాని గ్రామం నుంచి బోక్తా గ్రామానికి వెళ్తున్న ఓ జీపు లోయలో పడిపోవడంతో ఎనిమిది మంది అక్కడికక్కడే మరణించారు. ఈ విషాద ఘటనతో ప్రాంతవ్యాప్తంగా విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ ప్రమాద సమయంలో ఆ జీపులో మొత్తం 8 మంది ప్రయాణికులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. పర్వత ప్రాం తాల్లో రహదారులు ఎగుసుపోతలుగా ఉండటంతో డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో వాహనం అయిదువందల మీటర్ల లోతైన లోయలో పడిపోయినట్లు పోలీసులు తెలిపారు.

ప్రమాదం జరిగిన వెంటనే జిల్లా యంత్రాంగం, పోలీసు బలగాలు, స్థానిక రెస్క్యూ టీంలు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు ప్రారంభించాయి. ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి ఈ ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తగిన పరిహారం అందించేందుకు అధికారులను ఆదేశించారు.

# ఉలిక్కి పడిన విమానయాన సంస్థలు

**ఇక అన్నింటా ప్రత్యేక జాగ్రత్తలు**

ఎయిరిండియా విమాన ప్రమాదం తర్వాత ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివిధ ఎయిర్లయిన్స్ సంస్థలు అప్రమత్తమయ్యాయి. తమ విమానాల ఇంజిన్లు, ఇంధన స్విచ్‌లు వంటి విషయాలపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ విడుదల చేసిన ఓ నివేదిక పలు కీలక విషయాలను వెల్లడించింది. దేశవ్యాప్తంగా గత ఐదేళ్లలో 65 విమాన ఇంజిన్ వైఫల్యాలు చోటుచేసుకున్నాయని పేర్కొంది. జనవరి 1, 2024 నుంచి మే 31, 2025 మధ్యలో మేడే కాల్స్ నమోదైనట్లు తెలిపింది. విమానాలు లేదా నౌకలు తీవ్ర ముప్పులో చిక్కుకొని, అందులోని ప్రయాణికుల ప్రాణాలు పెనుప్రమాదంలో పడినప్పుడు, తక్షణ సాయం కోరుతూ పైలట్లు మే డే సందేశాన్ని పంపుతారు... అయితే ఈ 11 మే డే కాల్స్ వచ్చినప్పటికీ పైలట్లు చాకచక్యంగా వ్యవహరించి ఆయా విమానాలను సురక్షితంగా ల్యాండ్ చేయడంతో ప్రమాదం తప్పిందని పేర్కొంది. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ ఎయిర్ సేఫ్టీ డైరెక్టర్ జోసెఫ్ మాట్లాడుతూ.. విమానాలలో సాంకేతిక సమస్యలు తలెత్తడం ప్రపంచవ్యాప్తంగా చోటుచేసుకుంటున్నప్పటికీ.. భారత విమానయాన సంస్థలకు చెందిన విమానాల్లో తరచూ సమస్యలు గుర్తిస్తుండడం ఆందోళనకరమైన అంశమని అన్నారు.

# భూమికి చేరిన శుభాంశు బృందం

- యాక్సియం-4 మిషన్ సక్సెస్
- శుక్లా స్వస్థలంలో మిన్నంటిన సంబరాలు
- కోట్లాదిమందికి ఆయన స్ఫూర్తి: మోదీ

యాక్సియం-4 మిషన్ విజయవంతమైంది. భారత వ్యోమగామి శుభాంశు శుక్లా బృందం సురక్షితంగా భూమికి చేరుకుంది. రోదసిలో 18 రోజులు గడిపి, మానవాళికి ప్రయోజనం కలిగించే అనేక ప్రయోగాలను విజయవంతంగా నిర్వహించిన బృందం.. మంగళవారం మధ్యాహ్నం 3.01కి కాలిఫోర్నియా సముద్ర తీరంలో దిగింది. భూమికి తిరిగి రావడం సంతోషంగా ఉందని యాక్సియం-4 కమాండర్ పెగ్గీ విట్సన్ పేర్కొన్నారు.

**స్వస్థలంలో సంబరాలు..**

మరోవైపు యాక్సియం-4 మిషన్ విజయవంతం కావడంపై భారతీయుల్లో ఆనందం వ్యక్తమైంది. గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లాతోపాటు ఆయన బృందం సురక్షితంగా తిరిగి రావడంపై తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. స్వస్థలం లఖ్‌నవూలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.

**కోట్లాది మందికి స్ఫూర్తి -మోదీ**

శుభాంశు శుక్లా బృందం భూమికి సురక్షితంగా చేరుకోవడంపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఐఎస్ఎస్‌ను సందర్శించిన తొలి భారతీయ వ్యోమగామిగా చరిత్ర సృష్టించిన శుభాంశు.. పట్టుదల, అంకితభావం, సాహస చర్యల ద్వారా కోట్లాది మందికి స్ఫూర్తిగా నిలిచారని ఎక్స్ వేదికగా కొనియాడారు. ఇది మన సొంత మానవ సహిత అంతరిక్ష ప్రయోగం గగన్యాన్‌కు దిక్సూచిగా నిలుస్తుందన్నారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో పలు పరిశోధనలు చేపట్టిన యాక్సియం-4 మిషన్ బృందం.. స్పేస్‌ఎక్స్‌కు చెందిన క్రూ డ్రాగన్ గ్రేస్ వ్యోమనౌకలో సోమవారం బయలుదేరింది. భారత వ్యోమగామి శుభాంశు శుక్లాతోపాటు పెగ్గీ విట్సన్, స్లావోస్ట్ ఉజ్నాన్స్‌కో -విస్నియెస్కీ, టిబర్ కపులు ఈ బృందంలో ఉన్న సంగతి తెలిసిందే.



# అదే పాట పాడుతున్న ట్రంప్

***భారత్ -పాక్ కాల్పల విరమణ ఘనత తనదేనంటూ వ్యాఖ్యలు***



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాచి పాటనే మళ్లీ మళ్లీ పాడుతున్నారు. భారత్, పాకిస్తాన్ మధ్య యుద్ధం గురించి మరోసారి నోటికి పనిచెప్పారు. తానే గనుక లేకపోతే రెండు దేశాలు నాశనమయ్యేవన్న లెవల్లో బిల్డప్ ఇచ్చుకున్నారు. సోమవారం మధ్యాహ్నం నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టేతో ట్రంప్ సమావేశమయ్యారు. సమావేశం సందర్భంగా భారత్, పాకిస్తాన్ యుద్ధం ప్రస్తావన తెచ్చారు. ట్రంప్ మాట్లాడుతూ.. 'యుద్ధాలు ఆపటంలో మేము విజయం సాధిస్తున్నాము. ఇండియా, పాకిస్తాన్ యుద్ధాన్ని అలాగే ఆపాము. రెండు దేశాల మధ్య యుద్ధం కొనసాగి ఉంటే.. అది మరో వారానికి న్యూక్లియర్ యుద్ధంగా మారేది. అప్పుడు పరిస్థితి దారుణంగా ఉండేది. పాకిస్తాన్, ఇండియాపై న్యూక్లియర్ బాంబు వేసేది. వ్యాపారం పేరు చెప్పి రెండు దేశాల మధ్య యుద్ధం ఆపేశాము. యుద్ధం ఆపేంత వరకు వాణిజ్య పరమైన ఒప్పందాలు చేసుకునేది లేదని చెప్పాము. ఎవ్వరూ చెయ్యని పని నేను చేశాను. దాని గురించి నేను పెద్దగా మాట్లాడదల్చుకోలేదు. కానీ, మేము ఓ పెద్ద సమస్యను తీర్చాము. పాకిస్తాన్, ఇండియాల మధ్య న్యూక్లియర్ వార్‌ను ఆపాము. నేను ఇండియా, పాకిస్తాన్ ప్రధానులతో మాట్లాడాను. వారు గొప్ప లీడర్లు. అయినా కూడా న్యూక్లియర్ యుద్ధం వైపు మొగ్గు చూపారు. నేనే గనుక అడ్డుపడకపోయి ఉంటే న్యూక్లియర్ వార్ జరిగి ఉండేది' అని అన్నారు. కాగా, పాకిస్తాన్, ఇండియా కాల్పుల విరమణ ఒప్పందంతో యుద్ధాన్ని ఆపేశాయి. అప్పటికే పాకిస్తాన్ దారుణంగా నష్టపోయింది. యుద్ధం అలాగే కొనసాగి ఉంటే పాకిస్తాన్ సర్వనాశనమయ్యేది.

# సింగపూర్.. వెరీ రిచ్!

**హాంగ్‌కాంగ్‌ను వెనక్కినెట్టి లండన్ ముందుకి..**



ప్రపంచంలో బోలెడు ఖరీదైన నగరాలున్నాయి. కాని -జూలియస్ బేర్ వార్షిక నివేదిక ప్రకారం.. ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన నగరంగా సింగపూర్ నిలిచింది. వరుసగా మూడో ఏడాది ఈ ఘనతను సింగపూర్ దక్కించుకోవడం విశేషం. మరోవైపు రెండోస్థానంలో ఉన్న హాంగ్‌కాంగును పక్కకునెట్టి ఆ స్థానాన్ని లండన్ కైవసం చేసుకుంది. హాంగ్‌కాంగ్ మూడో స్థానానికి పరిమితమైంది. కనీసం 1 మిలియన్ డాలర్ల బ్యాంక్ బ్యాలెన్స్ కలిగిన వ్యక్తులు కొనుగోలు చేస్తున్న వివిధ రకాల ఉత్పత్తులు, వారు అనుభవిస్తున్న విలాసాల ఆధారంగా.. వారి జీవన వ్యయాన్ని జూలియస్ బేర్ లైఫ్‌స్టైల్ ఇండెక్స్ విశ్లేషించి.. ఈ నివేదికను తయారు చేసింది. ఈ ఏడాది ఫిబ్రవరి-మార్చి మధ్య డేటాను పరిగణనలోకి తీసుకున్నట్టు జూలియస్ బేర్ వెల్లడించింది.

**ఖరీదైన నగరంగా సింగపూర్ ఎందుకు?**

సింగపూర్ ఆర్థిక, రాజకీయ పరిస్థితులు అందరికీ అనుకూలంగా ఉన్నాయి. దీంతో పలువురు అంతర్జాతీయ వ్యాపారులు సింగపూర్ కేంద్రంగానే తమ బిజినెస్‌ను నిర్వహించేందుకు మొగ్గు చూపుతున్నారు. అంతేకాకుండా గతంలో వెళ్ళిపోయిన వ్యాపారులను కూడా తిరిగి రప్పించేందుకు సింగపూర్ కొన్ని సంస్కరణలు చేపట్టింది. దీంతో అక్కడి జీవన వ్యయం అమాంతం పెరిగిపోయింది. ఇక్కడి ప్రజలు ఎక్కువగా బంగారం కొనుగోలు చేసేందుకు ఇష్టపడతారు. ఇదే సింగపూర్‌ను అత్యంత ఖరీదైన నగరంగా నిలిచేలా చేసిందని రిపోర్టు పేర్కొంది. అంతేకాకుండా స్థానికులు ఎక్కువగా ఆహారం, బూట్లు, హెల్త్‌కేర్ ప్రొడక్ట్స్, విద్యపై ఎక్కువగా ఖర్చు చేస్తున్నట్లు జూలియస్ బేర్ నివేదిక పేర్కొంది. తాజా ఫలితాల ప్రకారం.. కరోనా మహమ్మారి తీవ్రత సాధారణ స్థితికి వచ్చినప్పటికీ.. ద్రవ్యోల్బణం, పెరుగుతున్న జీవన వ్యయాలు, భౌగోళిక రాజకీయ పరిస్థితులు ప్రపంచవ్యాప్తంగా ధరలను ప్రభావితం చేస్తూనే ఉన్నాయని నివేదిక పేర్కొంది.

**హాంగ్‌కాంగును వెనక్కినెట్టి..**

గతేడాది ఫలితాలతో పోల్చుకుంటే లండన్ మహానగరం ఓ మెట్టెక్కింది. రెండోస్థానంలో ఉన్న హాంగ్‌కాంగును వెనక్కినెట్టి ఆ స్థానాన్ని కైవసం చేసుకుంది. జ్యూరిచ్ సహా ఇతర ఐరోపా నగరాలు కూడా ర్యాంకింగ్స్ మెరుగుపడ్డాయి.

టాప్ 10 ఖరీదైన నగరాల్లో సింగపూర్, లండన్, హాంగ్‌కాంగ్, షాంఘై, మొనాకో, జ్యూరిచ్, న్యూయార్క్, పారిస్, సావో పాలో, మిలాన్ నిలిచాయి.

# పుతిన్‌పై ట్రంప్ మళ్లీ అటాక్

**రష్యా భూభాగంలోకి చొచ్చుకెళ్లమంటూ జెలెన్‌స్కీకి డైరెక్షన్?**

ఉక్రెయిన్‌తో యుద్ధం ముగించే విషయంలో రష్యా అధ్యక్షుడు పుతిన్ వ్యవహారంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పుతిన్‌కు 50 రోజులు గడువిచ్చారు. గడువులోగా యుద్ధానికి తెరదించకుంటే మాస్కోపై 100 శాతం ఆంక్షలు విధిస్తామని హెచ్చరించారు. ఓవల్ కార్యాలయంలో నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టేతో సమావేశమైన ట్రంప్ ఈమేరకు ఒక ప్రకటన చేశారు. అయితే మరోవైపు ప్రైవేటుగా ఉక్రెయిన్‌తో జరిపిన సంభాషణల్లో రష్యా భూభాగంపై మరింత ముందుకు చొచ్చుకెళ్లి దాడులు చేయాలని ట్రంప్ ప్రోత్సహించినట్టు కూడా తెలుస్తోంది.

మాస్కోపై తన అసంతృప్తిని బాహాటంగానే వ్యక్తం చేస్తున్న ట్రంప్.. ఉక్రెయిన్‌కు ఆయుధాలు అంజేస్తామని వెల్లడించారు. ఉక్రెయిన్‌కు ఆయుధాల పంపిణీని నాటో సమన్వయం చేస్తుందన్నారు. రష్యా చర్చలకు రాకపోవడంపై ట్రంప్ అంసతృప్తి వ్యక్తం చేయడం కొత్త కూడా కాదు. ఇక అమెరికా పెద్దన్న పాత్ర నుంచి తప్పుకుంటుందని గతంలోనూ ప్రకటించారు.

తాజాగా మరోసారి పుతిన్ తీరుపై ట్రంప్ తీవ్ర ఆగ్రహంతో ఉన్నాడని, జూలై 4న జెలెన్‌స్కీతో ఫోన్ సంభాషణ జరిపారని ఒక ప్రముఖ పత్రిక తెలిపింది. రష్యా భూభాగం లోపలకు చొచ్చుకెళ్లి లక్ష్యాలపై దాడులు జరిపేందు కు ఉక్రెయిన్‌కు సుదీర్ఘ శ్రేణి ఆయుధాలను అందజేస్తామనే ప్రతిపాదన ఈ సందర్భంగా ట్రంప్ చేశారు. 'మాస్కోను నువ్వు కొట్టగలవా? సెయింట్ పీటర్‌బర్గ్‌ను కూడా కొట్టగలవా?" అని ఫోన్ సంభాషణల్లో జెలెన్‌స్కీని ట్రంప్ అడిగినట్టు తెలుస్తోంది. జెలెన్‌స్కీ తడుముకోకుండా 'కచ్చితంగా. మీరు ఆయుధాలిస్తే మేము ఆ పని చేస్తాం' అని సమాధానమిచ్చారు.

కీవ్‌కు మరిన్ని ఆయుధాలు పంపుతామని, రష్యాపై ఆంక్షలు విధిస్తామని ట్రంప్ ప్రకటిస్తుండటంపై క్రెమ్లిన్ స్పందించింది. ఇది శాంతికి జరిపే యత్నా ల్లా కనిపించడం లేదని, యుద్ధం కొనసాగింపునే కోరుకుంటున్నట్టు కనిపిస్తోందని క్రెమ్లిన్ ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ వ్యాఖ్యానించారు.అధ్యక్షుడు ట్రంప్ ప్రకటన చాలా తీవ్రంగా ఉందని, వాష్టింగ్టన్‌లో ఏమి చెప్పారనే దానిని విశ్లేషించేందుకు తమకు కొంత సమయం కావాలని మీడియాతో ఆయన చెప్పారు.

# 'రహస్య పునరావాసానికి' తెర!

**ఆఫ్ఘాన్ శరణార్థులపై బ్రిటన్ కీలక నిర్ణయం**

అమెరికా బలగాల ఉపసంహరణ తర్వాత 2021లో అఫ్గాన్‌ను తాలిబన్లు తమ ఆధీనంలోకి తీసుకున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో వేలాది అఫ్గానీయులకు బ్రిటన్‌కు రహస్య పునరావాసం కల్పించినట్లు తెలిసింది. ఇందుకు సంబంధించి ఇప్పటివరకు కొనసాగిన రహస్య కార్యక్రమాన్ని ఎత్తివేసి.. ఇకనుంచి బహిరంగంగానే చేపట్టనున్నట్టు బ్రిటన్ ప్రభుత్వం ప్రకటించింది. వీరి వ్యక్తిగత సమాచారం లీక్ కావడం, వీరిని తాలిబన్లు లక్ష్యంగా చేసుకుంటారనే భయాందోళనలకు ఎటువంటి ఆధా రాలు లేవని తెలిపింది. అఫ్గాన్‌ను తాలిబన్లు వశం చేసుకున్న తర్వాత పున రావాసం కోసం వేలాదిమంది బ్రిటన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. వీరంతా గతంలో బ్రిటన్ సైన్యంతో కలిసి పనిచేసినవాళ్లే. అయితే, వీరిలో 19 వేల మంది వ్యక్తిగత సమాచారం 2022లో లీకయ్యింది. తర్వాత ఆ వివరాలు ఆన్‌లైన్‌లో ప్రత్యక్షమయ్యాయి. దీంతో వారి పునరావాసం కోసం ఓ రహస్య కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన అప్పటి ప్రభుత్వం.. ఈ వివరాలు బహిర్గతం కాకుండా ఉంచే లక్ష్యంతో 'సూపర్ ఇంజంక్షన్' పేరుతో కోర్టు నుంచి కీలక ఉత్తర్వులు పొందింది. అయితే, నాటి ఆంక్షలకు ప్రస్తుత ప్రభుత్వం నేటితో (జులై 15) ముగింపు పలికింది. ఇకనుంచి దీన్ని పబ్లిక్‌గానే చేపట్టనున్నట్లు తెలిపింది. అయితే, లీకైన సమాచారంవల్ల అఫ్గానీయులకు తాలిబన్ల నుంచి అధిక ముప్పు ఉందని చెప్పలేమని, దీనికి సంబంధించి స్వల్ప ఆధారాలు మాత్రమే లభ్యమైనట్లు స్వతంత్ర సమీక్షలో తేలిందని చెప్పింది. మొత్తంగా ఈ కార్యక్రమం కింద దాదాపు 36 వేల మందికి బ్రిటన్‌లో పునరావాసం కల్పించగా.. ఇందుకోసం భారీ మొత్తంలో ఖర్చు కానున్నట్టు అంచనా.

సెప్టెంబర్ 11, 2001 దాడుల తర్వాత అల్‌ఖైదా, తాలిబాన్లకు వ్యతిరేకంగా పోరాడేందుకు అఫ్గాన్ బ్రిటిష్ సైన్యాన్ని భారీగా మోహరించింది. ఆపరేషన్ కీలక సమయం నాటికి దాదాపు 10వేల మంది సైన్యం అక్కడ ఉన్నట్లు అంచనా. వీరిలో ఎక్కువగా హెల్మాండ్ ప్రావిన్సులోనే మోహ రించారు. అయితే, ఈ ఆపరేషన్‌కు 2014లో బ్రిటన్ ముగింపు పలికింది.

# 27 పరుగులకే..
# కుప్పకూలిన వెస్టిండీస్

**- టెస్ట్ క్రికెట్‌లో రెండో అత్యల్ప స్కోరు**
**- 176 పరుగుల తేడాతో ఆస్ట్రేలియా విజయం**
**- స్టార్క్ సంచలన బౌలింగ్: 6/9**

కింగ్‌స్టన్ (జమైకా): టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే రెండో అత్యల్పస్కోరు చేసిన వెస్టిండీస్ సొంత గడ్డపై ఘోర పరాజయం చవిచూసింది. ఆస్ట్రేలియాతో జరిగిన మూడో టెస్టులో వెస్టిండీస్ దారుణంగా ఓడిపోయింది. రెండో ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియాను 121 పరుగులకు ఆలౌట్ చేసి సంబరపడిన వెస్టిండీస్‌కు ఆ ఆనందం ఎంతో సేపు నిలవలేదు. 204 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన విండీస్.. అనుహ్యంగా 27 పరుగులకే కుప్పకూలింది. మిచెల్ స్టార్క్ (6/9) సంచలన బౌలింగ్‌తో కరేబియన్ బ్యాటర్లను బెంబేలెత్తించాడు. అతనికితోడుగా స్కాట్ బోలాండ్ (3/2) హ్యాట్రిక్‌తో మెరవడంతో విండీస్ బ్యాటింగ్ పేకమేడలా కుప్పకూలింది. టెస్టు క్రికెట్ చరిత్రలో ఇది రెండో అత్యల్ప స్కోరు కావటం గమనార్హం.

స్టార్క్ తన మొదటి ఓవర్లోనే మూడు వికెట్లు తీశాడు. మొత్తంగా 15 బంతుల వ్యవధిలో ఐదు వికెట్లు పడగొట్టి విండీస్ పతనాన్ని శాసించాడు. ఈ క్రమంలోనే టెస్టు క్రికెట్ చరిత్రలో అతి తక్కువ బంతుల్లోనే ఐదు వికెట్లు సాధించిన బౌలర్‌గా స్టార్క్ రికార్డు సృష్టించాడు. ఈ మ్యాచ్‌లో 176 పరుగుల భారీ తేడాతో విజయం సాధించిన ఆస్ట్రేలియా మూడు టెస్టుల సిరీస్ ను 3-0తో క్లీన్‌స్వీప్ చేసింది. విండీస్ బ్యాటర్లలో ఏడుగురు డకౌటయ్యారు, జస్టిన్ గ్రీవ్స్ (11) ఒక్కడే రెండంకెల స్కోరు చేశాడు. 87 బంతుల్లోనే 10 వికెట్లు కోల్పోయిన కరేబియన్ జట్టు తక్కువ బాల్స్‌లో ఆలౌటైన మూడో జట్టుగా చెత్త రికార్డు మూటగట్టుకుంది. సౌతాఫ్రికా (75, ఇంగ్లాంగ్‌పై.. 1924), శ్రీలంక (83, సౌతాఫ్రికాపై, 2024) తొలి రెండు స్థానాల్లో ఉన్నాయి.



**టెస్టు క్రికెట్లో అత్యల్ప స్కోర్లు**

**న్యూజిలాండ్ - 26 (ఇంగ్లాండ్‌పై 1955)**
**వెస్టిండీస్ - 27 (ఆస్ట్రేలియాపై, 2025)**
**సౌతాఫ్రికా - 30 (ఇంగ్లాండ్‌పై, 1896)**
**సౌతాఫ్రికా - 30 (ఇంగ్లాండ్‌పై, 1924)**
**సౌతాఫ్రికా - 35 (ఇంగ్లాండ్‌పై, 1899)**
**సౌతాఫ్రికా - 36 (ఆస్ట్రేలియాపై, 1932)**
**ఆస్ట్రేలియా - 36 (ఇంగ్లాండ్‌పై, 1902)**
**భారత్ - 36 (ఆస్ట్రేలియాపై, 2020)**

# లాస్‌ఏంజెలిస్ ఒలింపిక్స్ క్రికెట్ షెడ్యూల్ విడుదల



లాస్‌ఏంజెలిస్: అమెరికాలోని లాస్‌ఏంజెలిస్ వేదికగా జరిగే 2028 ఒలింపిక్స్‌లో క్రికెట్ మ్యాచ్‌ల షెడ్యూల్‌ను విడుదల చేశారు. దాదాపు 128 సంవత్సరాల తర్వాత క్రికెట్ తిరిగి ఒలింపిక్స్‌లో స్థానం సంపాదించుకోనుంది. లాస్‌ఏంజెలిస్ ఒలింపిక్స్ 2028 నిర్వాహక కమిటీ ఈ మేరకు షెడ్యూలు విడుదల చేసింది. ఈ మ్యాచ్‌లు టీ20 ఫార్మాట్‌లో జరగనున్నట్లు తెలిపింది. మొదటి మ్యాచ్ 2028, జులై 12 న నిర్వహించనున్నట్లు వివరించింది. ఒలింపిక్స్‌లో చివరిసారిగా 1900లో క్రికెట్ మ్యాచ్ జరిగింది. గ్రేట్ బ్రిటన్, ఫ్రాన్స్ మాత్రమే అప్పుడు పోటీ పడ్డాయి. తర్వాత మళ్లీ ఇన్నేళ్లకు లాస్‌ఏంజెలెస్ వేదికగా టీ20 ఫార్మాట్‌లో క్రికెట్ పోటీలు జరగనున్నాయి. పురుషులు, మహిళల విభాగంలో ఈ పోటీలు జరగనున్నాయి. స్వర్ణ, రజత, కాంస్య పతకాల కోసం ఆరు జట్లు పోటీ పడనున్నాయి.

**ఒలింపిక్స్‌లో క్రికెట్ షెడ్యూలు**

గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లు: జులై 12 నుంచి 18, జులై 22 నుంచి 28 వరకు జరగనున్నాయి.

సెమీఫైనల్, మెడల్ మ్యాచ్‌లు జులై 19 (పురుషులు), జులై 29 (మహిళలు) తేదీల్లో నిర్వహించనున్నారు.

ప్రతిరోజూ రెండు మ్యాచ్‌లు జరపనున్నారు.

ఒక్కో జట్టులో 15 మందితో కూడిన సభ్యులకు స్థానం కల్పించనున్నారు.

ఈ మ్యాచ్‌లన్నీ లాస్‌ఏంజెలిస్‌కు దాదాపు 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న పోమోనా ఫెయిర్ ప్లెక్స్ వేదికగా జరగనున్నాయి.

# లార్డ్స్ టెస్ట్‌లో భారత్ బాగా పోరాడింది

**- సచిన్, గంగూలీ ప్రశంసలు**



లార్డ్స్: అండర్సన్- టెండూల్కర్ ట్రోఫీలో భాగంగా ఇంగ్లాండ్‌తో జరిగిన మూడో టెస్ట్‌లో టీమిండియా ఓటమి చెందినప్పటికీ చక్కటి పోరాట పటిమ ప్రదర్శించారని టీమ్ ఇండియా మాజీ క్రికెట్ దిగ్గజాలు సచిన్ టెండూల్కర్, సౌరభ్ గంగూలీ ప్రశంసించారు. లార్డ్స్ వేదికగా ఇంగ్లాండ్‌తో జరిగిన మూడో టెస్ట్ మ్యాచ్‌లో భారత జట్టు పోరాడి ఓడింది. ఈ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ 22 పరుగుల తేడాతో విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్ లో 387 పరుగులకు ఆలౌటైంది. తర్వాత బ్యాటింగ్ ప్రారంభించిన భారత జట్టు కూడా సరిగ్గా 387 పరుగులకే ఆలౌటైంది. అనంతరం రెండో ఇన్నింగ్స్ లో ఇంగ్లాండ్ 192 పరుగులు చేసింది. 193 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన టీమ్ ఇండియా 170 పరుగులకే ఆలౌటైంది. దీంతో ఇంగ్లాండ్ ఈ సిరీస్‌లో 2-1తో ముందంజలో ఉంది. లీడ్స్‌లో జరిగిన తొలిటెస్ట్‌లో ఇంగ్లాండ్, ఎడ్జ్‌బాస్టన్‌లో జరిగిన రెండో టెస్ట్‌లో భారత్ విజయం సాధించిన విషయం తెలిసిందే.

లార్డ్స్ మ్యాచ్‌లో రవీంద్ర జడేజా అద్భుతరీతిలో పోరాడాడు. 61 పరుగులతో చివరివరకు నాటౌట్‌గా నిలిచాడు. దురదృష్టవశాత్తూ బషీర్ బౌలింగ్‌లో సిరాజ్ బౌల్డ్ కావడంతో భారత జట్టు ఇన్నింగ్స్‌కు తెరపడింది. ఈ మ్యాచ్‌లో గెలిచేందుకు టీమిండియా ఆటగాళ్లు చివరివరకు అద్భుతంగా పోరాడారు. టీమ్ ఇండియా చివరి వరకు పోరాడిన తీరును సోషల్ మీడియా వేదికగా సచిన్ టెండూల్కర్, సౌరభ్ గంగూలీ కొనియాడారు. టీమ్ ఇండియా విజయం దగ్గర వరకూ వచ్చింది. జడేజా, బుమ్రా, సిరాజ్ గెలుపు కోసం అద్భుతంగా పోరాడారు. ఇంగ్లాండ్ బాగా ఆడింది. కష్టపడి గెలిచినందుకు అభినందనలు అని సచిన్ ఎక్స్ వేదికగా స్పందించాడు. ఇదో అద్భుతమైన టెస్ట్ మ్యాచ్, టీమ్ ఇండియా ఓటమితో లార్డ్స్ మైదానాన్ని వీడింది. నిజానికి మూడు టెస్ట్ మ్యాచుల్లోనూ భారత జట్టు అద్భుతంగా ఆడింది. కానీ సిరీస్‌లో 2-1తో వెనకబడింది. రవీంద్ర జడేజా చక్కటి పోరాట పటిమను ప్రదర్శించాడని సౌరభ్ గంగూలీ ప్రశంసించాడు.

# ఎనిమిదేళ్ల తరువాత ఇంగ్లాండ్ జట్టులోకి

***నాలుగో టెస్ట్‌లో స్పిన్నర్ లియామ్ డాసన్‌కు చోటు***



మాంచెస్టర్: ఐదు టెస్టుల సిరీస్‌లో భాగంగా ఇంగ్లాండ్, భారత్ మధ్య జులై 23 నుంచి మాంచెస్టర్లో నాలుగో మ్యాచ్ ప్రారంభంకానుంది. ఈ మ్యాచ్ కోసం ఇంగ్లాండ్ జట్టును ప్రకటించింది. చేతి వేలి గాయం కారణంగా సిరీస్‌లో మిగిలిన రెండు టెస్టులకు దూరమైన స్పిన్నర్ షోయబ్ బషీర్ స్థానంలో ఎడమ చేతివాటం స్పిన్నర్ లియామ్ డాసన్‌ను జట్టులోకి తీసుకుంది. అదే విధంగా సామ్ కుక్, జేమీ ఓవర్టన్ తిరిగి కౌంటీ క్రికెట్లో ఆడేందుకు జట్టు నుంచి విడుదల చేసింది.

2017లో చివరి టెస్టు ఆడిన లియామ్ డాసన్.. ప్రస్తుతం జరుగుతున్న కౌంటీ ఛాంపియన్ షిప్ లో హాంప్ షైర్ తరపున అదరగొడుతున్నాడు. ఈ క్రమంలో సెలక్టర్ల దృష్టిని ఆకర్షించి ఎనిమిదేళ్ల తర్వాత టెస్టు జట్టులోకి పునరాగమనం చేశాడు. ఇప్పటివరకు మూడే టెస్టులు ఆడిన 35 ఏళ్ల డాసన్ పేరుకు స్పిన్నరే అయినా బ్యాటింగ్ లోనూ ప్రభావం చూపగలడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్లో 212మ్యాచ్‌లు ఆడి 10,731 పరుగులు చేశాడు. ఇందులో 18సెంచరీలు, 56అర్ధ సెంచరీలున్నాయి. నాలుగో టెస్టులో డాసన్‌కు తుది జట్టులో చోటు లభించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

లార్డ్స్ టెస్టులో మూడో రోజు ఆట సందర్భంగా జడేజా ఆడిన షాట్‌ను అందుకునే క్రమంలో బషీర్ ఎడమ చేతి వేలికి గాయమైంది. అనంతరం బషీర్ మైదానాన్ని వీడాడు. ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కు దిగిన బషీర్ 9 బంతుల్లో రెండు పరుగులు చేశాడు. ఇక, భారత్ రెండో ఇన్నింగ్స్‌లో ఐదో రోజు ఆట మధ్యలో బషీర్ బౌలింగ్‌కు దిగాడు. భారత్ ఆఖరి వికెట్‌గా సిరాజ్‌ను ఔట్ చేసి మ్యాచ్‌ను ముగించాడు.

**భారత్‌తో నాలుగో టెస్టుకు ఇంగ్లాండ్ జట్టు**

బెన్ స్టోక్స్ (కెప్టెన్), జోఫ్రా ఆర్చర్, గస్ అట్కిన్సన్, జాకబ్ బెథెల్, హ్యారీ బ్రూక్, బ్రైడన్ కార్స్, జాక్ క్రాలీ, లియామ్ డాసన్, బెన్ డకెట్, ఓలీ పోప్, జో రూట్, జేమీ స్మిత్, జోష్ టంగ్, క్రిస్ వోక్స్


# రూ.4వేల కోట్లతో రామాయణ

బాలీవుడ్ దర్శకుడు నితీష్ తివారీ ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కిస్తున్న మైథలాజికల్ మూవీ – రామాయణ. ఈ ప్రాజెక్టుకు సంబంధించి నిర్మాత నమిత్ మల్హోత్రా షాకింగ్ న్యూస్ ప్రకటించి సెన్సేషన్ సృష్టించారు. ప్రాజెక్టును ఏకంగా రూ.4000 కోట్లతో నిర్మించనున్నట్టు చెప్పి ఆశ్చర్యానికి గురి చేశారు. ఇప్పటివరకూ ఇంత భారీ బడ్జెట్‌తో భారతీయ సినిమాలు తెరకెక్కలేదన్న నమిత్.. 'రామాయణ' చరిత్ర సృష్టించడానికి సిద్ధంగా ఉందన్నారు. "మేం ఈ సినిమా కోసం నిధులు సమకూర్చుకుంటున్నాం. ఎవరి దగ్గరా డబ్బులు తీసుకోవాలని అనుకోవడం లేదు. ఏడేళ్ల క్రితమే మేం దీని పనులు ప్రారంభించాం. కొవిడ్ తర్వాత దీన్ని ప్రారంభించినప్పుడు ప్రజలు నన్ను పిచ్చివాడిని అనుకున్నారు. ఏ భారతీయ సినిమా కూడా 'రామాయణ' దరిదాపుల్లోకి రాలేదు. రెండు భాగాలుగా రానున్న ఈ చిత్రాన్ని సుమారు రూ.4000 కోట్లతో రూపొందించనున్నాం. ప్రపంచమంతా ఈ ఇతిహాసాన్ని చూడాలన్న లక్ష్యంతోనే దీన్ని భారీస్థాయిలో రూపొందిస్తున్నాం. హాలీవుడ్ చిత్రాలకు అయ్యే ఖర్చుకంటే



ఇది తక్కువేనని నేను భావిస్తున్నాను. తరాలు మారినా, యుగాలు మారినా రామాయణం ఎప్పటికీ గొప్ప ఇతిహాసమే" అని నిర్మాత తెలిపారు. భారతీయ సినిమాపై ప్రపంచం చిన్నచూపు చూసినపుడు తాను నిరాశకు గురవుతానన్నారు నమిత్. 'రామాయణ' ప్రాజెక్ట్ కోసం ప్రపంచమంతా భారత్‌వైపు చూస్తుందన్నారు. చిత్రంలో రాముడిగా రణబీర్ కపూర్, సీతగా సాయిపల్లవి, రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీ దేవోల్ నటిస్తున్నారు.మొదటి పార్ట్ 2026 దీపావళికి, రెండోది 2027 దీపావళికి విడుదల కానున్న విషయం తెలిసిందే.

## ఆ ప్రాజెక్టులో అంతా కొత్తవాళ్లే!



రాజమౌళి దర్శకత్వంలో మహేష్ బాబు హీరోగా రానున్న సినిమాపై సినిమాటోగ్రాఫర్ కె.కె.సెంథిల్‌కుమార్ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. 'ఎస్ఎస్ఎంబి 29ప్రాజెక్టుకు నేను సినిమాటోగ్రాఫర్‌ను కాను' అంటూ సెంథిల్ వ్యాఖ్యానించారు. గతంలో రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కి బ్లాక్‌బస్టర్లుగా నిలిచిన 'బాహుబలి', 'ఆర్ఆర్ఆర్' సినిమాలకు సెంథిల్ సినిమాటోగ్రాఫర్. రాజమౌళి సైతం సెంథిల్ పనితీరును ప్రశంసిస్తూ పలు సందర్భాల్లో మాట్లాడారు.దీంతో ఎస్ఎస్ఎంబి 29కి కూడా ఆయన వర్క్ చేస్తారన్న వార్తలు వచ్చాయి. తాజాగా దీనిపై సెంథిల్ క్లారిటీ ఇస్తూ.. 'ఈ సినిమాకు కొత్తవాళ్లకే అవకాశం ఇవ్వాలని రాజమౌళి నిర్ణయించుకున్నారు. అందుకే నేను ఈ ప్రాజెక్టులో లేను' అంటూ సెంథిల్ పోస్టు చేశారు. ప్రస్తుతం ప్రాజెక్టు షూటింగ్ పనుల్లో బిజీగా ఉంది. ఇప్పటికే పలు షెడ్యూళ్లు పూర్తి చేసుకున్న సినిమా.. తదుపరి షెడ్యూల్ దక్షిణాఫ్రికాలో జరగనున్నట్టు సమాచారం. మొదట ఈ సన్నివేశాలను కెన్యాలో చిత్రీకరించాలని భావించినప్పటికీ తాజాగా లొకేషన్‌ను మార్చినట్లు టాక్. అక్కడ ఎత్తైన కొండ ప్రాంతాల్లో కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నట్టు వార్తలు వస్తున్నాయి. భారీ అంచనాలున్న ఈ ప్రాజెక్టు గురించి టీమ్ ఇప్పటికీ అధికారికంగా ప్రకటించకపోవడం గమనార్హం. మరోవైపు ఈ సినిమా ఒడిశా షూటింగులో కొన్ని విజువల్స్ లీక్ కావడంతో అప్పటినుంచి భద్రత కట్టుదిట్టం చేసి జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇందులో మహేశ్‌బాబు సరసన ప్రియాంక చోప్రా కనిపించనున్న విషయం తెలిసిందే.

## సక్సెస్‌పై ధీమాగా ఉన్నాం



"హరిహర వీరమల్లు సినిమాను విజువల్ వండర్‌గా తీర్చిదిద్దడానికి నిర్మాత ఏఎం రత్నం ఎక్కడా కాంప్రమైజ్ కాలేదు.లెక్కలేనన్ని సార్లు ట్రైలర్ చూశా, సినిమా విజయంపై చాలా ధీమాగా ఉన్నాం అంటోంది కథానాయిక నిధి అగర్వాల్. సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా మీడియాతో మాట్లాడుతూ.. -సినిమా ప్రార ంభంలో ఎన్నో రూమర్స్ వచ్చినా.. ట్రైలర్ రిలీజ్ అయ్యాక వాటన్నిటికీ చెక్ పడింది. మనం ఓ పనిచేస్తున్నప్పుడు ఎన్నో కామెంట్స్ వస్తాయి. వాటిని పట్టించుకో కుండా మన పని మనం చేయాలి. మొదట బాలేదన్న ప్రేక్షకులే వెంటనే బాగుందంటారు. చాలా బాగా నటించారని కామెంట్‌చేస్తారు. అం దుకే రూమర్స్‌ని పట్టించుకోకుండా మన పని శ్రద్ధగా చేస్తూ ఉండాలి" అంటోంది నిధి. "హరిహర వీరమల్లు కోసం పవన్ ఎంతో కష్టపడ్డారు. దీనికోసం వర్క్‌షాప్‌లు చేశారు. సినిమాలో ప్రతి విభా గంలోనూ ఆయన భాగమయ్యారు. డైలాగ్స్, పాటలు, యాక్షన్ సన్నివేశాలు అన్నిటికీ సలహాలిచ్చారు. 'హరిహర వీరమల్లు' పార్ట్–2 కూడా 20 నిమి షాల షూటింగ్ పూర్తిచేశాం. మొదటి పార్ట్ విడుదలైన తర్వాత దాన్ని తిరిగి ప్రారంభిస్తాం" అని నిధి అగర్వాల్ అంటోంది. తెలుగు ప్రేక్షకులంటే తన కెంతో ఇష్టమని, తెలుగు సినిమాల్లో నటించే అవకాశం రావడం సంతోషాన్నిస్తోందని చెప్పింది నిధి.

## అంతకుమించి అంటున్న నాగవంశీ



ఎన్టీఆర్ హీరోగా త్రివిక్రమ్ దర్శకత్వంలో పౌరాణిక చిత్రం రానున్న విషయం తెలిసిందే. తాజాగా సినిమాపై నాగవంశీ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. అలాగే 'వార్2'లో ఎన్టీఆర్ పాత్ర గురించీ పంచుకున్నారు. హృతిక్ రోషన్, ఎన్టీఆర్ ప్రధాన పాత్రల్లో అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో తెరకెక్కిన 'వార్ 2' ఆగస్టు 14న ప్రేక్షకుల ముందుకురానుంది. దీని ప్రచారంలో భాగంగా నాగవంశీ ఇంటర్వ్యూ ఇచ్చారు. "వార్ 2లో ఎన్టీఆర్ ఇంట్రో సినిమాకే హైలైట్. అది తారక్– హృతిక్ ఫైటింగ్ సీన్. ఆ ఒక్క సీన్ చూసే నేను సినిమాను తెలుగులో రిలీజ్ చేయాలనుకున్నా. ఇద్దరు స్టార్ హీరోలు హోరాహోరీగా తలపడితే ఎలా ఉంటుందో మీ ఊహకే వదిలేస్తున్నాను.
ఈ ఇద్దరూ సినిమా అంతా కనిపిస్తారు. ఎన్టీఆర్ కేవలం కొన్ని నిమిషాలు మాత్రమే కనిపిస్తారనేది రూమర్స్ మాత్రమే. ఇద్దరికీ సమానమైన నిడివి ఉంది" అని నాగవంశీ చెప్పారు. "త్రివిక్రమ్– ఎన్టీఆర్ సినిమా ప్రకటించడానికి భారీస్థాయిలో ప్లాన్ చేశాం. త్రివిక్రమ్ మొదటిసారి మైథలాజికల్ సినిమా తీస్తున్నారు. సీనియర్ ఎన్టీఆర్‌ను రాముడిగా, కృష్ణుడిగా చూశాం. ఇప్పుడు తారక్‌ను నేను అలా చూపించనున్నాను. 'రామాయణ'ను ప్రకటించిన తర్వాత దేశమంతా దాని గురించి మాట్లాడుకుంది. దానికంటే భారీగా మా సినిమాను ప్రకటించాలని కొన్ని రోజులు ఆపాం. ఇప్పుడు ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. వచ్చే ఏడాది మధ్యలో దీన్ని ప్రారంభించాలని అనుకుంటున్నాం. త్రివిక్రమ్– వెంకటేశ్ సినిమా ఆగస్టునుంచి ప్రారంభం అవుతుంది. ఇది పూర్తయిన తర్వాత దీని పనులు మొదలవుతాయి" అని చెప్పారు.

## చేయని పాత్రలే చేస్తా



రీఎంట్రీలోనైనా హడావుడిగా సినిమాలు చేసేయాలన్న ఆలోచన లేదంటోంది హాసిని. 'నిడివి తక్కువైనా ఫరవాలేదు, ప్రభావవంతమైన పాత్రలే చేస్తా'నని అంటోంది అందమైన హాసిని జెనీలియా. 'బొమ్మరిల్లు' హాసినిగా తెలుగు ప్రేక్షకులకు చేరువైన ఆమె, బాలీవుడ్ నటుడు రితేశ్ దేశ్‌ముఖ్‌తో వివాహం తర్వాత సినిమాలకు విరామమిచ్చారు. 2012 తర్వాత ఒక్క తెలుగు సినిమాకూ సైన్ చేయని ఆమె.. కిరీటి హీరోగా రాధాకృష్ణ దర్శకత్వంలో రూపొందుతున్న 'జూనియర్' కోసం మళ్లీ స్క్రీన్‌కు వచ్చారు. కిరీటి సరసన కథానాయికగా శ్రీలీల చేస్తోంది. జులై 18న సినిమా ప్రేక్షకుల ముందుకు రానున్న సందర్భంలో మీడియాతో ఆసక్తికర విషయాలు పంచుకున్నారు జెనీలియా. "దాదాపు 13ఏళ్ల తర్వాత దక్షిణాది చిత్రంలో నటిస్తున్నా. మూడేళ్ల కిందట ఈ సినిమా కథ విన్నా. అప్పటికి నేను నటించాలా? వద్దా? అన్న నిర్ణయం తీసుకోలేదు. ఎందుకంటే, నా పిల్లల ఆలనాపాలనా చూసుకుంటున్నా. దర్శకుడు కథ చెప్పిన విధానం బాగా నచ్చింది. గతంలో చేయని పాత్రలే చేయాలనుకున్నా. అందుకే ఈ సినిమాకు ఒప్పుకొన్నా. మంచి బృందంతో కలిసి పనిచేసిన అనుభూతి కలిగింది. కిరీటి ఫస్ట్ మూవీ అయినా, చాలా చక్కగా చేశాడు. తనపై తనకు నమ్మకం ఉంది. డ్యాన్స్, యాక్టింగ్, ఫైట్స్ కోసం కష్టపడ్డాడు. జూనియర్‌లో నా పాత్ర చాలా కొత్తగా ఉంటుంది. బాస్ గంభీరమైన పాత్రలో కనిపిస్తా. ఇంతకుముందు చేయని నటులతో కలిసి నటించాలని ఉంది. అదే సమయంలో ప్రయోగాత్మకంగా ఏ పాత్ర చేయడానికైనా సిద్ధమే. 'జూనియర్' మంచి ఎంటర్టైనర్. ఇందులో తండ్రీ కొడుకుల సెంటిమెంట్ ఉంటుంది అన్నారు జెనీలియా.